వాహిని
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 85 పేజీలు : 10+4 వెల : 6.50

మైత్రి మూవీమేకర్స్‌పై ఐటి దాడులు 3లో
సిసోడియా సహా నలుగురిపై సిబిఐ మరో ఛార్జిషీటు 7లో



మంగళవారం తిరువనంతపురంలో జెండా ఊపి వందేభారత్‌రైలు ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

# అర్థాకలితో 'అతిథు'ల అగచాట్లు




## ఆరె నెలలుగా వేతనాలు అందని 'గెస్టు లెక్చరర్లు'
## సంవత్సరంలో అయిదారు నెలలకే జీతాలు!
### అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చినా అమలు కాని వైనం
## సమాన పనికి సమాన వేతనం కరవు
## తీవ్ర ఇబ్బందుల్లో అతిథి అధ్యాపకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** త్రిమెన్ కమిటీ ద్వారా నియామకం అయిన ఇంటర్ అతిథి (గెస్ట్) అధ్యాపకులు, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా, రాష్ట్రప్రభుత్వం గత 6 నెలల నుండి వేతనాలు ≫2



రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా పనిచేస్తున్నా.. సమాన వేతనం ఇవ్వడం లేదు.
-గుర్రాల సాయికృష్ణ, జగిత్యాల



వేతనాల్లో కోతలు పెడుతున్నారు. మాకు 12 నెలల పని కల్పించాలి. ప్రతి నెల వేతనం అందజేయాలి.
-ఉప్పుల శిరీష



ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి. మా ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా.
-కల్లెపల్లి శంకరయ్య



మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సంవత్సర ప్రారంభంలోనే విధుల్లోకి తీసుకోవాలి.
-మల్లారపు ప్రవీణ్ కుమార్



# ఎన్డీఏపై వ్యతిరేకత లేదు
### ప్రత్యేక హోదా కోసమే బయటికొచ్చాం
## రిపబ్లిక్ టివి సమ్మిట్‌లో టిడిపి అధినేత చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్25:** ఇంగ్లీష్ న్యూస్ ఛానల్ 'రిపబ్లిక్ టీవీ' మంగళవారం నిర్వహించిన ప్రారంభ సమ్మిట్‌లో తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. టైమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్... ది నీడ్ టు కీప్ ఫైటింగ్ అనే అంశంపై రిపబ్లిక్ టీవీ రెండు రోజుల సమ్మిట్ నిర్వహిస్తుంది. ఈ సమ్మిట్‌లో వివిధ సెషన్స్‌లో... ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు, పలు రంగాల నిపుణులు,ప్రముఖులు పాల్గొననున్నారు. ≫7

# కళ్లాల్లో క'న్నీళ్లు'!



ఖమ్మం జిల్లాలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి ధాన్యం కళ్లాలు జలమయమైన దృశ్యం

## చేతికందే దశలో పంటలు వర్షార్పణం
## ఉత్తర తెలంగాణను వణికించిన వడగండ్ల వాన
## తడిసి ముద్దయిన వరి, మిర్చి
## వెన్ను విరిగిన మొక్కజొన్న
## నేలరాలిన మామిడి, అరటి

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

పంట చేతికి అందే వేళ పగబట్టినట్లుగా పడుతున్న వడగండ్ల వానలు కర్షకుల కంట నీరు పెట్టిస్తున్నాయి. ఆరుగాలం శ్రమ అకాల వర్షాల పాలవడంతో నిలువెల్లా కుంగిపోవడం రైతుల వంతవుతోంది. కల్లాల్లో విలయానికి సిద్ధంగా ఉన్న దశలో వరిధాన్యం వర్షార్పణం అవడంతో అన్నదాతలకు కన్నీళ్లు దిక్కవుతున్నాయి. వడగండ్ల వానతో పాటు భారీ గాలులు వీచడంతో వెన్ను విరిగినట్లుగా మొక్కజొన్న పంట నేల వాలిన దృశ్యాలు తెలంగాణ జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లోనూ కనిపిస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల మాటెలా ఉన్నా మంగళవారం ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షం రైతాంగానికి తీరని నష్టాన్ని మిగిల్చింది. వేలాది ఎకరాల్లో పంటలు నీట పాలయ్యాయి. కోత కొచ్చిన వరి, మామిడి, మిరప లాంటి పంటలు దెబ్బతిన్నాయి. మరోవైపు పంట నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించింది. తెలంగాణలో గత పదిరోజులుగా వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి.పగలంతా భరించలేని ఎండలు, సాయంత్రం ఊహించని వర్షాలు. వాతావరణం సాయంత్రం ఒక్కసారిగా చల్లబడి విచిత్ర పరిస్థితి నెలకొంటోంది. ఈదురు గాలులతో వర్షాలు కురుస్తున్నాయి. వడగండ్లు పడుతున్నాయి. అయితే ఉత్తర తెలంగాణలో మంగళవారం కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో కురిసిన వడగండ్ల వానకు కంది, మిరప, మామిడి, పెసర, పత్తి, వరిపంటలు దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంట కళ్ల ముందే వర్షార్పణం కావడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వరిపంట, మిర్చి, మొక్కజొన్న ≫7



### కొత్త సచివాలయంలోకి
# నేటి నుంచి 'శాఖలు'
### ఐదో అంతస్తు వరకు మంత్రులకు ఛాంబర్లు
### 6వ అంతస్తులో సిఎం కెసిఆర్, సిఎస్ చాంబర్లు, 5లో జిఎడి
### 30న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ప్రారంభం
### ఆ రోజు మధ్యాహ్నం 1.20 కి సీట్లో కూర్చోనున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ ఆంబేద్కర్ తెలంగాణ సచివాలయ భవనం ఈనెల 30వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అందులోకి కార్యాలయాల తరలింపు ప్రక్రియ అధికారికంగా బుధవారం నుంచే ప్రారంభం కానుంది. ఈ మేరకు అన్ని శాఖలకు ప్రభుత్వ ≫2

## మన్‌కీబాత్ వీక్షకులు
# 100 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** ప్రధాని నరేంద్రమోడీ నిర్వహించిన నెలవారీ రేడియో కార్యక్రమం మన్‌కీబాత్‌ను కనీసం ఒక్కసారైనా చూసిన వారు దేశంలో సుమారు వందకోట్లమందికిపైగా ఉన్నట్లు రోహతక్ ఐఐఎం నిర్వహించిన సర్వేలో తేలింది. ప్రసారభారతి, ఐఐఎంలు సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈనెల 30న వందవ ఎపిసోడ్ మన్‌కీబాత్‌నుప్రసారంచేయనున్న నేపథ్యంలో ఇప్పటివరకూ నిర్వహించిన మన్‌కీబాత్‌ప్రసారాలను దేశంలో ఎంతమంది వీక్షించారన్న సర్వేలో కనీసం వంద కోట్లమంది భారతీయులు ఒక్కసారైనామన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తేలింది. దేశంలోని విభిన్న రాష్ట్రాల్లో సుమారు 10,003 మందిని సర్వే చేసారు. విభిన్నరంగాల వృత్తినిపుణులను సర్వేచేసిన ఈ కార్యక్రమంఒలను మారు 96శాతం మంది ఈ మన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తెలిపారు.2014 అక్టోబరు 3వ తేదీ నుంచి ప్రారంభించిన ఆకాశవాణి మన్‌కీబాత్ కార్యక్రమం నిర్విరామంగా ప్రతి నెల చివరి ఆదివారం కొనసాగిన సంగతి తెలిసిందే. ఈ నెల 30వ తేదీ శతాధిక మన్‌కీబాత్‌కార్యక్రమం ప్రసారంకానుంది. ఇందుకుఉత్తర, దక్షిణ, తూర్పు,పశ్చిమ ప్రాం తా లనుంచి డేటా సేకరించినట్లు ఐఐఎం వెల్లడించింది.



మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో షర్మిల

# బెయిల్‌పై షర్మిల విడుదల
### ప్రశ్నించే గొంతుకను అణచివేస్తే ప్రజలే ప్రశ్నిస్తారు: వైఎస్ విజయమ్మ

**హైదరాబాద్ (సైదాబాద్), ఏప్రిల్ 25 ప్రభా త వార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్ధానాన్ని కూడా నిలబెట్టు కోలేదని వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల అన్నారు. చంచల్‌గూడ మహిళా కారా గారంలో ఉన్న ఆమె న్యాయస్థానం ఆదేశాల మేరకు బెయిల్‌పై మంగళవారం విడుదలయ్యారు. అనంతరం షర్మిల మీడియా తో మాట్లాడుతూ తాను ఒక్కదాన్నే సిట్‌కు వెళ్లి రిప్రజెంటేషన్ ఇవ్వాలని అకున్నానని అయితే పోలీసులు అక్రమంగా తనను అడ్డుకున్నారని అన్నారు. సిట్ కార్యాల యానికి వెళ్తున్న తనను ఎందుకు అడ్డుకున్నారో పోలీసులు చెప్పాలన్నారు. తాను ఎక్కకు వెళ్తే పోలీసులకు ఏమి అవసరమన్నారు. ప్రతిపక్ష నాయకురాలిగా తనకు ప్రజల కోసం ఎక్కడకైనా వెళ్లే హక్కుందన్నారు. ప్రతిపక్షాల గొంతును ప్రభుత్వం నొక్కి వేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదన్నారు. తెలంగాణా ఆఫ్ఘనిస్తాన్‌లా మారిందని,తాలిబన్లపాలన నడుస్తుందని ఆమె విమర్శించారు. ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశ్యం కెసిఆర్ ప్రభుత్వానికి ≫2

# బెయిలు వస్తుందో! లేదో?
## ఎంపి అవినాష్ బెయిల్ వ్యవహారం మళ్లీ హైకోర్టుకు..
### నేటికి వాయిదాతో పెరిగిన ఉత్కంఠ
## సునీత భర్త రాజశేఖర్‌ను మళ్లీ విచారించిన సిబిఐ





**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పి టిషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు బుధవారానికి వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు మంగళవారం ఇచ్చిన ఆదేశాల ప్రతి ఇంకా తమకు చేరనందున విచారణను వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. మరోవైపు ఇదే కేసులో మంగళవారం మరో రెండు కీలకపరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్ వేసిన వివేకానందరెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డితో పాటు వివేకా బావమరిదిని హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండుగంటలకు పైగా విచారించారు. మరోవైపు వివేకా హత్య కేసులో నిందితుడుగా వుంటూ బెయిల్‌పై వున్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని సిబిఐ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారించనుంది. సంచలనం రేపిన వివేకానంద రెడ్డి హత్య కేసులో మంగళవారం నాడు మరిన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో సహ నిందితుడుగా వున్న ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై బుధవారంనాడు తెలంగాణ హైకోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనుంది. ఈ విషయంలో ఇంతకు ముందు తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డిని ఈ నెల 25వ తేదీ వరకు అరెస్టు చేయ కుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం తెలిసిందే. దీనిపై వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించి, ఇది అన్యాయమని విన్నవించడం విదితమే. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు సోమవారం నాడు తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయడంతో పాటు, రెగ్యులర్ బెయిల్ విషయంలో తెలంగాణ కోర్టులో తేల్చు కోవాలని అవినాష్ రెడ్డి తరఫు న్యాయవాదులను ఆదేశం చింది. దీంతో అవినాష్‌రెడ్డి బెయిలువిషయం మళ్లీ తెలంగాణ హైకోర్టు వద్దకు వచ్చింది. దీనిపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వుండడం, ఈ పిటిషన్ మంగళవారం విచారణ జరగనుండడంతో ఈ విషయమై ≫2

# ఊరిలో ఎంపి.. వెలుపల సిబిఐ

**పులివెందుల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో గత కొన్ని రోజులుగా పులివెందులలో మకాం వేసిన సీబీఐ అధికారులు మంగళవారం కూడా పులివెందుల పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా పులివెందుల ప్రాంతానికి ఎవరెవరు వస్తున్నారు, ఎవరెవరు ఎక్కడున్నారు అన్న సమాచారంపై నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. హత్యాకేసులో పలువురిని అనుమానితులుగా సీబీఐ అధికారులు చేసిన విచారణలో గుర్తించినట్లు వారి కదలికలపైన నిఘా పెట్టి ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో అనుమానితులుగా వివేకా ఇచ్చిన పేర్ల ప్రకారం కూడా సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఎంపీ అవినాష్ మినహా మిగిలిన అనుమానితుల జాబితాలో ఉన్న వారిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందు అనుమానితులందరినీ అరెస్టు చేసి ≫2

# విద్యుత్ సంస్థల్లో సమ్మె ప్రారంభం
## ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంల వద్ద భారీ భద్రత
## అర్ధరాత్రి నుండే కార్మిక సంఘాల నేతల అరెస్టు
## ఎస్మాపై వెనుకడుగు వేయబోమంటున్న ఆర్టిజన్లు
## విధుల నుండి తొలగించేందుకు అధికారులు సిద్ధం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** వేతన సవరణతో కూడిన దీర్ఘకాలిక, న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లు సమ్మెను ప్రారంభించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, విద్యుత్ పంపిణీ సంస్థలైన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న ఆర్టిజన్లు మంగళవారం ఉదయం 8 గంటల నుండి విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెలోకి ≫7



# ఇది ఎన్నికల యేడు... ఆదమరిచి ఉండొద్దు
## సిరిసిల్ల బిఆర్ఎస్ ప్లీనరీ వేడుకల్లో మంత్రి కెటిఆర్



**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఇది ఎన్నికల సంవత్సరమని ఎవరు ఆదమరిచి ఉండొద్దని పచ్చని ఇంట్లో పాము సొచ్చినట్లు మతం, కులంపేరుతో చిచ్చుపెట్టే సన్నాసులున్నారని మున్సిపల్, మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ప్లీనరీ సమావేశం అపెరల్ పార్క్ వద్ద ఘనంగా జరిగింది. ఈ ప్లీనరీలో పాల్గొన్న మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎక్కడ లేని విదంగా భారీ మెజారిటీతీ గెలిపించారని అదే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదమరిచి ఉండడంతో ఓడిపోయామని తెలిపారు. కులం, మతం పేరుతో మంచి ≫2



సోమవారం మధ్యప్రదేశ్‌లోని రేవాలో పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# ఊరికో ఉద్యోగమైనా ఇచ్చారా?

>> శాసనసభ సాక్షిగా చెప్పిన కెసిఆర్ ఇంటికో ఉద్యోగం కాదు. ఊరికొక్కటైనా ఉద్యోగం ఇచ్చారా అని ప్రశ్నించారు. 1969లో ఖమ్మంలో ఉద్యోగాల కోసంప్రారంభమైన తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష తొలి ఉద్యమం 2014లో సాకారమైందని అన్నారు. ఇక్కడ రాజేసిన నిప్పే రాష్ట్ర ఏర్పాటుకు కారణమైందని అందుకు ఖమ్మం జిల్లా ప్రజలకుఅభినందిస్తున్నానన్నారు. నిరుద్యోగ సమస్యపై చేపట్టిన నిరసన ర్యాలీ ఇంత పెద్ద మొత్తంలో జయప్రదం చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ, రేణుకా చౌదరికి, భట్టి విక్రమార్కకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే విషయాన్ని ఢిల్లీలో సోనియాకు, ప్రియాంకాకు చెపుతానని అన్నారు. పేపర్ లీకులను గురించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా సమాచారం ఇచ్చిన వారిని పిలిచి విచారించడాన్ని రేవంత్ తప్పు పట్టారు. టీఎస్ పీఎస్ ప్రశ్నాపత్రాల లీకు వల్ల 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు అంధకారం అయ్యాయని ప్రభుత్వ చర్యలను దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ప్రశ్నించే వారిపై కేసులు పెడుతుందని తనపై ఇప్పటికే 130 కేసులు పెట్టిందని, ఇక్కడ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలపై కేసులు పెట్టించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ సారి ఎన్నికల్లో ఆయన్ను ఇంటికి పంపిస్తారా అంటూ ప్రజలను ప్రశ్నించారు. ముందు ఇల్లందు క్రాస్ రోడ్డు నుంచి ఖమ్మం సెంటర్ వరకు నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహించారు. రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రజలకు అభివాదం చేశారు.

యువకులు చాలా మంది ర్యాలీ సందర్భంగా 10కి 10 అంటూనే అరుపు కలిగేరు. నేను అడిగా ఏమిటని ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి 2014 ఒకటే సీటు 2018 ఎన్నికల్లో ఒకటే సీటు వచ్చిందని అన్నారు. ఈసారి10 కి 10 తెస్తామని అంటున్నారు. మీరు పదికి పది తెస్తే రాష్ట్రంలో 90 కాంగ్రెస్ పార్టీకి వచ్చే బాధ్యతను మేము తీసుకుంటామని సభికుల హర్షధ్వానాల మధ్య తెలిపారు. సభలో మాజీ పిసిసి అధ్యక్షుడు వి. హనుమంతరావు, కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, సంభాని చంద్రశేఖర్, మాలోత్ రాంరెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభలో పిసిసి ఉపాధ్యక్షుడు పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# రోల్ మోడల్

>> ఎలక్ట్రిక్ వాహనాలతో వాహన కాలుష్యం ఉండదని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు, ఇతర పరికరాల తయారీని ఇక్కడే ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. స్థానికులకే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కర్మాగారం సిఇఒ సుమన్ నాయర్‌కు సూచించారు. స్కిల్స్ లేని యువతకు ఇక్కడే స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసి శిక్షణ కల్పించి కర్మాగారంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌ను ఆదేశించారు. సమావేశంలో మహీంద్రా అండ్ మహీంద్రా సిఇఒ లాజిస్టిక్ సుమన్ నాయక్, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర్వులు రద్దు

>> ఇప్పటికే కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి, ఆయన ముఖ్య అనుచరుడు ఉదయ్‌కుమార్ రెడ్డిలను అరెస్టు చేసిన సిబిఐ వివరణ అవినాష్ రెడ్డిని సైతం అరెస్టు చేసేందుకు రెడీ అవడం తెలిసిందే. అయితే దీనిపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన అవినాష్ రెడ్డి ఈ నెల 25వ తేదీ వరకు సిబిఐ అరెస్టు చేయకుండా మధ్యంతర బెయిలు పొందడం విదితమే. అయితే అప్పటి వరకు సిబిఐ విచారణకు ఆయన సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. అయితే అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని వివేకానంద రెడ్డి కుమార్తె డాక్టర్ సునీతా రెడ్డి తప్పుపడుతూ దీనిపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సునీతా రెడ్డి పిటిషన్‌ను వారం రోజుల క్రితం విచారణకు స్వీకరించిన సుప్రీం కోర్టు దీనిపై అవినాష్ రెడ్డితో పాటు సిబిఐకి కూడా నోటీసులు జారీ చేసింది. దీనిపై సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం మొదట అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదుల వాదనలు విన్నది. అవినాష్ రెడ్డి తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు అన్యాయంగా ఇరికిస్తున్నారని ఆరోపించారు. కేవలం దస్తగిరి వాంగ్మూలం మినహాయించి ఇంకా ఎలాంటి ఆధారం లేకుండానే అవినాష్ రెడ్డిని ఇందులో దోషిగా చూపేందుకు యత్నిస్తున్నారని వారు వాదించారు. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను మరిన్ని రోజులు పొడిగించాలని వారు కోరారు. అయితే సునీతా రెడ్డి తరపు న్యాయవాదులు దీంతో విభేదించారు. ఒక కేసు విచారణను సిబిఐ ఎలా చేయాలనే దానిపై అవినాష్ రెడ్డి లేదా వారి తరపు న్యాయవాదులు ఎలా నిర్ణయిస్తారని ప్రశ్నించారు. ఇదే సమయంలో సిబిఐ తరఫు న్యాయవాది కూడా తన వాదనలు వినిపించారు. వివేకానంద రెడ్డి హత్యకేసులో సిబిఐ విచారణ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఇందులో ఒకరిపై ప్రేమ, మరొకరిపై ద్వేషం వుండదని అపవాదు మాత్రమేనని సిబిఐ తరపు న్యాయవాది వాదించారు. దీని తరువాత సుప్రీం కోర్టు దీనిపై కీలక ఆదేశాలు వెల్లడించింది.

వివేకానందరెడ్డి హత్యకేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను కొట్టివేసింది. ఇదే సమయంలో అవినాష్‌రెడ్డిని విచారించే విషయంలో ఆయనను సిబిఐ అధికారులు ప్రశ్నావళిని అందించాలని హైకోర్టు ఎలా ఆదేశాలు ఇస్తుందని సుప్రీం కోర్టు ప్రశ్నించడంతో పాటు ఈ సూచనలను సైతం కొట్టి వేసింది. ఒక హత్యకేసులో సహ నిందితుడుగా వున్న వ్యక్తికి హైకోర్టు ఇలాంటి వెసులుబాటు ఎలా ఇస్తుందని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇలాంటి సాంప్రదాయం ఎంతమాత్రం మంచిది కాదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇక అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ విషయంలో తాము ఎంతమాత్రం జోక్యం చేసుకోబోమని, ఈ విషయమై తెలంగాణ హైకోర్టులోనే తేల్చుకోవాలని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులకు సుప్రీం కోర్టు సూచించింది. ఈ కేసులో సిబిఐ విచారణ పారదర్శకంగానే జరుగుతోందని సుప్రీం కోర్టు పేర్కొంది. అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయాలనుకుంటే ఈ పాటికే చేసివుండేదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈ విషయంలో తమ నిర్ణయం తెలంగాణ హైకోర్టుపై ఎలాంటి ప్రభావం చూపదని సుప్రీం కోర్టు పేర్కొంది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిలు ఇవ్వాలా? వద్దా? అనేది తెలంగాణ హైకోర్టు నిర్ణయిస్తుందని, ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెనక్కు తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ సుప్రీం ఆదేశంతో తొలగిపోయినట్లయ్యింది. ఇక వివేకానంద రెడ్డి హత్య కేసులో సిబిఐ విచారణ గడువును కూడా సుప్రీం కోర్టు పొడిగించింది. ఇంతకు ముందు విధించిన గడువు ప్రకారం ఈ నెల 30వ తేదీలోగా ఈ కేసు విచారణ పూర్తి చేయాల్సి వుండగా దర్యాప్తు ఇంకా కొలిక్కిరాలేదని సిబిఐ వినతి మేరకు ఈ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తున్నట్లు సుప్రీం కోర్టు తెలిపింది. ఈ కేసులో వివేకానందరెడ్డి హత్య జరిగిన సమయంలో కడప ఎస్‌పిగా వున్న రాహుల్‌దేవ్ శర్మను హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండు గంటల పాటు ప్రశ్నించి నాటి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అప్పట్లో ఎపి సర్కారు ఏర్పాటు చేసిన సిట్‌లో శర్మ సభ్యుడుగా వుండడంతో ఆయనను ఢిల్లీ సిబిఐ అధికారులు విచారించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**నేడు తెలంగాణ హైకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ**

ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనున్నది. ఈ కేసులో తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇంతకు ముందు ఈ నెల 25వ తేదీ వరకు మధ్యంతర బెయిలు ఇవ్వడం తెలిసిందే. అయితే ఈ మధ్యంతర బెయిల్‌ను సుప్రీం కోర్టు సోమవారం కొట్టి వేయడంతో మంగళవారం నాడు తెలంగాణ హైకోర్టులో జరగనున్న విచారణ కీలకం కానుంది. అవినాష్ రెడ్డికి బెయిల్ ఇచ్చే విషయంలో తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడంగమనార్హం. ఒకవేళ అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు వివేకా హత్య కేసులో ముందస్తు బెయిలు ఇస్తే సిబిఐ అరెస్టు నుంచి ఆయన తప్పించుకునే వీలుంది.



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన ఆసియా పసిఫిక్ లీడర్ల మహాసభలో నీతి ఆయోగ్ సభ్యుడు డా. కె. వినోద్ పాల్గొన్న దృశ్యం

# అకాల వర్షాలు

>> ప్రధానంగా దెబ్బతినగా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యానాల్లో గోధుమ పంటకు 15 నుండి 20 శాతం నాశనం అయింది. ఇక దేశంలోనే అతి పెద్ద ఆవాలు ఉత్పత్తి చేసే రాజస్థాన్, వరి, మొక్కజొన్న, మిరప పంటలను పండించే ప్రధాన రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. దాదాపు ఇంకా 50 శాతం రబీ పంటలను కోయాల్సి ఉంది. తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాలు, వడగండ్ల వానలకు ముఖ్యంగా వరి, మిర్చి, మొక్కజొన్న, మామిడి తోటలు తదితర పంటలు దెబ్బతిన్నాయి. తెలంగాణలోని నిజామాబాద్, సిద్దిపేట్, హన్మకొండ, కామారెడ్డి, భూపాలపల్లి, కరీంనగర్, జగిత్యాల తదితర జిల్లాల్లో పంట చేలల్లోకి నీరు చేరడంతో ధాన్యం తడిసి ముద్దయింది. రోడ్లు, వ్యవసాయ మార్కెట్ యార్డులు, కళ్లాల మీద ఆరబోసిన ధాన్యం నీటి పాలయ్యింది. అలాగే ఆరబోసిన మొక్కజొన్న, మిర్చి తదితర పంటలు వర్షార్పణం అయ్యాయి. ఈదురు గాలులకు మామిడి తోటలు దెబ్బతిన్నాయి. అంతంత మాత్రంగా ఉన్న కాయలు మళ్లీ రాలిపోగా, పలు చోట్ల చెట్లు విరిగి పడ్డాయి. కాగా గోధుమ పంటలో దాదాపు 1.5 మిలియన్ టన్నుల నుండి 2.50 మిలియన్ టన్నుల వరకూ నష్టాలు ఉన్నట్లు లెక్కకడుతున్నారు. ఆవాల పంటలో 7 లక్షల టన్నుల నుండి 1 మిలియన్ టన్నుల వరకూ ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

# విచారణ పూర్తి

>> అనంతరం ఈ కేసును విచారించిన కోర్టు ఇద్దరికి రిమాండు విధించడంతో సిబిఐ అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించిన తరువాత తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇందులో భాస్కర్ రెడ్డికి ఈ నెల 29వ తేదీ వరకు ఉదయ్‌కుమార్ రెడ్డిని ఈ నెల 26వ తేదీ వరకు కోర్టు రిమాండు విధించింది. కాగా ఆరు రోజుల విచారణలో వీరినుంచి సిబిఐ అధికారులు కీలక సమాచారం సేకరించారని తెలిసింది. ముఖ్యంగా వివేకా హత్య సమయంలో వున్నవారు ఎవరు? హత్యకు 40కోట్ల సుపారి ఇచ్చింది ఎవరు? ఈ డబ్బులు ఎవరు సమకూర్చారు? హత్యకు ముందు, ఆతరువాత నిందితులంతా బసచేసింది ఎక్కడ? అనేవివరాలను సేకరించారు. కాగా బాస్కర్ రెడ్డి, ఉదయ్ కుమార్ రెడ్డిల కస్టడీ విచారణ సమయంలోనే కడప ఎంపి అవినాష్ రెడ్డిని కూడా సిబిఐ అధికారులు మూడురోజులపాటు విచారించి వివరాలు సేకరించారు.

# సుశీల్ మోడీ కేసులో రాహుల్‌కు ఊరట

**పట్నా, ఏప్రిల్ 24:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి పట్నాహైకోర్టులో ఊరటలభించింది. మోడీ ఇంటి పేరుపై వివాదాస్పద వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో దిగువ కోర్టు ఇచ్చిన తీర్పుపై హైకోర్టు స్టేవిధించింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు.. తదుపరి విచారణను మే 15కు వాయిదా వేసింది. మోడీ ఇంటిపేరుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రాహుల్‌పై బీహార్ మాజీ డిప్యూటీ సిఎం సుశీల్‌కుమార్ మోడీ 2019లో పరువునష్టం పిటిషన్ దాఖలు చేశారు. దానిపై విచారణ జరిపిన పట్నాలోని ట్రయల్ కోర్టు రాహుల్‌ను ఏప్రిల్ 12న కోర్టు ఎదుట హాజరు కావాలని ఆదేశించింది. అయితే,తాను సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై రివ్యూ పిటిషన్ వేసే పనిలో ఉన్నానని, కోర్టుకు హాజరు కాలేనని రాహుల్ తెలిపారు. దాంతో, న్యాయస్థానం అందుకు అంగీకరించింది. ఏప్రిల్ 25న హాజరు కావాలని తెలిపింది. అయితే, మోడీ ఇంటిపేరుకు సంబంధించిన కేసులో ఇప్పటికే సూరత్ కోర్టు తీర్పు ఇచ్చింది. రెండేళ్ల జైలుశిక్ష కూడా విధించింది. దాంతో, ఒకే కేసుకు సంబంధించి రెండు కోర్టుల్లో విచారణ జరపడం చట్టవిరుద్ధమని, సుశీల్‌మోడీ పిటిషన్‌ను కొట్టివేయాలని రాహుల్ పట్నా హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు కింది కోర్టు ఆదేశాలపై మే 15 వరకూ స్టే విధించింది.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:24/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 455742
2nd Prize Rs.7000/- 82142
3rd Prize Rs.3500/-
20501 25665 34853 35972 37089
44292 83213 90030 94445 95281
4th Prize Rs.200/-
0189 0916 1296 1440 2159 3435 5918
7182 7432 7858
5th Prize Rs.100/-
0979 1235 3366 4296 6332 6976 7240
8288 8664 9750
6th Prize Rs.50/-
0225 1557 2920 4548 5847 7245 8920
0285 1955 2985 4630 5889 7325 9175
0370 1993 3000 4773 6009 7365 9275
0415 2052 3225 4865 6139 7488 9308
0503 2071 3289 4981 6181 7679 9439
0647 2134 3290 5007 6400 7686 9565
0807 2248 3398 5010 6488 7857 9633
1008 2261 3482 5019 6489 7961 9754
1066 2264 3499 5131 6622 7979 9894
1123 2305 3505 5285 6884 8113 9914
1276 2350 3683 5356 7032 8230
1287 2411 3924 5389 7068 8231
1446 2489 4108 5445 7078 8503
1457 2790 4274 5464 7164 8524
1507 2871 4289 5531 7210 8602

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 935954
2nd Prize Rs.7000/- 98597
3rd Prize Rs.3500/-
23357 24107 25690 37980 46416
55670 67983 71711 97846 99050
4th Prize Rs.200/-
0848 1715 2855 3139 4239 4965 5804
6523 7453 9241
5th Prize Rs.100/-
2190 2236 3448 3777 6097 6690 8813
9268 9547 9799
6th Prize Rs.50/-
0318 1655 3007 3681 4861 7525 8932
0423 1773 3041 3738 5037 7650 8957
0525 1895 3212 3753 5087 7736 9105
0719 1944 3239 3888 5630 7870 9186
0828 1977 3276 3931 5713 7963 9572
0901 1979 3296 3961 5720 8119 9737
0991 2065 3487 3977 6269 8151 9744
1023 2298 3488 4018 6505 8172 9776
1127 2320 3512 4055 6530 8269 9940
1217 2326 3556 4130 6576 8379 9963
1237 2344 3605 4215 6847 8554
1397 2357 3635 4263 7128 8715
1454 2371 3642 4379 7373 8803
1503 2627 3657 4509 7480 8892
1622 2708 3665 4743 7510 8893

## ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:24/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 792539
2nd Prize Rs.7000/- 13636
3rd Prize Rs.3500/-
06231 15165 16476 21088 28311
43752 54159 58384 84611 93428
4th Prize Rs.200/-
0613 0698 3299 5460 6724 8155 8646
8790 8863 9465
5th Prize Rs.100/-
0146 1665 2846 3619 4803 5904 6535
7597 8226 9630
6th Prize Rs.50/-
0020 1502 2722 4715 5681 7945 9330
0050 1558 3004 4737 5731 8025 9510
0180 1609 3206 4872 5798 8081 9572
0365 1660 3265 4951 5938 8247 9595
0431 1696 3267 5002 6000 8381 9653
0716 1768 3324 5073 6607 8468 9688
0789 1914 3439 5187 6642 8665 9753
0790 1938 3568 5236 7031 8667 9791
0824 1973 3586 5265 7140 8739 9870
0829 2023 3648 5300 7435 8753 9960
0896 2070 3701 5322 7480 8819
1360 2198 3972 5333 7607 8843
1369 2311 3981 5385 7652 9105
1383 2338 4022 5504 7674 9185
1484 2552 4550 5585 7897 9213

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 392485
2nd Prize Rs.7000/- 68631
3rd Prize Rs.3500/-
00202 00254 05419 28503 36754
50184 55265 62078 91732 96757
4th Prize Rs.200/-
0955 1051 2498 5722 6412 6540 6832
7477 7825 8336
5th Prize Rs.100/-
0400 0736 3789 3907 4632 5216 5528
5804 7536 8800
6th Prize Rs.50/-
0009 1086 2551 4021 5909 8128 8943
0120 1291 2603 4189 6017 8253 8944
0123 1304 2783 4234 6104 8310 8950
0144 1496 3028 4240 6157 8452 9023
0160 1609 3056 4289 6492 8465 9105
0265 1800 3088 4431 6564 8466 9250
0292 1803 3125 4456 6811 8501 9699
0355 1904 3126 4501 6985 8574 9789
0434 1978 3492 4518 7041 8698 9842
0451 2147 3547 5051 7362 8735 9909
0502 2151 3574 5104 7580 8740
0700 2171 3616 5186 7637 8771
0850 2180 3648 5239 7949 8822
0906 2285 3756 5365 8021 8859
0944 2416 3951 5411 8056 8894

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:24/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 456576
2nd Prize Rs.7000/- 90967
3rd Prize Rs.3500/-
26044 45536 53449 56464 58715
65658 79952 81955 82777 84811
4th Prize Rs.200/-
0753 1892 3371 4862 6030 6595 8039
8225 9182 9285
5th Prize Rs.100/-
1567 2249 2286 4614 4679 5378 7426
7586 8731 9052
6th Prize Rs.50/-
0045 1205 3249 4656 5969 6761 8895
0105 1245 3288 4662 6088 6830 8933
0399 1351 3299 4773 6204 7273 9033
0412 1608 3306 4806 6267 7329 9318
0485 1651 3322 4895 6298 7544 9396
0536 1791 3354 5065 6320 7695 9606
0748 1917 3406 5087 6401 7742 9672
0771 2182 3435 5117 6448 8192 9777
0817 2300 3541 5120 6452 8412 9799
0902 2317 3586 5279 6467 8529 9908
0939 2469 3704 5400 6662 8562
0969 2662 3907 5460 6669 8594
1075 2753 3940 5714 6681 8658
1139 3088 4301 5841 6687 8783
1162 3194 4487 5956 6690 8819

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 625318
2nd Prize Rs.7000/- 96854
3rd Prize Rs.3500/-
05472 09985 10467 44296 49323
56554 63296 68085 71107 85926
4th Prize Rs.200/-
0565 1806 3148 3324 5465 6234 7128
7188 7441 8250
5th Prize Rs.100/-
0452 1542 2242 2954 3775 5273 6301
7066 8660 9917
6th Prize Rs.50/-
0004 1400 2706 4563 6437 8022 9145
0016 1503 2757 4661 6455 8101 9178
0190 1511 2874 4776 6506 8306 9279
0379 1557 2899 4819 6680 8412 9529
0464 1688 2914 5000 6754 8436 9543
0492 1726 2919 5024 7161 8474 9608
0503 1866 3073 5050 7254 8574 9628
0523 2073 3114 5313 7350 8743 9758
0682 2105 3456 5325 7428 8770 9762
0746 2161 3490 5353 7440 8887 9940
0801 2278 3534 5747 7455 8942
0878 2296 3540 5801 7479 8950
0996 2481 3658 6057 7644 9031
1215 2681 4153 6099 7711 9034
1272 2698 4383 6266 7796 9123

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:24/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 673756
2nd Prize Rs.7000/- 33739
3rd Prize Rs.3500/-
24866 30398 30666 33298 51287
57706 78156 88880 90696 98505
4th Prize Rs.200/-
0221 0605 1898 5252 5272 5349 6817
7623 9666 9994
5th Prize Rs.100/-
3729 3912 4534 4664 4839 5771 6527
6871 7812 8615
6th Prize Rs.50/-
0099 1276 2484 3791 5514 7523 9340
0111 1344 2598 3868 5550 7541 9350
0134 1375 2651 3916 5869 7547 9365
0165 1395 2762 3926 5958 7681 9610
0239 1410 2780 3959 6034 7769 9645
0292 1527 2808 4177 6066 7922 9842
0373 1538 2870 4286 6083 8028 9846
0381 1567 2903 4372 6457 8110 9943
0599 1582 2942 4565 6503 8122 9973
0874 2027 3085 4588 6773 8282 9996
0899 2052 3236 4812 6791 8626
0908 2154 3287 4974 7150 8810
1040 2219 3336 5067 7183 9016
1140 2371 3548 5075 7390 9100
1235 2388 3700 5408 7394 9221

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 354955
2nd Prize Rs.7000/- 17202
3rd Prize Rs.3500/-
04390 05345 05967 37283 66964
71583 74648 93958 95930 99907
4th Prize Rs.200/-
0875 2095 2818 2966 5192 5270 7230
7926 8065 8166
5th Prize Rs.100/-
0861 0877 3550 6891 8405 8718 8747
9608 9848 9914
6th Prize Rs.50/-
0070 1839 3133 3951 5729 7265 9251
0096 1941 3178 4015 5760 7296 9327
0287 2000 3247 4127 5786 7303 9391
0319 2021 3290 4248 5850 7324 9447
0390 2137 3324 4254 6034 7345 9450
0418 2246 3340 4277 6143 7425 9697
0465 2380 3520 4317 6153 7727 9702
0565 2435 3575 4559 6256 7906 9738
0577 2464 3629 4795 6301 8108 9800
0864 2466 3757 4957 6342 8427 9971
0973 2588 3803 5035 6780 8666
1254 2658 3841 5373 6800 8736
1280 2838 3911 5441 6977 8767
1594 2886 3945 5615 7063 8879
1607 2994 3949 5683 7116 9038

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:24/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 437125
2nd Prize Rs.7000/- 26885
3rd Prize Rs.3500/-
08167 12811 13736 25943 30225
61424 73887 73986 86549 89400
4th Prize Rs.200/-
0572 0675 0997 1568 2276 2688 3393
4757 6817 7295
5th Prize Rs.100/-
0483 0780 1737 2592 3696 3710 4361
4375 8267 8996
6th Prize Rs.50/-
0111 2229 3833 4699 6474 7788 9091
0128 2460 3919 4785 6481 7814 9116
0274 2581 4080 4858 6509 7871 9222
0331 2622 4158 4916 6538 8013 9233
0575 2692 4218 5217 6550 8054 9253
0608 2794 4303 5463 6755 8104 9707
0685 2898 4325 5525 6986 8210 9757
0708 3072 4373 5615 7183 8221 9842
0742 3142 4380 5623 7200 8231 9908
0904 3392 4396 5656 7244 8243 9923
1576 3513 4446 5811 7301 8388
1579 3574 4465 6011 7522 8518
1622 3659 4581 6080 7663 8591
1697 3769 4634 6301 7673 8684
1834 3829 4646 6343 7703 8851

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 943207
2nd Prize Rs.7000/- 35337
3rd Prize Rs.3500/-
08545 10537 25164 29761 30250
47909 84635 86359 91471 96926
4th Prize Rs.200/-
2103 2192 4089 4153 5684 6026 6076
6531 7399 9175
5th Prize Rs.100/-
0111 0563 0845 2277 2811 3030 4109
6788 7615 8599
6th Prize Rs.50/-
0048 2183 3931 5795 7100 8589 9620
0110 2203 3945 5987 7153 8605 9644
0255 2673 4022 6021 7226 8655 9736
0342 2703 4410 6429 7334 8778 9739
0484 2726 4584 6526 7388 8801 9781
0801 2848 4660 6536 7600 8821 9864
1079 2867 4696 6571 7622 8841 9875
1153 2943 4788 6643 7662 8969 9890
1369 3008 4840 6727 7817 8983 9940
1418 3164 4883 6805 7961 9042 9994
1545 3323 5266 6859 8013 9083
1696 3332 5288 6865 8247 9137
1983 3362 5314 6966 8268 9164
2012 3524 5547 7027 8324 9338
2032 3916 5676 7094 8403 9450

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:24/04/23

DAY - SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 728876
2nd Prize Rs.7000/- 41907
3rd Prize Rs.3500/-
17308 28102 39319 41434 52629
63138 63507 74135 85202 96709
4th Prize Rs.200/-
0890 3761 3815 4893 5589 5830 6477
6860 7757 7804
5th Prize Rs.100/-
0395 5522 6229 6577 8216 8328 8433
8891 9927 9936
6th Prize Rs.50/-
0276 1787 2814 3589 5283 7299 9083
0884 1879 2867 3632 5369 7640 9115
0889 2002 2875 3780 5376 7738 9533
1096 2021 2893 3828 5412 7791 9536
1161 2115 2957 3872 5658 7993 9633
1166 2216 3048 4110 5671 8133 9643
1199 2217 3101 4297 6001 8362 9791
1209 2218 3129 4608 6017 8518 9802
1336 2283 3283 4626 6029 8551 9840
1410 2294 3286 4635 6127 8641 9998
1439 2368 3298 4771 6162 8690
1490 2372 3314 5007 6258 8719
1633 2602 3416 5057 6843 8815
1638 2669 3428 5158 7099 8884
1656 2672 3457 5184 7121 9040

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 262292
2nd Prize Rs.7000/- 38967
3rd Prize Rs.3500/-
16639 27472 38212 49544 51854
62424 73269 84556 95281 95610
4th Prize Rs.200/-
0499 0745 0787 1882 2474 3266 5273
5650 9059 9233
5th Prize Rs.100/-
1242 2923 4462 4583 4630 5037 5781
6702 7363 7496
6th Prize Rs.50/-
0049 1484 3041 4092 5569 7406 8625
0123 1532 3190 4193 5575 7456 8738
0210 1557 3225 4237 5636 7468 8900
0278 1639 3284 4248 5668 7530 8957
0718 1767 3419 4272 6080 7549 9337
0728 1779 3518 4296 6299 7637 9441
0758 1928 3536 4328 6383 7650 9495
0783 2174 3545 4361 6561 7661 9576
0798 2461 3582 4402 6572 7675 9826
0833 2520 3683 4482 6809 7893 9930
1134 2710 3698 4666 6822 7973
1163 2790 3834 5059 6825 8359
1175 2794 3840 5140 7117 8387
1226 2803 3949 5363 7137 8496
1425 2934 3989 5379 7386 8519

# వేసవి సెలవులు

>>జూన్ 1 నుంచి పాఠశాల విద్య శాఖ ప్రారంభించనున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులకు మాత్రం వేసవి సెలవులు కేవలం 37 రోజులే కొనసాగనున్నాయి. జూన్ 1 నుంచే ఉపాధ్యాయులు రావల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మన బడి.. మన బస్తీ- మన బడి కార్యక్రమంలో మరమ్మత్తులను పరిశీలించడం.. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడం, గ్రామాల్లో ఉన్న బడి ఈడూ పిల్లలను గుర్తించడం కోసం బడి బాట కార్యక్రమాన్ని జూన్ 1 నుంచి ప్రారంభించనున్నారు. బడిబాట కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఉపాధ్యాయులు జూన్ 2 నుంచే పాఠశాలలకు రావల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను మే నెలలో జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. బడిబాటకు సంబంధించిన మార్గదర్శకాలతోపాటు.. మన ఊరు- మన బడికి సంబంధించిన పనులపై మార్గదర్శకాల్లో పేర్కొననున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు 26,810 ఉండగా.. ప్రైవేటు పాఠశాలలు 11వేల వరకు ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 24 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటుండగా.. ప్రైవేటు పాఠశాలల్లో సుమారు 26 లక్షల మంది వరకు చదువుతున్నారు. రాష్ట్రంలో ఈ నెల 12 నుంచి 20 వరకు 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు సమ్మెటివ్ అసెస్‌మెంట్(ఎస్‌ఎ)-2 పరీక్షలు జరిగాయి. పరీక్షలకు సంబంధించిన మూల్యాంకనాన్ని పూర్తి చేసి విద్యార్థుల ఫలితాలను సోమవారం అందజేశారు. నేటి(మంగళవారం) నుంచి వేసవి సెలువులు ఉంటాయని సోమవారం జరిగిన చివరి పనిదినంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు చెప్పారు. వేసవి సెలవుల్లో ఎలా ఉండాలనే అంశాలను ఉపాధ్యాయులు సూచాయగా విద్యార్థులకు చెప్పి జాగ్రత్తగా ఉండాలని సూచించి పంపించారు.

# ఒక బిల్లు తిరస్కృతి

>>సభల ప్రతినిధులు గవర్నర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కీలకమైన బిల్లులను గవర్నర్ తిప్పి పంపారని,అందులో ప్రజారోగ్యానికి సంబంధించింది కూడా ఉందని తెలిపారు. అయితే ఈ దశలో జోక్యం చేసుకున్న ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, వివరణ కోసం గవర్నర్ బిల్లులు తిప్పి పంపే అధికారం ఉందని స్పష్టం చేశారు. అయితే తిప్పి పంపడానికి ఇంత సమయం తీసుకోవడం సరికాదని, వెంటనే తిప్పి పంపొచ్చని దుష్యంత్ దవే అన్నారు. మధ్యప్రదేశ్ వారం రోజుల్లోగా బిల్లులపై నిర్ణయం తీసుకుంటారని,గుజరాత్‌లో గరిష్టంగా నెల రోజులు పడుతుందని ఉదహరించారు. తెలంగాణలో ప్రత్యర్థి రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నందున ఇలా జరుగుతోందని ఆరోపించారు. ఈ దశలో జోక్యం చేసుకున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా... ఇలా ప్రతి అంశాన్ని రాజకీయ కోణంలో చూడకూడదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన న్యాయాధికారిగతా ఉన్న తుషార్ మెహతా ఇలాగే అంటారని దవే వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్యుద్ధం చోటు చేసుకుంది. కోర్టులో గట్టిగా అరచినంత మాత్రాన ఫలితం ఉండదని తుషార్ మెహతా అన్నారు. తాను అరవడం లేదని,తానంటేనే సొలిసిటర్ జనరల్‌కు అలర్జీ అని,అందుకే ప్రతి కేసునూ వాయిదా కోరుతూ ఉంటారని దవే మండిపడ్డారు. తన 44 ఏళ్ల న్యాయవాద వృత్తిలో ఇలాంటి పరిస్థితి ఎన్నడూ చూడలేని అన్నారు. ఈ దశలో ధర్మాసనం జోక్యం చేసుకుని ఇద్దరినీ వారించింది. చివరగా గవర్నర్లు నిర్ణీత కాల వ్యవధిలోగా బిల్లులపై నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని దవే ధర్మాసనాన్ని కోరారు. కేసును ముగిస్తూ తీర్పు వెలువరించిన ధర్మాసనం రాజ్యాంగంలోని 200వ అధికరణంలో సాధ్యమైనంత త్వరగా అన్న పదానికి ఉన్న ప్రాధాన్యతను గవర్నర్లు దృష్టిలో పెట్టుకోవాలని పేర్కొన్నారు. తమ వద్దకు వచ్చిన బిల్లులపై నిర్ణయం తీసుకునే క్రమంలో ఆ అధికరణను దృష్టిలో పెట్టుకోవాలని హితవు పలికారు.అయితే తీర్పును డిక్టేట్ చేస్తున్న సమయంలో సొలిసిటర్ జనరల్ జోక్యం చేసుకుంటూ ధర్మాసనం ఈ అంశాలను ప్రస్తావించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనకు సమాధానమిస్తూ తాము ఈ కేసులో ఈ గవర్నర్‌ను దృష్టిలో పెట్టుకుని మాత్రమే వ్యాఖ్యలు చేయడం లేదని అందరికీ ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు.

**3 పెండింగ్ బిల్లుల్లో ఒకటి తిరస్కరణ, రెండింటిపై వివరణ కోరిన గవర్నర్**

ఇదిలా ఉండగా, రాజ్‌భవన్ వద్ద పెండింగ్‌లో ఉన్న మరో మూడు బిల్లులపై గవర్నర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలోనే కొన్ని బిల్లులకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. మరో మూడు బిల్లులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా వాటిలో సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ ప్రారంభమయ్యే ముందు ఒకదాన్ని తిరస్కరించి... మిగిలిన రెండు బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోరారు. డీఎంఈ (డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) సహా వైద్యవిద్యలో పాలనాపారమైన పోస్టుల పదవీ విరమణ వయస్సు పెంపునకు ఉద్దేశించిన చట్ట సవరణ బిల్లును తమిళిసై తిరస్కరించారు. మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం గడువును మూడు నుంచి నాలుగేళ్లకు పొడిగింపు, కో-ఆప్షన్ సభ్యుల సంఖ్య పెంపునకు ఉద్దేశించిన మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, కొత్తగా మరికొన్ని ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకు అనుమతిస్తూ తీసుకొచ్చిన బిల్లులపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివరణ కోరారు. దీంతో ప్రస్తుతం గవర్నర్ దగ్గర ఎలాంటి బిల్లులు పెండింగ్‌లో లేవని రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. మొత్తం 10 బిల్లుల్లో గతంలో 3 బిల్లులను ఆమోదించిన గవర్నర్, మరో రెండింటిని పరిశీలన,ఆమోదం కోసం రాష్ట్రపతి వద్దకు పంపిన విషయం తెలిసిందే. మరో రెండింటిపై రాష్ట్రప్రభుత్వం వివరణ కోరినట్లు ఇటీవల సుప్రీంకోర్టులో రాజ్‌భవన్ తరఫు న్యాయవాది తెలిపారు. పెండింగ్ బిల్లుల అంశంపై సోమవారం విచారణ ఉన్న నేపథ్యంలో మిగతా మూడింటిపైనా గవర్నర్ తమిళిసై నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సుప్రీంకోర్టుకు ఇదే అంశాన్ని నివేదించారు.

## వారం - వర్జ్యం

**25-4-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
పంచమి ఉ.09-32; ఆరుద్ర తె.04-07
వర్జ్యం ఉ.11-16 ల 12-59
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.

**మిథునం:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు పరీక్షల్లో అపూర్వ విజయం.

**కర్కాటకం:** ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు అధికం. సమస్యలు పరిష్కారం.

**కన్య:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**తుల:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**ధనుస్సు:** ప్రతికూలతలు వున్నా పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కుంభం:** మానసిక అశాంతి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి.

**మీనం:** ఆర్థికాభివృద్ధి సంతృప్తినిస్తుంది. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

జూబ్లీహిల్స్ పబ్ వద్ద బాలిక గ్యాంగ్‌రేప్ ఘటనలో

## ఫోక్సో కోర్టు తీర్పును కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన జూబ్లీ హిల్స్ అమ్నీషియా పబ్ సమీపంలో విదేశీ బాలికపై జరిగిన గ్యాంగ్‌రేప్ ఘటనలో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరో నిందితుడుగా ఉన్న బాలుడిని మేజర్‌గా పరిగణించాలన్న పోలీసుల వినతికి ఫోక్సో కోర్టు సాను కూలంగా స్పందించడం తెలిసిందే. దీనిపై ఫోక్సో కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. గత యేడాది మే నెల 28న జూబ్లీహిల్స్‌లోని అమ్నీషియా పబ్‌లో పార్టీకి వచ్చిన రొమేనియాకు చెందిన బాలికను ఆరుగురు వ్యక్తు లు కారులో కిడ్నాప్‌చేసి జూబ్లీహిల్స్‌లోని నిర్జనప్రదేశానికి తరలించి కారులోనే సామూహిక అత్యాచారానికి పాల్పడడం తెలిసిందే. దీనిపై వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదుచేసి ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. ఇందులో ఐదుగురు మైనర్లుగా ఉండడం విశేషం. అయితే జరిగిన ఘాతుకం తీవ్రమైన నేరం అవడంతో మైనర్లను కూడా మేజర్లుగా పరిగణించాలని పోలీసులు ఫోక్సో కోర్టును కోరారు. ఇందుకు నాంపల్లిలోని ఫోక్సో కోర్టు సానుకూలంగా స్పందించి వీరిని మేజర్లుగానే పరిగణించి ఈ మేరకు తీర్పును కూడా వెలువరించింది. అయితే ఇందులో ఓ బాలుడిపై అభియోగాలు తీవ్రంగా లేనందున అతడిని మైనర్‌గానే పరిగ ణించింది. అయితే ఫోక్సో కోర్టు తీర్పును మరో మైనర్ బాలుడు హైకోర్టులో సవాల్ చేశాడు. ఈ బాలుడి తండ్రి ఓ ప్రముఖ ప్రభుత్వ సంస్థకు ఛైర్మన్ కావడం గమ నార్హం. ఈ కేసును విచారించిన హైకోర్టు దీనిపై మంగళవారం తీర్పు చెబుతూ ప్రభుత్వ సంస్థ ఛైర్మన్ కుమారుడు సవాల్ చేసినట్లుగా అతను మైనర్‌గా పరిగణించాలని పోలీసు శాఖను ఆదేశించింది. ఈ కేసులో ఫోక్సో కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసింది.

## జెఇఇ మెయిన్స్‌లో నెల్లూరు విద్యార్థి లోహిత్ ఆదిత్యకు పూర్తి మార్కులు



లోహిత్ ఆదిత్యసాయి (ఫైల్)

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జెఇఇ మెయిన్ చివరి విడత పరీక్ష తుది కీని జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) సోమవారం రాత్రి విడుదల చేసింది. ఈ నెల 6వ తేది నుంచి 15 వరకు బీటెక్ సీట్ల కోసం పేపర్-1 పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రాథమిక కీని కొద్దిరోజుల క్రితం వెల్లడించిన ఎన్‌టీఏ దానిపై అభ్యంతరాలను స్వీకరించింది. ఈ క్రమంలో సోమవారం రాత్రి తుది కీని ఎన్‌టీఏ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. ప్రాథమిక కీలో ఇచ్చిన జవాబుల్లో మొత్తం 24 ప్రశ్నలకు సమాధానాలను మార్చినట్టు నారాయణ విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ పి ప్రమీల తెలిపారు. దేశవ్యాప్తంగా దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షను రాశారు. గత జనవరిలో వచ్చి స్కోర్, తాజా పరీక్షల్లో వచ్చిన స్కోర్‌లలో ఉత్తమమైన దాన్ని ఎంచుకొని ర్యాంకులను ఇస్తారు. నెల్లూరుకు చెందిన పి లోహిత్ ఆదిత్య సాయి 300కి 300 మార్కులు సాధించారు. ఆయన మొదటి 10 ర్యాంకుల్లో నిలిచే అవకాశముందని నిపుణులు అంచనా వేస్తున్నారు. లోహిత్ పాఠశాల విద్య నుంచి ఇంటర్ వరకు నెల్లూరులోని నారాయణ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించాడు. జూన్ 4వ తేదిన జరిగే జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదువుతానని లోహిత్ తెలిపారు. జెఇఇ మెయిన్‌లో కనీస కటాఫ్ మార్కులు నిర్ణయించి మొత్తం 2.50 లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. వారు ఈ నెల 30వ తేది నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అందుకు మే 7వ తేది తుది గడువు.

## విద్యుత్ సంస్థల్లో సమ్మె ప్రభావం లేదు

80 శాతం హాజరు

200 మంది ఆర్టిజన్ల తొలగింపు

ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో ఆర్టిజన్ల సమ్మె ప్రభావం ఎంత మాత్రం కనిపించ లేదని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు స్పష్టం చేశారు. విద్యుత్ సంస్థల్లో 80 శాతం మంది ఆర్టిజన్లు సమ్మెకు దూరంగా ఉండి విధులకు హాజరు అయ్యారన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో వేతన సవరణ సరిపోలేదన్న సాకుతో కొందరు ఆర్టిజన్లు ఈ నెల 25వ తేదీ నుండి సమ్మెకు దిగిన నేపథ్యంలో విద్యుత్ సంస్థలపై చూపే ప్రభావంపై సమీక్షించడం జరిగిందని చెప్పారు. విద్యుత్ సంస్థల్లో అత్యవసర సర్వీసుల చట్టం ఎస్మా అమల్లో ఉందన్నారు. చట్ట వ్యతిరేక సమ్మెలో పాల్గొన్నట్లు గుర్తించి దాదాపు 200 మంది ఆర్టిజన్లను విధుల నుండి తొలగించినట్లు వెల్లడించారు. అలాగే అక్రమ సమ్మెలో పాల్గొనడంతో పాటు, సహ ఉద్యోగులను అందుకు ప్రేరేపించడంతో తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 82) ప్రధాన కార్యదర్శి ఎస్ సాయిలును ఆర్టిజన్ గ్రేడ్-2 ఉద్యోగం నుండి, గ్రేడ్-1 ఆర్టిజన్, యూనియన్ హెల్త్ సెక్రటరీ జె శివశంకర్‌ను తొలగించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటల విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగించే ఏ దుశ్చర్యలనూ ఉపేక్షించడం జరగదని స్పష్టం చేశారు. బుధవారం ఉదయం లోగా విధులకు హాజరు కాని ఆర్టిజన్లు అందరినీ విధుల నుండి తొలగిస్తామని హెచ్చరించారు.




ప్రెస్‌క్లబ్‌లో వివరాలు వెల్లడిస్తున్న బత్తిని సోదరులు

## ఆస్తమా రోగులకు శుభవార్త!

జూన్ 9న చేప ప్రసాదం పంపిణీ

ప్రకటించిన బత్తిని సోదరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 25 ప్రభాతవార్త :** ఆస్తమా రోగులకు శుభవార్త.. ప్రసిద్ధిగాంచిన చేప ప్రసాదాన్ని బత్తిని సోదరులు త్వరలో పంపిణి చేయనున్నారు. జూన్ 9వ తేదీ ఉదయం 8 గంటలకు మృగశిర కార్తె ప్రవేశించగానే చేపప్రసాదం పంపిణి ప్రారంభం కానుంది. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఒక రోజు అంటే 24 గంటలపాటు చేప ప్రసాదం పంపిణి చేయనున్నారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బత్తిని అమర్‌నాథ్ గౌడ్ మాట్లాడుతూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రసాదం కోసం వచ్చేవారు నాలుగు గంటల ముందు ఎలాంటి ఆహారం తీసుకోకూడదని ..ప్రసాదం తీసుకున్నాక మరో రెండుగంటల ఆహారం తీసుకోవద్దన్నారు. కాగా ఏటా మృగశిర కార్తె సందర్భంగా అస్తమా బాధితులకు ఉచితంగా చేపప్రసాదం పంపిణీ చేస్తారు బత్తిని సోదరులు. అయితే కరోనా కారణంగా చేపప్రసాదం మూడేళ్లు నిలిచిపోగా మళ్ళీ ఈఏడాది ప్రారంభిస్తున్నారు. చేప ప్రసాదం పంపిణికి హైదరాబాద్‌లో బత్తిని సోదరులు ప్రసిద్ధి చెందారు. ఎన్ని వివాదాలొచ్చినా, చేప ప్రసాదంలో శాస్త్రీయత లేదని కోర్టులకు వెళ్లినా సరే చేప ప్రసాదం ప్రతి ఏటా పంపిణి చేస్తూనే ఉన్నారు. అయితే కరోనా కారణంగా 2020 నుంచి చేప ప్రసాదం పంపిణి నిలిపివేశారు. వీరు అందించే చేప ప్రసాదం కోసం జనాలు కిలోమీటర్ల మేర బారులు తీరుతారు. వివిధ రాష్ట్రాల నుంచి హైదరాబాద్‌కు వచ్చి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బసచేసి చేప ప్రసాదం కోసం ఎదురుచూస్తారు.

# మహారాష్ట్రకు కొత్త ముఖ్యమంత్రి



ఢిల్లీలో బిజెపి పెద్దల నిర్ణయం

మనస్తాపానికి గురైన షిండే:

ఎన్‌సిపి నేత క్లైడేక్యాస్ట్రో సంచలన వ్యాఖ్యలు

**ముంబయి, ఏప్రిల్ 25:** మహారాష్ట్రకు త్వరలో కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని ఎన్‌సిపి అధికార ప్రతినిధి క్లైడే క్యాస్ట్రో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. సిఎం పదవి నుంచి తప్పుకోవాలని షిండేకు బిజెపి హుకుం జారీ చేసిందని..దాంతో, షిండే మనస్తాపానికి గురై మూడురోజులపాటు సెలవులపై వెళ్లారని క్యాస్ట్రో పేర్కొన్నారు. సిఎం షిండే, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తమ బాధ్యతలు మార్చుకోవాలని బిజెపి చెప్పిందని క్యాస్ట్రో అంటున్నారు. ఈ విషయంలో తనకు నమ్మకమైన సమాచార ముందని ఆయన ట్వీట్ చేశారు. ఢిల్లీలోని బిజెపి పెద్దలు ఈ అంశంపై ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారని ఆయన పేర్కొన్నారు.

ఇటీవలే శివసేన(ఉద్ధవ్‌వర్గం) నేత సంజయ్‌రౌత్ కూడా షిండే ప్రభుత్వానికి మరణశాసనం సిద్ధమైందంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మరో 15..20 రోజుల్లో షిండే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని రౌత్ అన్నారు. ఇప్పుడు ఎన్‌సిపి కూడా షిండే ప్రభుత్వం కూలిపోతుందని వ్యాఖ్యానించడంతో మహారాష్ట్ర రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. గతేడాది జూన్‌లో ఉద్ధవ్ థాకరేపై తిరుగుబాటు చేసి బిజెపితో చేతులు కలిపిన షిండే తాను సిఎంగా, ఫడ్నవీస్ డిప్యూటీ సిఎంగా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

ఇటీవల హైదరాబాద్‌లో పర్యటించిన ఉద్ధవ్ కుమారుడు ఆదిత్య థాకరే చేసిన వ్యాఖ్యలు కూడా షిండేను బిజెపి నేతలు పరోక్షంగా బెదిరించి లొంగదీసుకున్నారన్న అర్థం వచ్చేలా ఉన్నాయి. బిజెపితో చేతులు కలపడానికి ముందు షిండే మాతోశ్రీ(శివసేన ఆఫీస్)కి వచ్చి ఏడ్చారని, తాను బిజెపిలో చేరకపోతే కేంద్ర ఏజెన్సీలు తనను అరెస్ట్ చేయడం ఖాయమని అన్నట్లు ఆదిత్యథాకరే పేర్కొన్నారు. మరో కథనం ప్రకారం కర్నాటక ఎన్నికల అనంతరం షిండే, ఫడ్నవీస్‌ల పదవుల మార్పిడి ప్రక్రియ జరగనున్నట్లు తెలుస్తోంది.

# పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫామ్స్ అందజేత

24.27 లక్షల మందికి రెండు జతలు

రూ. 140 కోట్లు కేటాయింపు

50 శాతం స్టిచ్చింగ్ స్థానిక దర్జీలకు అప్పగింత

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లో చదివే విద్యార్థులతోపాటు కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ)ల్లో చదివే విద్యార్థులకు ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో స్కూల్స్ ప్రారంభం కంటే ముందుగానే యూనిఫామ్స్‌ను అందజేయనున్నారు. గత ఏడాదిలాగ యూనిఫామ్స్ అందజేత ఆలస్యం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో పాఠశాల విద్య శాఖ అధికారులు ఇప్పటికే యూనిఫామ్స్ కోసం అవసరమైన క్లాత్‌ను తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్(టెస్కో) ద్వారా కొనుగోలు చేసింది. కొనుగోలు చేసిన బట్టను జిల్లా కేంద్రాలకు.. అక్కడి నుంచి మండల కేంద్రాలకు సైతం చేర్చారు. మండల కేంద్రం నుంచి విద్యార్థుల సంఖ్యను బట్టి పాఠశాలలకు క్లాత్‌ను పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 24,27,391 మంది విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్‌ను ప్రభుత్వం సరఫరా చేయనుంది.

ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వానికి 1,26,96,313.30 మీటర్ల క్లాత్ అవసరం ఉంటుందని అధికారులు అంచనా వేశారు. దీనికి సంబంధించిన ఇన్‌డెంట్‌ను టెస్కోకు పంపించి.. వస్త్రాని కొనుగోలు చేశారు. ఇందుకు పాఠశాల విద్య శాఖ రూ. 140 కోట్లను ఖర్చు చేయనుంది. రాష్ట్రంలోని 1,23,850 మంది కేజీబీవీల్లోని విద్యార్థినులకు 10,25,005 మీటర్ల వస్త్రం అవసరం కానుంది. దానికి కూడా కొనుగోలు చేసిన అధికారులు.. మండల కేంద్రాల వరకు సరఫరా చేశారు. విద్యార్థులకు సరఫరా చేయనున్న యూనిఫామ్స్ స్టిచ్చింగ్ బాధ్యతలను గతంలో మాదిరిగా స్వయం సహాయ గ్రూపులకు కాకుండా స్థానికంగా ఉండే దర్జీలకు ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. మొత్తం యూనిఫామ్స్‌లో 50 శాతం స్టిచ్చింగ్ బాధ్యతలను వారికే ఇవ్వాలని నిర్ణయించారు. ఒక్కో యూనిఫామ్ స్టిచ్చింగ్‌కు రూ. 50 వెచ్చిస్తున్నారు. రెండు జతలకు కలిపి రూ. 100 ఇవ్వనున్నారు. స్థానికంగా ఉండే దర్జీలతోనే యూనిఫామ్స్‌ను కుట్టిస్తున్నం దున పాఠశాల ప్రధానోపాధ్యా యులతోపాటు.. ఎస్ఎంసీ ఛైర్మన్లు పరిశీలించి త్వరగా పూర్తి చేయించేలా చూడాలని అధికా రులు సూచించారు. ఇప్పటికే స్కూల్ స్థాయి వరకు క్లాత్ చేరడం.. స్థానిక దర్జీలకు స్టిచ్చింగ్‌కు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో మే నెలాఖరు నాటికే విద్యార్థులకు అందజేయాల్సిన యూనిఫామ్స్ స్టిచ్చింగ్ పూర్తి కావాలని అధికారులు ఆదేశించారు. అయితే మే 31 నాటికి మాత్రం ఒక జత స్టిచ్చింగ్ పూర్తయి.. రెండో జత పూర్తి కావడానికి కొంత సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. జూన్ నెలాఖరు నాటికి జులై రెండో వారం వరకు రెండు జతల స్టిచ్చింగ్ కూడా పూర్తయ్యే అవకాశాలు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

మైత్రీ మూవీమేకర్స్‌పై ఐటి దాడులు

# హీరోలకు హవాలా ద్వారా చెల్లింపులు!

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ కార్యాలయంపై ఐదు రోజులుగా జరి గిన ఐటి దాడుల్లో ఐటి అధికారులు కీలక సమాచారం సేకరించారని తెలిసింది. ఇందులో మైత్రీ మూవీ పెట్టుబడులకు సంబంధించిన కీలక సమాచారం ఐటి అధికారులు సేకరించారని తెలిసింది. మొదట ఈ దాడుల వెనుక తెలుగు రాష్ట్రాలకు చెందిన కీలక నేతలు వున్నారని జనసేన పార్టీ నేతలు ఆరోపిం చడం తెలిసిందే. అయితే ఐటి దాడుల వెనుక ఈ కోణం లేదని తాజాగా వెల్లడయ్యిందని సమాచారం. అయితే మైత్రీ మూవీ సంస్థల్లో 700 కోట్ల రూపా యల వరకు విదేశీ పెట్టుబడులు వచ్చినట్లుగా ఐటి అధికారులు గుర్తించినట్లు తెలిసింది. మొదట ముంబాయి బేస్ట్ కంపెనీకి ఈ పెట్టుబడులు బదిలీ కాగా ఆ తరువాత మరో ఏడు కంపెనీలకు ఇవి బదిలీ అయినట్లు ఐటి అధికారులు గుర్తించారని తెలిసింది. ఈ క్రమంలోనే మైత్రీ మూవీ సంస్థకు విదేశాల ను ంచి భారీగా పెట్టుబడులు వచ్చినట్లుగా ఐటి అధికారులు గుర్తించినట్లు తెలిసింది. ఈ నిధుల నుంచి హవాలా ద్వారా మైత్రీ సంస్థ ఓ బాలీవుడ్ దర్శకుడికి 150 కోట్ల రూపా యలు చెల్లించినట్లు ఐటి అధికారులు గుర్తించారని సమాచారం. ఇదే సమయంలో మైత్రీ మూవీ సంస్థ ఓ సినిమాకు సీక్వేల్‌గా రూపొ ందిస్తున్న చిత్రంలో హీరోగా నటిస్తున్న ఓ ప్రముఖ నటుడికి సైతం హవాలా ద్వారానే డబ్బులు చెల్లించినట్లు ఐటి అధికారులు గుర్తించినట్లు తెలిసింది. వీ రిద్దరే కాకుండా గడచిన రెండేళ్లలో ఇద్దరు బడా హీరోలకు సైతం ఇదేరీతిన అనుమానాస్పద చెల్లింపులు జరిగినట్లు ఐటి అధికారులు గుర్తించారని తెలిసింది. దీనిపై ఆయా హీరోల ఖాతాలను ఐటి అధికారులు పరిశీలిస్తున్నట్లుగా సమాచారం. ఇందులో వాస్తవాలు వుంటే వీరిని ముంబాయికి పిలిపించి అక్కడ ఐటి అధికారులు విచారించే వీలుందని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

# బిజెపి పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యం

తొమ్మిదేళ్లలో జరిగిన తెలంగాణ అభివృద్ధి ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

కెసిఆర్ అభివృద్ధి గురించి మాట్లాడితే..

అమిత్‌షా జైలు, కేసులు, నిర్బంధాలపై మాట్లాడుతారు

బిఆర్‌ఎస్ ప్రతినిధుల సమావేశంలో మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 25 ప్రభాతవార్త:** దేశం తిరోగమనం వైపు వెళ్లాలా..? ఆధునిక ప్రపంచంతో పోటీ పడి పురోగమనం వైపు వెళ్లాలా అన్నది దేశప్రజల ముందు ఉన్న పెద్ద సందేహం అని తెలంగాణలో ఆత్మలేని పార్టీలు ఇక్కడ ప్రతిపక్షాలుగా ఉండడం సిగ్గుచేటని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీకృష్ణ గార్డెన్ లో బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై బీఆర్ఎస్ జెండాను ఎగురవేసి అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి శూన్యమని తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి బీజేపీ పాలిత రాష్ట్రాలో జరగడం లేదని తెలంగాణ అభివృద్ధి యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు. 9ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఇతర రాష్ట్రాలకు ఆదర్శమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్రలోని ఔరంగబాదులో నిర్వహించిన భారీ బహిరంగ సభలో అభివృద్ధి గురించి మాట్లాడితే..చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు అమిత్ షా హాజరై జైలు, కేసులు, నిర్బంధాల గురించి మాట్లాడుతున్నారని, రాజకీయాల్లో అవకాశం ఇస్తే ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా ఆరోపణలు, అబద్ధాలతో నిందలు వేయడం బీజేపీ నేతలకు అలవాటు అయ్యిందని ఆయన మండిపడ్డారు. త్వరలోనే వనపర్తి నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా బైపాస్ రహదారికి శంకుస్థాపన, సమీకృత మార్కెట్, టౌన్ హాల్, ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించడంతో పాటు భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. 2024 పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు పరీక్షగా ప్రజల ముందు ఉందని, ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోకపోతే దేశ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారనుందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో 3వ సారి తిరిగి అధికారంలోకి వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.గతంలో దశాబ్దాల కాలం పాటు పాలించిన వారు ప్రజల జీవితాల్లో మార్పు కోసం వారి అభివృద్ధి కోసం చేసిన కృషి ఎంత ? ఈ 9ఏళ్లలో ప్రజల్లో వచ్చిన మార్పు ఎంత, ఆర్థిక అభివృద్ధి ఎంత అనే విషయం పై ప్రజల్లో చర్చ పెట్టి వారిని ఒప్పించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాక్షేత్రంలో ప్రజల కదలికలే నాయకుల ప్రతిభ కు గీటురాయిగా నిలుస్తాయని, 3ఏళ్లలో కట్టిన కాళేశ్వరం ఎత్తిపోతలు,దేశ విదేశి ఇంజనీరింగ్ నిపుణుల ప్రసంశలు అందుకుంటుందని, విమర్శలకు ప్రజల తీర్పుతోనే సమాధానం చెప్పాలని, ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, వారి మద్దతు కేసీఆర్ కే ఉందని, మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, జిల్లా పార్టీ అధ్యక్షుడు గట్టు యాదవ్, జిల్లా గ్రంధాలయ ఛైర్మెన్ బి.లక్ష్మయ్య, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మెన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వాకిటి శ్రీధర్, పెబ్బేరు మున్సిపల్ ఛైర్మెన్ కరుణశ్రీ, జిల్లా బీఆర్ఎస్ శిక్షణ కమిటీ ఛైర్మెన్ పురుషోత్తం రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్లు గౌని బుచ్చారెడ్డి, లక్ష్మారెడ్డి, ఎత్తం రవి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ లు, సింగిల్‌విండో ఛైర్మెన్లు, తదితరులు ఉన్నారు.



అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 52 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,418పాజిటీవ్ కేసులు నమోద య్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7006 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,70,480మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,944 మంది కోలుకోగా (99.47శాతం) మంగళవారం 52 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 363కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 25 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వడగళ్ల వాన

చాలా ప్రాంతాల్లో దెబ్బతిన్న

వరి, మామిడి, మొక్కజొన్న



వడగళ్ల వాన దృశ్యం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వడగళ్ల వాన భీభత్సాన్ని సృష్టించింది. ఈ అకాల వర్షంతో వరి, మొక్కజొన్న, పత్తి, నువ్వు పంట, మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిర్మల్ జిల్లాలోని తానూర్, దిలావర్‌పూర్ మండలాల్లో వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండలంలో సుంకిడి, నందిగామ, కొత్తూరు, తలమడుగులతో పాటు బోథ్ నియోజకవర్గంలోని మొక్కజొన్న పత్తి, నువ్వుల పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. పంటనష్టంతో పాటు ప్రాణనష్టం కూడా సంభవించింది. ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామ సమీపంలో మేకల కాపరి పాత కుంట మోహన్ అనే యువకుడు పిడుగుపాటుతో మరణించాడు. కడెం మండలంలో వడగండ్ల వాన వల్ల మామిడి తోటకు నష్టం వాటిల్లింది. నష్టాన్ని భరించే శక్తిలేకపోవడంతో రైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈదురుగాలులతో కురిసిన వడగళ్ల వానతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అధికారులు వెంటనే స్పందించి నష్టపోయిన పంటలను సర్వేచేసి రైతులకు పంటనష్టపరిహారం అందించేలా కృషిచేయాలని రైతులు వేడుకుంటున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘం కార్యాలయము, వికారాబాద్, వికారాబాద్ జిల్లా
బహిరంగ వేలము ప్రకటన నోటీసు

లేఖ నం.ఎఫ్1/27/2023, తేది:25.04.2023

ఇందుమూలముగా సమస్త పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా పురపాలక సంఘం వికారాబాద్ మే-2023 నుండి మార్చి -2024 వరకు మొత్తం 11 నెలలు చికెన్, మటన్ మరియు ఫిష్ వేస్ట్ సేకరణకుగాను వేలం చేయుటకు ఈ క్రింద చూపబడిన వాటికి తేదీ: 03.05.2023 బుధవారము రోజున ఉదయం: 11.30గం.లకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలము జరుపబడును. చికెన్, మటన్ మరియు ఫిష్ వేస్ట్ సేకరణకు చెల్లించవలసిన ఫీజు డిపాజిట్ రూ.20,000/-లు. పైన చూపబడిన వేలము యందు పాల్గొనదలచిన వారు డిపాజిట్ ఫీజును డిమాండ్ డ్రాఫ్ట్‌ను మునిసిపల్ కమీషనర్, వికారాబాద్ మునిసిపాలిటీ పేరిట తేదీ: 02.05.2023 సా. 5 గంటలలోపు వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయము నందు సమర్పించిన వారు మాత్రమే తేదీ: 03.05.2023 బుధవారము రోజున ఉదయం.11.30గం.లకు జరుగు వేలములో పాల్గొనుటకు అర్హులు. వేలము యొక్క నిబంధనలు పురపాలక సంఘం కార్యాలయము నందు లేదా 7702079917 నెంబర్‌కు సంప్రదించగలరు.

సం/-. మునిసిపల్ కమిషనర్, పురపాలక సంఘం, వికారాబాద్

DIPR.No.783-PP/CL/Advt/1/2023-24 తేది: 25.04.2023

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids.
AT: HYDERABAD

O.A.No.796 of 2022

Between: Canara Bank ...Applicant

AND

Jarpula Rahul ...Defendant

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
**Jarpula Rahul C/o Jarpula Devja,** Aged about 24 years, Occ: Business, R/o Plot No. 80, Banjara Colony, Hayathnagar, near Hanuman Temple, Ranga Reddy District, Telangana-501505 ....Defendant No.1
....Defendant No.4

Please take the summons in the above O.A. No. 796 of 2022 filed by the Applicant for Recovery of money of **Rs.22,74,694.48 Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "Vaartha"Telugu edition daily newspaper in "Hyderabad", edition and posted the matter to**12.06.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
**i)** To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
**ii)** To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
**iii)** You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
**iv)** You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
**v)** You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **12.06.2023at 10.30a.m** at Debts Recovery Tribunal-II, 1st floor, Triveni complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 25th day, April 2023.
(By order of the Court)
**Asst Registrar, Debts Recovery Tribunal-II, Hyderabad.**

DEBTS RECOVERY TRIBUNAL– II, HYDERABAD
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD -500001
Case No. O. A.No. 962 of 2022
**Summons under Sub-section (4) of section 19 of the Act, read with sub-Rule (2A) of Rule 5 of the Debt Recovery Tribunal (Proccdure) Rules, 1993**
**Indusind Bank Limited Vs M/s. Shirdi Sai Travels**
**To**
**1) M/s. Shirdi Sai Travels, Represented by its Partner Mr.Y.Sankar Babu & Mrs. Y. Kalpana,** C/o. Flat No. 103, First Floor, Adarsh Homes, on Plot No. 5 in Sy.No. 129, Block No. 2, Brindavan Colony, Hyderanagar, Balangar, Hyderabad-37.
**2) Mr.Yelamanchi Sankar Babu, S/o. Appa Rao Yelamanchi,** C/o. Flat No. 103, First Floor, Adarsh Homes, on Plot No. 5 in Sy.No. 129, Block No. 2, Brindavan Colony, Hyderanagar, Balangar, Hyderabad-37.
**3) Mrs. Yelamanchi Kalpana, W/o. Mr. Yelamanchi Sankar Babu,** Partner of M/s Shirdi Sai Travels, C/o. Flat No. 103, First Floor, Adarsh Homes, on Plot No. 5 in Sy.No. 129, Block No. 2, Brindavan Colony, Hyderanagar, Balangar, Hyderabad-37.
**SUMMONS/SUBSTITUTED SERVICE BY WAY OF PAPER PUBLICATION**
Whereas, OA 962/22 is listed before Hon'ble Registrar on 1-04-2023.
Whereas the Hon'ble Registrar of Debt Recovery Tribunal-II is pleased to issued summons on the said application under section 19 (4) of the Act, filed against you for Recovery of debt of **Rs. 5,84,28,073.34 (Rupees Five Crore Eighty Four Lakhs Twenty Eight Thousand Seventy Three Paise Thirty Four Only)**
In accordance with Sub-section 4 of section 19 of the Act you the Defendants are directed as under.
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business. any other assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file written statement with a copy thereof furnished to the applicant and to appear before Registration on 16-06-2023 at 10.30 am, failing which the application shall be heard and decided in your absence.
**GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS DAY OF THE 21st DAY OF APRIL 2023**
**SIGNATURE OF THE OFFICER AUTHORISED TO ISSUE SUMMONS**

వార్త

మానవులంతా సమానులే, పుట్టుకతోగాక ప్రవర్తన వల్లే తేడా ఏర్పడుతుంది.

-వాల్తేర్

# వదలని వడగండ్ల వానలు!

మానవుడు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, మరెన్నో రంగాల్లో మరెంతో అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నాడు. లేకుంటే ఏమిటి తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ గుక్కెడు నీటి కోసంఎదురు చూస్తున్న ప్రజలపై ప్రకృతి గత రెండు,మూడు రోజులుగా చేస్తున్న బీభత్సంతో అనేకప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఉరుములు, పిడుగులతో వరుణదేవుడు సృష్టించిన కలవరం అపార కష్టనష్టాల పాలు చేస్తున్నది. ముఖ్యంగా ఈ వడగండ్ల వానలు అన్నదాతలను కోలుకోకుండా చేస్తున్నాయి. అకాలంలో కురుస్తున్న ఈవర్షాలు, ఈదురగాలుల హోరుకు, పిడుగుల శబ్దాలకు అందరూ గడగడలాడిపోతున్నారు. తెలంగాణపై ప్రకృతి కన్నెర్రచేసిందనేచెప్పొచ్చు. గంట,రెండుగంటలపాటు పడుతున్న ఈ వడగండ్ల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో నిన్న ఆదివారం ఒక్కరోజే పిడుగులు పడి ఏడుగురు మరణించినట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. ఇందులో ఇద్దరు పిడుగుల శబ్దానికి ప్రాణాలు వదిలారు. మరో ముగ్గురు తీవ్రగాయపడ్డారు. వ్యవసాయ రంగానికి జరిగిన, జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకో ఏమోకానీ రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి, పంతంబూని ప్రకృతి దెబ్బ మీద దెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. ఏప్రిల్ రెండో వారం నుంచే వర్షాలు ఏమిటి?ఇప్పుడేకాదు ఈ యేడాదిజనవరి, ఫిబ్రవరి నుండే వర్షాలు ఆరంభమయ్యాయి. ముఖ్యంగా పండ్లతోటలకు అపార నష్టం కలిగించాయి. పూత దశలో ఉన్నప్పుడు పడిన ఈ వర్షాలతో జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. ఇప్పుడు, అప్పుడు అనికాదు. ఎప్పుడు పడితే అప్పుడు అకాల వర్షాలు, వడగండ్లు రైతులపై ప్రభావం చూపుతున్నాయి. కలియుగం అంటే ఇదేకాబోలు. మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టి కాలాలు, అందుకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధి విధానాలను రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్లుగా రూపకల్పన చేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏపంట ఎప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతుపవనాలను బట్టే రూపొందించుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇక సుడిగుండాలు, వాయుగుండాలు ఏర్పడడం కొత్తకాదు. వాటి వల్ల భారీ వర్షాలు కురవడం, అవి జనజీవనాన్ని అతలా కుతలం చేయడం కూడా రైతులకు అనుభవమే. ఇదంతా ఖరీఫ్ సీజన్‌లో జరుగుతుండడం సర్వసాధారణం. అలాగే రబీకి సంబంధించి వేసవి చివరిలో మే నెలలో రోహిణి కార్తె ముందో వెనుకో వడగండ్ల వానలు,గాలిదుమారాలు వచ్చిపంటలకు నష్టం జరగడం విన్నాం, కన్నాం. అందుకే రైతులు తమ పంటలను మే మొదటి రెండు వారాల్లోనే ఇంటికి చేర్చుకునే విధంగా ప్రణాళిక రూపొందించుకుంటారు. అటు వ్యవసాయశాఖకానీ,ఇటు నీటిపారుదలశాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తాయి. కానీఇప్పుడు ఫిబ్రవరి నుండే అకాల వర్షాలు దాడిచేస్తున్నాయి. గత నెలలో కురిసిన అకాలవర్షాలతో తెలంగాణలోని 26జిల్లాల్లో లక్షయాభైవేల ఎకరాలకుపైగా నష్టం జరిగిందని అధికార వర్గాలే నిర్ధారించాయి. ఆయా రైతులను ఆదుకునేందుకు ఎకరాకు పదివేలరూపాయల చొప్పున ఆర్థికసహాయం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చింది. కానీ ఆ నష్టపరిహారం రైతులకు అందకముందే శని, ఆదివారాల్లో మళ్లీ వరుణదేవుడు విరుచుకుపడ్డాడు. వడగండ్ల వానలు బీభత్సం సృష్టించాయి. ఈసారి మామిడితోటల పరిస్థితి దారుణంగా తయారైంది. ఇక మొక్కజొన్న, మిర్చి, పత్తి లాంటివాణిజ్య పంటల రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. సమృద్ధిగా నీరు ఉండడం, కరెంటు కొరత లేకపోవడంతో భారీగా పెట్టుబడులు పెట్టి సాగుచేశారు. ఇప్పుడు చేతికి అందుతుందనుకుంటున్న దశలో పంటలు నీటిపాలు కావడంతో వారికి దిక్కుతోచడంలేదు. కోతదశకు చేరుకున్నవరిపంటవడగండ్ల ధాటికి పొలాల్లోనే రాలిపోయింది. మామిడి కాయలు రాలిచెట్లు ఖాళీఅయ్యాయి. మిరప పంటరైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇంకొన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంకుప్పలు తడిసి ముద్దయిపోయాయి. ఒకటి,రెండు రోజుల్లో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించాలనే ప్రయత్నంలో ఉన్న రైతులకు అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ వర్షాలు ఇప్పట్లో వదిలిపెట్టే పరిస్థితులు లేవనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి విదర్భ,తెలంగాణ, కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 0.9కిలోమీటర్లఎత్తులో ఆవరించిన ఉన్న ఉపరితల ద్రోణిప్రభావంతో రాష్ట్రంలో మూడురోజులు వర్షాలు కురుస్తాయని తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గంటకు ముప్పై నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి రైతులకు భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి మంత్రులకు ఆదివారం ఆదేశించారు. ఆయన ఆదివారం అత్యవసరంగా ఉన్నతస్థాయి సమావేశం చేపట్టి పరిస్థితిని సమీక్షించారు. ప్రకృతిలో వస్తున్న మార్పుల కనుగుణంగా వ్యవసాయ క్యాలెండర్‌ను కూడా మార్చాల్సిన అవసరం ఉందేమోనని రైతులు అభిప్రాయపడుతున్నారు. మారిన, మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయ సాగులో చేర్పులు, మార్పులు చేయాల్సిన అవసరంపై శాస్త్రజ్ఞులు ఆలోచించాలి.

> నీవు దృఢంగా నిలబడే విషయాలపై నీ ప్రవర్తన, జారిపోయే అంశాలపై నీ ఖ్యాతి నిలబడతాయి.




రాబర్ట్ క్విలెన్

> ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఏడారి, స్మశానం అని కీర్తించిన పాలకులు ఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాతగారు ఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు? ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా?ఇడుపుల పాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగేమూడు రాజధానులు అంటున్నవారు,విశాఖలో ఆక్రమించుకుంటూ,అమరావతిలో పంచుతారా? మరికర్నూలు పేదలు అమరావతి వచ్చిఉంటారా? ఇదెక్కడిచోద్యం? నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అన్నట్లు ఉంది పాలకుల ధోరణి!

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఆదాయం పన్ను శాఖ దృష్టి సారించాలి!

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యలో రూ.40కోట్లు సుపారి ఇచ్చినట్లు సిబిఐ దర్యాప్తులో వెల్లడైనట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. నిందితులు ఖరీదైన లాయర్లను నియమించుకుని దర్యాప్తు ముందుకు సాగకుండా అనేక అడ్డంకులు సృష్టించడం పిటిషన్ల మీద పిటిషన్లువేయడం, తమకు అనుకూలమైన మీడియాలో కొత్త కొత్త కథనాలను వినిపించడం చూస్తున్నాం. మరి నిందితులకు అంతడబ్బు ఎలాసమకూరింది. వారి ఆస్తులెంత? వారు కడుతున్న ఆదాయం పన్ను ఎంత? ఆదాయం పన్ను శాఖ ఇటువంటి కేసుల విషయంలో క్రియాశీలకంగా ఉండాలి. మరోవైపు నిందితులుతమకున్న రాజకీయ పలుకుబడితో లాబీయింగ్‌కు తెరతీసినట్లు కథనాలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అవినీతిని అరికడతామని చెబుతున్న కేంద్ర పాలకులు చోద్యం చూడటం విడ్డూరంగా ఉంది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మీ కాపురాల గొడవ ప్రజలకెందుకు?

ముఖ్యమంత్రి సెప్టెంబర్‌మాసం నుంచి తన కాపురం విశాఖలో అని ప్రకటించారు. వారి కాపురం ఎక్కడ అన్నది ప్రజల సమస్య కాదు. ఆ మేరకు తన పాదయాత్రలో కానీ ఎన్నికల వాగ్దాన పత్రంలో కాని చెప్పలేదు. మీరు పాదయాత్రలో ఏమి చెప్పారు? ఎన్నికల వాగ్దానపత్రంలో చేసిన వాగ్దానాల అమలే ప్రజలు కోరుతున్నారు. ఇదే సందర్భంలో ఉత్తరాంధ్రకే చెందిన బొత్స రాజధానికి కాపురానికి సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వారు ఎవరిని ప్రశ్నిస్తున్నారో ఎవరికీ అర్థంకాదు. మరో మంత్రి దాడిశెట్టి రాజా అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి విశాఖలో కాపురంపెడితే ఉత్తరాంధ్రలో టిడిపి గల్లంతు అంటూ ఓ వెకిలి వ్యాఖ్య చేశారు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఖజానాకు ఇబ్బంది లేదా?

ఈనెల 17వతేదీన అనంతపురంజిల్లా నార్పలలో ముఖ్యమంత్రి జగనన్న వసతి దీవెన కార్యక్రమ కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి సభా వేదికఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వివరణ మేరకు ఖజానాలో నిధులు లేకపోవడంతో కార్యక్రమాన్ని చివరినిమిషంలో 26వతేదీకి వాయిదా వేయడం జరిగింది. సభావేదిక, కార్యక్రమం కొరకు అద్దెకు తీసుకువచ్చిన సామాగ్రి అంతా అలాగే ఉంచారు. సామాగ్రి సరఫరాదారులకు కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించాల్సి వస్తుందని పత్రికల్లో వార్తలువస్తున్నాయి. మరి26వ తేదీకి నిధులు సమకూరుతాయా?లేక మరల వాయిదావేస్తారో ముఖ్యకార్యదర్శి పరిశీలించాలి? అసలు నిధులు అందుబాటు చూడకుండా కార్యక్రమాలు ఎలా నిర్ణయిస్తారో చాలా ఆశ్చర్యంగా ఉంది? బటన్ నొక్కుడికి నిధుల లభ్యతకు లింక్ ఉందా? బటన్ నొక్కినా నిధులు సమకూరిన తర్వాత లబ్ధిదారుల ఖాతాలకు జమ అవుతున్నాయి కదా? అధికారులు ఇస్తున్న సమాచారం, వివరణలు గందరగోళంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫ్లై ఓవర్ నిర్మాణం చేయాలి

దక్షిణ మధ్య రైల్వే కాజీపేట బలార్షా సెక్షన్‌లోని కొలనూర్‌లోని రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి లేనందువలన రోడ్డు ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రైల్వే గేట్‌పైప్రతిరోజు అనేకరైళ్లు నిర్విరామంగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఫలితంగా గేట్ వద్ద ప్రజలు 30నిమిషాల కంటే ఎక్కువ సేపు వేచి ఉండవలసి వస్తున్నది. రోగులను అంబులెన్స్‌ల ద్వారా కరీంనగర్‌లోని ఆస్పత్రులకు, కార్పొరైట్ వైద్య సదుపాయలు అందుబాటులో ఉన్నఇతర ప్రాంతాలకు తరలించేందుకు చుట్టుపక్కల గ్రామాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు కూడా ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### జోరుగా క్రికెట్ బెట్టింగ్

క్రికెట్‌ఆటకు మనదేశంలో ఉన్న మోజు, ఆదరణ అంతా ఇంతా కాదు. ప్రస్తుతం సీజన్ జరుగుతుంది. ఆటలో గెలుపు ఓటములు సర్వసాధారణం. అలాంటి ఆటను కొందరు జూదంలా మార్చేశారు. గతంలో రెండు జట్లలోని ఏ జట్టు గెలుస్తుందో, ఏ ఆటగాడుఎక్కువ పరుగులు సాధిస్తాడోపందెం కాస్తున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్ నేడు గ్రామీణ ప్రాంతాలకూ పాకింది. ప్రతిరోజు సాయంత్రం క్రికెట్ క్రీడాభిమానులు కళ్లన్నీ ఐపిఎల్ మీదే.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశంలో మరింతగా 'ఆపిల్' పెట్టుబడులు

టెక్నాలజీపై ప్రధాని మోడీకున్న దార్శనికత, సానుకూల దృక్పథం భారత భవిష్యత్‌కు ఎంతో మేలు చేస్తుందని కూడా తన ట్వీట్‌లో ఆయన తెలిపారు. డిజిటల్ మార్గంలో భారత్ ఎలా రూపాంతరం చెందిందో క్లుప్తంగా కుక్‌కు ప్రధాని మోడీ వివరించినట్టు తెలిసింది. ఈ పర్యటనలో కుక్ వాణిజ్య రాజధాని ముంబయిలో, రాజకీయ రాజధాని ఢిల్లీలో అట్టహాసంగా రెండు అధీకృత ఆపిల్ స్టోర్లను ఆరంభించారు. అవి ఇంతకాలం విదేశాల్లోనే కనిపించేవి. ఇప్పుడు వాటిని దేశంలోనే సందర్శించి కొనుగోలు చేయవచ్చు. ఆపిల్ స్టోర్ అంటే చాలా మందికి అభిమానం, అనిర్వచనీయ తృప్తిని కలిగించే స్థలమని చాలా కాలంగా చెప్పుకుంటుంటే మురిసిపోయే వారిప్పుడు ఏకంగా ఆ ప్రత్యక్ష అనుభూతిని పొందడానికి అవకాశమేర్పడింది. వాస్తవానికి ఈ స్టోర్లు చాలా రోజుల క్రితమే తెరచుకోవలసింది కానీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి.



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

అరచేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే ప్రపంచాన్ని చదివేయొచ్చు. సమస్తం కరతలామలకం అవుతుంది. ఇక ఆపిల్ ఐఫోన్ ఉంటే వేరే చెప్పాలా? అదో ఇప్పుడు ఆ ఆపిల్ ఫోన్ భారతీయులకు మరింత దగ్గరవుతోంది. తాజాగా ఆపిల్ సిఇఓ టిమ్‌కుక్ ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ప్రభుత్వ సహకారముంటే మరిన్ని పెట్టుబడులు భారత్‌లో పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఇప్పటికే పెద్దఎత్తున ఆపిల్ ఫోన్ తయారీకి గాను పెట్టుబడులు పెట్టి తమ యూనిట్లను విస్తరిస్తున్నారు. భారత పెట్టుబడిదారుల (టాటా)తో కలిసి సంయుక్తంగా భారత సెల్‌ఫోన్ పరిశ్రమ చిత్రపటాన్ని మార్చుతున్నారు. త్వరలో భారత్‌లోని తమ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల సంఖ్య రెండు లక్షలకు చేరుకుంటుందన్నారు. అలాగే ఎగుమతులు సైతం భారీగా పెరగనున్నాయన్నారు. తదనుగుణంగా తయారీ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు. ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌లను కూడా ఆయన కలిసి మరిన్ని విషయాలను చర్చించారు. వాటి సారాంశాన్ని ట్వీట్ ద్వారా పంచుకున్నారు. భారత్‌లో విస్తరించడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు అందులో పేర్కొన్నారు. టెక్నాలజీపై ప్రధాని మోడీకున్న దార్శనికత, సానుకూల దృక్పథం భారత భవిష్యత్‌కు ఎంతో మేలు చేస్తుందని కూడా తన ట్వీట్‌లో ఆయన తెలిపారు. డిజిటల్ మార్గంలో భారత్ ఎలా రూపాంతరం చెందిందో క్లుప్తంగా కుక్‌కు ప్రధాని మోడీ వివరించినట్టు తెలిసింది. ఈ పర్యటనలో కుక్ వాణిజ్య రాజధాని ముంబయిలో, రాజకీయ రాజధాని ఢిల్లీలో అట్టహాసంగా రెండు అధీకృత ఆపిల్ స్టోర్లను ఆరంభించారు. అవి ఇంతకాలం విదేశాల్లోనే కనిపించేవి. ఇప్పుడు వాటిని దేశంలోనే సందర్శించి కొనుగోలు చేయవచ్చు. ఆపిల్ స్టోర్ అంటే చాలా మందికి అభిమానం, అనిర్వచనీయ తృప్తిని కలిగించే స్థలమని చాలా కాలంగా చెప్పుకుంటుంటే మురిసిపోయే వారిప్పుడు ఏకంగా ఆ ప్రత్యక్ష అనుభూతిని పొందడానికి అవకాశమేర్పడింది. వాస్తవానికి ఈ స్టోర్లు చాలా రోజుల క్రితమే తెరచుకోవలసింది కానీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి. చివరికి కుక్ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ఇటీవల ప్రారంభోత్సవాలు జరుపుకున్నాయి. ఐఫోన్ ప్రియులకిది మధురానుభూతిని కలిగించింది. ఎక్కడ లేని ఉత్తేజాన్ని కలిగించింది. ఈ ఫోన్లలో కంప్యూటర్, ఐపాడ్, డిజిటల్ కెమెరా, సెల్‌ఫోన్ ఉండటం వల్ల ప్రత్యేకతను సంతరించుకొని వినియోగదారుల ఆదరణ అందుకుంటోంది. టచ్ స్క్రీన్ -ఇంటర్‌ఫేస్ కలిగి ఉండటం అదనపు ఆకర్షణ. అద్భుత సౌలభ్యం. వ్యాపార, వాణిజ్యవేత్తలేగాక సాధారణ వినియోగదారులకు సైతం అనుకూలంగా, ఫ్రెండ్లీగా ఉండటంతో ప్రపంచమంతా ఈ



బ్రాండ్‌పై బహువిధాలుగా మనసు పారేసుకుంటున్నారు. 2007 సంవత్సరంలో తొలి ఐఫోన్ ఆవిష్కరణ ఓ విప్లవం. ఈ దశాబ్దంన్నర కాలంలో అనేక విధాలుగా ఆధునికీకరణ, రూపాంతీకరణలో ఇది చరిత్ర సృష్టించిందంటే అతిశయోక్తి అవదు. వర్తమానంలో ఐఫోన్ అల్ట్రా అందరినీ ఆకర్షిస్తోంది. ఈ సందర్భంలో ఆపిల్ సంస్థ సహవ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్ గూర్చి కొంత చెప్పుకోవాలి. ఆయన 1955లో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జన్మించారు. 1970-80 నాటికి పయనీర్ ఆఫ్ పర్సనల్ కంప్యూటర్ అన్న గౌరవాన్ని దక్కించుకోవడమేగాక ప్రపంచ వ్యాప్త కంప్యూటర్ విప్లవానికి నాంది పలికారు. గొప్ప ఐటి ఆవిష్కర్తగా అందరి చేత మన్ననలందుకున్నారు. ఉత్తర భారతంలోని మార్మికవాది, నీమ్ కరోలీ బాబాపై ఆయనకు గురి ఏర్పడింది. అక్కడ మానసిక ప్రశాంతత పొంది గొప్ప సాంత్వనతో పునరుజ్జీవనం చెంది తిరిగి అమెరికా వెళ్లాడు. ఆ తరువాతనే ఆపిల్ ఆవిష్కరణ జరిగింది. ఆ విధంగా ఆపిల్ సంస్థ బీజంలో ఎదుగుదలలో భారత్ అందించిన స్ఫూర్తి, సత్తువ దాగి ఉందని ఇప్పటికీ చాలా మంది చెప్పుకుంటారు. ఇది నిర్వంద్వంగా భారత్ గర్వించదగ్గ అంశం. ఐటి రంగంలో ఆయన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ డిజైన్, అభివృద్ధి చేయడంలో భారతీయత తొంగి చూసింది. అంతర్గతంగా, ఆక్సిజన్‌లా పనిచేసింది. ఇది దాచేస్తే దాగని సత్యం. ఆ రకంగా అసంఖ్యాక భారతీయ టెకీలకు ఆయనంటే ఇష్టం. నేడు సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా ఐటి రంగం వేయి రేఖలుగా వికసించి దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. విచిత్రమేమిటంటే స్టీవ్‌జాబ్స్ డిజిటల్ విప్లవంతో ప్రపంచాన్ని కుదిపేస్తున్న సమయం, సందర్భాల్లో ఇక్కడ భారతదేశంలో వేయి ఆలోచనలు సంఘర్షించనీ అన్న చైనా నాయకుడు మావో మాటలకు ముగ్ధులైన నక్సలైట్లు మావోయిస్టులు సాయుధ విప్లవం పేర విధ్వంసాలకు తెరలేపడం ఇది ఎంత విడ్డూరం. ఈ రెండు విప్లవాల తీరుతెన్నులను తులనాత్మకంగా అధ్యయనం చేస్తే మానవాళిని ఏ విప్లవం గొప్పతీరాలకు, సముజ్వల భవిష్యత్ నిర్మాణంవైపు మళ్లిస్తుందో అర్థమవుతుంది. తాజాగా భారత్‌లో ఆపిల్ స్టోర్ ప్రారంభోత్సవ సమయంలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమ్ మాండివి వాహన శ్రేణిపై కాల్పులు జరిపారు. ఆయన త్రుటిలో తప్పించుకున్నారు. ఈ రకమైన హింస-విధ్వంసం దశాబ్దాలుగా కొనసాగిస్తున్నా వారు లక్ష్యం చేరుకునే అవకాశం కనిపిస్తోందా? లేదు. లేదుగాక లేదు. స్టీవ్‌జాబ్స్ లక్ష్యం నెరవేరింది. ఆయన అభిమానులు ఆ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లుతున్నారు. ఆయన స్వప్నం నెరవేరింది. అనేక ఆవిష్కరణలు చోటు చేసుకున్నాయి. చోటు చేసుకుంటున్నాయి. మావోలది రాజకీయరంగమైనా తదనుగుణమైన లక్ష్యం గమనం, గమ్యం చేరుకోవాలి తప్ప విధ్వంసం, విచ్ఛిన్నం, నరమేధం ఎవరికి శోభనివ్వదుకదా? సమాజంలో ఏ రంగంలో ఉన్నవారైనా మొత్తం మానవాళి మరింత సాధికారతతో సౌకర్యవంతంగా జీవించేందుకు తోడ్పడాలి. గొప్పగా వెలుగొందేందుకు పాటుపడాలి. అప్పుడే సార్థకత. తాజాగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సాంకేతిక విభాగం సభ్యుడు, ప్రముఖ మావోయిస్టు నాయకుడు దేవేందర్ రెడ్డితో పాటు మరొకరిని వరంగల్‌లో పోలీసులు అరెస్టు చేశారు. దండకారణ్యంలో వందల మంది జవాన్ల హత్యలవెనుక ఆయన హస్తముందని భావిస్తున్నారు. అతనిపై రివార్డు ఉంది. అతని భార్య జ్యోతి 1994 సంవత్సరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించింది. ఇదో ఇలాంటి సంఘటనలు, అరెస్టులు, లొంగుబాట్లు, వృద్ధాప్యంతో నిష్క్రియాపరత్వం చెందడం వల్ల ఆ పార్టీ, ఆ ఉద్యమ లక్ష్యం నెరవేరే అవకాశాలు లేశమాత్రమైనా కానరావడం లేదు. ఇటు ఐటి రంగం, సాంకేతిక విప్లవం, కృత్రిమ మేధ ఆధారంగా ఎవరు ఊహించని సరికొత్త మార్పు (విప్లవం)ను ప్రజల్లో తీసుకొస్తోంది. అందుకే 'ఆపిల్' అందరికి అందుబాటులోకి వస్తోందనడం కాదంటారా?. ●

# నూతన విద్యావిధానంలో మార్పులు అవసరం!

కె.విజయగౌరి

ఏ రాష్ట్రంలోనైనా జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే విద్యావ్యవస్థ లక్ష్యం. కాని దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం అమలుకు తీసుకొచ్చిన జాతీయనూతన విద్యావిధానం జాతి లక్ష్యాలకు, రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా నిర్ణయాలు ఈ కాలంలో చేస్తున్నది. ఎలా అంటే ఇప్పటికే క్లస్టరైజేషన్, డిజిటలైజేషన్, విలీన ప్రక్రియలు, వృత్తి విద్యాకోర్సులలో అమలు వలన ఎటువంటి దుష్పరిణామాలను చవి చూస్తున్నామో అనుభవాలు రుజువు చేస్తున్నాయి. ఇది ఒకభాగం అయితే రెండవది సిలబస్లో, పాఠ్యాంశాలలో కూడా మితిమీరిన జోక్యం పెరుగుతుంది. తాజాగా 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి 12వ తరగతి పాఠ్యపుస్తకాలలో చరిత్రకు సంబంధించిన చాప్టర్లను తొలగించారు. జాతీయ నూతన విద్యావిధానం అమలు సరిగ్గా కొవిడ్ విపత్తు సమయాన్ని చూసి, వ్యవస్థలన్ని పని చేయలేని విపత్కాల పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం అమలుకు పూనుకుంది. విద్యాసంస్థలు కోల్పోయిన పనిదినాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులపై భారం తగ్గించాలని 30శాతం సిలబస్‌ను తగ్గించాలని ఎన్‌సిఇఆర్‌టి కూడా సూచించింది. వేటిని తొలగించాలి? ఎవరి అభిప్రాయాలు తీసుకోవాలనే ప్రక్రియగాని, పారదర్శకతగాని లేదు. 2021లోని సిలబస్‌ను తగ్గించేటప్పుడు విద్యార్థులపై భారాన్ని తగ్గించే విధంగాలేదు. పాలకుల భావజాలవ్యాప్తికి అడ్డంకిగా ఉన్న పాఠ్యాంశాలను తొలగించారు. కొవిడ్ విపత్తును అవకాశంగా మలుచుకొని, వారి ఎజెండా అమలుకు పూనుకున్నది. ఎన్ఇపి ముసాయిదాలను విడుదల చేసినప్పుడు అమలు అయితే ఎటువంటి ప్రమాదాలు వస్తాయని ఊహించామో అవే అంశాలు నేడు విద్యారంగంలో అమలు జరిగిపోతున్నాయి. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, హక్కులు, పౌరసత్వం, ఉద్యమాలు, జాతీయవాదం, ప్రాంతీయ అవసరాలు, స్థానిక సంస్థలు,ప్రభుత్వాలు, ఆహారభద్రత,పర్యావరణం, పంచవర్షప్రణాళికలు, ఇతర దేశాలతో సంబంధాలు, అలీన విధానం, పర్యావరణం, సహజవనరులు, భిన్నత్వంలో ఏకత్వం లాంటి అంశాలకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించారు. ఇవన్నీ మనదేశ చరిత్ర, వారసత్వ సంపదకు సంబంధించిన అంశాలు. సామ్రాజ్యవాదం నుండి విముక్తి పొందిన భారతదేశం స్వావలంబన కోసం చేసిన అనేక ప్రయత్నాలు. పంచవర్షప్రణాళికల




రూపకల్పన, ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు వంటి లక్ష్యాలు ఈ పాఠ్యాంశాలలో ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు. రాజ్యాంగ లక్ష్యాల సాధన, దేశ చరిత్రను పూర్తిగా కనుమరుగు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ సమయంలో పాలకుల వైఫల్యాలకు సంబంధించిన ప్రపంచీకరణ విధానాలు, లింగవివక్ష, పెద్దనోట్ల రద్దు, జిఎస్టీ వంటివి అంశాలను తొలగించారు. మహాత్మాగాంధీకి సంబంధించిన పలు పాఠ్యాంశాలను ఎన్ఇపి అమలు నేపథ్యంలో ఎన్‌సిఇఆర్‌టి రూపొందించిన కొత్త పుస్తకాలలో తొలగించారు. హిందు, ముస్లిం ఐక్యత కోసం మహాత్మాగాంధీ చేసిన ప్రయత్నాలు వంటి పాఠ్యాంశాలు తొలగించారు. జాతీయోద్యమ కాలంలో లౌకిక విద్యకు, ప్రజాస్వామ్యంకోసం సార్వత్రిక విద్యకోసం డిమాండ్ పెరిగింది. కులమతాలకు అతీతంగా జాతిని ఐక్యంచేసే విద్యను కోరుకున్నారు. సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా సంఘసంస్కరణల ఉద్యమాలు ప్రారంభంఅయ్యాయి. ఈ ఉద్యమాలు సామాజిక మార్పులకు దారితీసాయి. ఈ క్రమంలో ప్రగతిశీల శక్తులు,సంఘాలు,వ్యక్తులు, సంస్కర్తలు, ఏకమై బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడిన మనదేశ చరిత్ర మన బాలలకు,పౌరులకు అవసరం లేదా?పాలకుల విధానాలకు అనుగుణంగా వారు ఎక్కువ కాలం అధికారంలో ఉండటానికి ప్రజలందరికీ ఒకే భావజాలం కల్పించే ప్రయత్నంలో భాగంగా ఎన్ఇపిలో వాటిని చొప్పించారు. విద్యచోదకశక్తి కనుక తొలుత విద్యారంగాన్ని ప్రభావితం చేసే అనేకచర్యలు చేపట్టారు. విభిన్న జాతులు, మతాలు, కులాలు,సంస్కృతులు గల ప్రజల ప్రయోజనాలను కాపాడే మన రాజ్యాంగానికి భిన్నంగా చర్యలుమొదలు పెట్టారు. ప్రధానంగా యూనివర్సిటీలలో మత సంస్థల జోక్యం పెరిగింది. ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్లను తొలగించారు. వారి స్థానంలో పెరిగింది. ఈ విధంగా చూస్తే ఏకపరీక్షా విధానం, ఏక సిలబస్ సిబిఎస్ఎఫ్ సిలబస్‌లో చరిత్ర వక్రీకరణలు, సెమిస్టర్ విధానం,నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్కులో మార్పులు వంటివి భారత విద్యారంగానికి ప్రమాదకరంగా, పెనుసవాళ్లుగా ప్రస్తుత పరిస్థితి ఉంది. మేధోపరమైన స్వేచ్ఛశాస్త్రీయ దృక్పథం, పెంపొందించడం ద్వారా ఈ సమాజంలో ఉన్న సామాజిక అసమానతలను తొలగించేటందుకు విద్యావ్యవస్థ దోహదపడాలి. తద్వారా రాజ్యాంగ విలువలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సాంస్కృతిక భాషా వైవిధ్యం సమానత్వాలను వ్యాపింపచేసే విధంగా మన విద్యావ్యవస్థ ఉండాలి. ఇటువంటి లక్ష్యాలు చేరుకోవడానికి దోహదపడే అంశాలు ఎన్ఇపిలో ఎక్కడా లేవు. కనుక ఎన్ఇపి వ్యతిరేక పోరాటంలో శక్తుల జోక్యం పెరగాలి. ●

# చికిత్స కంటే వ్యాధి నివారణ ముఖ్యం

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ఉద్దేశ్యం. ఐదువేల సంవత్సరాల క్రితం నుండి మలేరియా మానవజాతిని పట్టి పీడిస్తున్నదని తేలింది. క్రీస్తు పూర్వం 2700 మొదలుకొని చైనాలో చాలాసార్లు మలేరియా లాంటి జ్వరాలు వచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు 'మల అరియ' అనే ఇటాలియన్ పదాల నుండి పుట్టింది. మల అరియా అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడినేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యంలో వైద్యుడైన చార్లెస్ లూయీ ఆల్ఫోన్సె లావెరెన్ అలీరియాలో పనిచేస్తున్నప్పుడు ఎర్రరక్తకణాలలో ఈ పరాన్న జీవులను కనుగొన్నాడు. ఈ పరాన్న జీవులే మలేరియా కారకాలని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు. దీని వలన తరువాత కనుగొన్న ఇంకొన్ని విశేషాల వలన ఆయనకు 1907లో నోబెల్ బహుమతి లభించింది. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్ మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పరాన్న జీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినప్పుడు అవి మనుషులలో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్రరక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో యేటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారినపడి వారిలో 2.7మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్మోడియం అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధికారకం. ప్రోటోజోవాలు ఏకకణ జీవులు. వీటి నిర్మాణం బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువైన నిర్మాణ కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగచేసాయి. అందులో ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి. దోమ మను



షులను కరిచినప్పుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్రరక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్రరక్త కణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్న జీవులు విభజన చెంది చిట్లిపోతాయి. దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం,అసాధారణ రక్తస్రావం, దీర్ఘశ్వాస,రక్తలేమి చిహ్నాలు, స్పృహ కోల్పోవడం జరుగుతుంది. చలిజ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉండటం,ఆయాసం, మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వలన మెరుగైన చికిత్స అందించవచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కోపిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటి టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు. 1946 నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయింది. 1953లో ఏడు కోట్లపైగా ప్రజలు మలేరియా బారినపడ్డారు. 8లక్షల వరకు మరణాలు సంభవించాయి. అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారించారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గింసా ద్రావకం వేస్తారు. దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని కింద మలేరియా జీవులను చూడగలుగుతారు. మలేరియా బారినపడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే వ్యాధిసోకకుండా జాగ్రత్త వహించడం మేలు. దోమలు ఉండకుండా చూసుకోవాలి. ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా,పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతిరోస్‌మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడంవల్ల దోమలు రాకుండాఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం,ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం. తద్వారా రోగ నిరోధకవ్యవస్థ బలోపేతమై, రోగాలబారిన పడకుండా ఉంటాం. వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి. అధిక ప్రోటీన్లు ఉన్న పాలు,పెరుగు, మజ్జిగలను మలేరియా వ్యాధి ఉన్నవారు తీసుకోవాలి. కణజాలాన్ని అధికంగా కోల్పోవడంవలన ఆహార ప్రణాళికలో ప్రోటీన్లను చేర్చుకోవాలి. అధిక ప్రోటీన్,అధిక చెక్కెరలు ఉన్న ఆహార పదార్థాలు కణజాల నిర్మాణానికి దోహదపడతాయి. అధిక ప్రోటీన్లు ఉన్న పాలు, పెరుగు, మజ్జిగ, చేపలు, లస్సీ, చికెన్ సూప్, గుడ్లు మొదలైనవి తీసుకోవాలి. ఎలాక్ట్రోలైట్, నీటిని కోల్పోవడం మలేరియా వ్యాధి ఉన్నవారిలో సర్వసామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరినీళ్లు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్‌రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మజాతి పండ్ల విటమిన్ ఎ, విటమిన్‌సి, సమృద్ధిగా కలిగిన పదార్థాలతోపాటు బి-కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. ●

# మణిపూర్‌లో ముదురుతున్న సంక్షోభం

**గువాహతి, ఏప్రిల్ 24:** ఈశాన్యరాష్ట్రంమణిపూర్‌లోని బీరేన్‌సింగ్ ప్రభుత్వంలో అంతర్గతపోరు రోజురోజుకూ ముదురుతోంది. మరో బిజెపి ఎమ్మెల్యే కూడా ఇపుడు రాజీనామాచేసారు. మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే రఘుమణిసింగ్ మణిపూర్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీకి రాజీనామాచేసారు. ఆయన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కూడా. వ్యక్తిగత కారణాలతోపాటు ప్రజాప్రయోజనాలకోసం తాను రాజీనామాచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రికి రాసిన రాజీనామాలేఖలో తన రాజీనామాను ఆమోదించాలని విజ్ఞప్తిచేసారు. అంతేకాకుండా ఫేస్‌బుక్‌లో తన రాజీనామాలేఖను పోస్టుచేస్తూ బిజెపికి తన మద్దతు కొనసాగుతుందనే చెప్పారు. బిజెపి కుటుంబరాజకీయాలకు వ్యతిరేకమని, సంప్రదింపులతోనే నిర్ణయాలు తీసుకుంటుందని, అన్ని స్థాయిల్లోను ఇదే తీరుతో ఉందని, కేవలం ఇద్దరుముగ్గురితో షోరన్ ఉండదని ఆయన అన్నారు సబ్‌కాసాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ నినాదాలతోనే ప్రధానిమోడీజీ ఎలాంటి స్వలాభం, వివక్ష లేకుండా ప్రజల అభివృద్ధి, ప్రాంత ప్రగతికి కృషిచేస్తున్నారని ఆయన అన్నారు. మణిపూర్‌లోని ఉరిపోక్ అసెంబ్లీనియోజకవర్గంనుంచి ఎన్నికైన ఆయన ఇటీవలికాలంలో రాజీనామాలుసమర్పించిన నాలుగో బిజెపి ఎమ్మెల్యేగా నిలిచారు. అంతకుముందు తోక్చో రాధేశ్యాంసింగ్; కరమ్‌శ్యామ్, పి.బ్రోజెన్‌సింగ్‌లు తమతమ పదవులనుంచి రాజీనామాచేసి పోయారు. రాధేశ్యామ్ సిఎం సలహాదారుగా ఉన్నారు. టూరిజం మణిపూర్‌కార్పొరేషన్‌చైర్మన్‌గాకూడా ఉన్నారు. బ్రోజెన్ మణిపూర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. రాధేశ్యాం, శ్యామ్‌లు ఇద్దరూ కూడా మాజీ మంత్రులే. తమకు పదవులిచ్చినా



ఎలాంటి విధులు ఇవ్వలేదని, బాధ్యతలు అప్పగించలేదని వారు ఆక్రోశంతో ఉన్నారు. అయితే వ్యక్తిగత కారణాలు చూపుతూ రాజీనామాలు చేసారు. అసమ్మతితో ఉన్న కొందరు ఎమ్మెల్యేలు ఇప్పటికే ఢిల్లీకివెళ్లి తమ బిజెపి హైకమాండ్‌కు తమ సమస్యలు విన్నవించుకున్నారు. కొందరు హైకమాండ్ నాయకులను కలిసారు. పార్టీ ఇన్‌ఛార్జి సంబిట్‌పాత్రను కూడా కలుసుకున్నారు. బీరేన్ ప్రభుత్వం నడిపిస్తున్న తీరుపై వీరంతా అసమ్మతితో ఉన్నారు. నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామాచేసినా బిజెపిలో ఎలాంటి సంక్షోభం లేదని ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ చెప్పడం గమనార్హం



# సుప్రీంకోర్టును ఆశ్రయించిన భారత్ రెజ్లర్లు

## సమాఖ్య చీఫ్ లైంగికవేధింపులపై నిరవధిక ఆందోళన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారత్‌కు చెందిన ఉన్నతస్థాయి రెజ్లర్లు అందరూ కూడా సమాఖ్య చీఫ్‌పై కేసునమోదుచేయకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద ఆందోళనకు దిగారు. అంతేకాకుండా వారు తమకు న్యాయం జరగడంలేదని జోక్యంచేసుకుని ఎఫ్‌ఐఆర్‌నమోదుచేయించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించాలనినిర్ణయించారు. భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై తక్షణమే కేసునమోదుచేసి దర్యాప్తుజరిపించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. వినేష్‌ఫొగాట్ మరో ఆరుగురు రెజ్లర్లు తీవ్రస్థాయిలో తాము వేధింపులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాది నరేంద్రహూడా ఈ పిటిషన్‌ను దాఖలుచేయగా ఛీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతోకూడిన బెంచ్‌పైకి సోమవారం విచారణకు వచ్చింది. అయితే లిస్ట్ అయిన కేసుల్లో అత్యవసర విచారణకు రానందున ఛీఫ్‌జస్టిస్ మంగళవారం మరోసారి నమోదుచేయించుకోవాలనిసూచించారు. వినేష్ ఫొగట్, బజ్రంగ్ పూనియా, సాక్షి మాలిక్‌లు జనవరినుంచి కూడ ఆసమాఖ్య చీఫ్, కోచ్‌లు తమను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ నిరసనకు దిగారు. కేంద్ర క్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్ గతజనవరిలోనే ఇందుకు సంబంధించి ఐదుగురు సభ్యులున్న కమిటీని నియమించారు. బాక్సర్ మేరీకోమ్‌అధ్యక్షతన ఈ కమిటీని ఏర్పాటుచేసి ఆరోపణలపై విచారణచేయాలని ఆదేశించారు.

సమాఖ్య రోజువారి విధులనుసైతం పరిగణనలోనికి తీసుకోలేదని, సింగ్‌పై వచ్చిన ఆరోపణలపైనా పరిశీలన చేయలేదని చెపుతూ బాక్సర్లు మళ్లీ నిరవధిక ఆందోళనకు దిగారు. కమిటీ నివేదిక, ఢిల్లీపోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేయకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు.

# పూంఛ్ ఉగ్రదాడి కేసు - 40మందిని అదుపులోకి తీసుకున్న భద్రతా దళాలు

**పూంచ్, ఏప్రిల్ 24:** జమ్ముకాశ్మీర్‌లో సైనిక వాహనంపై డిటోనేటర్లతోజరిగిన దాడికిసంబంధించిన కేసులో సుమారు 40 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారందరినీ విచారణచేస్తున్నారు. పూంచ్ ఉగ్రదాడిలో పాల్గొన్నఉగ్రవాదుల ఆచూకీని గుర్తించేందుకు అటు పోలీసులు, ఇటు భద్రతాదళాలు, బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ముమ్మర గాలింపుచర్యలుచేపట్టారు. భాటా దురియన్ తోటా గాలి ఇరుగుపొరుగుప్రాంతాల్లో ఉగ్ర మూకల ఆచూకీని గుర్తించేందుకు అదనపు బలగాలను రంగంలోకి దించారు. నాలుగురోజులుగా ఈ దళాలు ముమ్మర గాలింపు చేస్తున్నాయి. సైనికవాహనంపై డిటోనేటర్లతో జరిపిన దాడిలో వాహనం దగ్ధం అయి అందులో ఉన్న ఐదుగురు సైనికులు దారుణంగా హత్యకు గురయ్యారు.



మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఉగ్రాదులు ఒక కల్వర్టు వద్ద మాటువేసి భీ:బర్ఖ గాలి పూంఛ్‌రోడ్డుపై నక్కి ఈ ట్రక్కుపై దాడికి పూనుకున్నట్లు తెలిపారు. ఆర్మీ జవాన్లను తీసుకువెళుతున్న ఈ ట్రక్కుపై అనుకోకుండా జరిగిన దాడినుంచి తేరుకునేలోపే వాహనం మంటల్లో ఆహుతి అయింది. ఒక వ్యక్తి ముందుకువచ్చిన ఆర్మీట్రక్కుపై దాడికి పాలుడుతుండగా ఆతని అనుయాయులు మరికొందరు చుట్టుముట్టి గ్రేనేడ్లు, బుల్లెట్లతో వర్షంకురిపించారని అఈందువల్లనే ఐదుగురు వీరమరణం పొందినట్లు జమ్ము ఉన్నతాధికారులు చెప్పారు. ఉగ్రవాదులు ఉక్కుతో రూపొందించిన బుల్లెట్లను వినియోగించారు. వీటిని ఎలాంటి సాయుధ తిరుగుబాటును తట్టుకునే వాహనంపైకి అయినా చీల్చుకుపోతుంది. ఆర్మీ వాహనంపై 50కిపైగా బుల్లెట్ మార్కులున్నాయని అధికారులు చెప్పారు. గాలింపుచర్యల్లో సహజంగానే ఉన్న కొన్ని గుహల్లాంటి స్థావరాలను గుర్తించారు. వీటిని గతంలో ఉగ్రవాదులే వినియోగించినట్లు నిర్ధారణకు వచ్చారు. అలాగే అధునాతన పేలుడు సామగ్రిని ఎక్కడయినా ఉంచారా అన్నదానిపై పోలీసులు కూడా దర్యాప్తును వేగవంతంచేసారు. ఆర్మీట్రక్కు పూంచ్‌లో పండ్లు, కూరగాయాలు ఇతర ఉత్పత్తులను భీంబర్‌గాలి స్థావరంనుంచి సాంగియోట్‌గ్రామానికి తీసుకువెళుతోంది. ఇఫ్తార్ కార్యక్రమాలకు ఈ వాహనం వెళుతున్నట్లు తేలింది. మృతిచెందిన సైనికులు రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్‌కు చెందినవారుగా గుర్తించారు. వీరిని ఉగ్రవాదుల ఏరివేత కార్యకలాపాలకు నియమించారు. ఈ సంఘటనతో భీంబర్‌గాలి పూంచ్‌రోడ్డును సాధారణ ట్రాఫిక్ మూసివేసారు. ఆదివారం మళ్లీ తిరిగి కార్యకలాపాలనుప్రారంభించారు. ఉత్తర కమాండర్ లెఫ్టినెంట్ ఘనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ దాడికి సంబంధించి పాల్గొన్న ఎవ్వరినీ ఉపేక్షించేదిలేదని చెప్పారు. ఎన్ఐఎ, ఎన్ఎస్‌జి ఇతర కీలక దర్యాప్తు సంస్థలు సైతం ఈ దాడి ప్రాంతాన్ని సందర్శించాయి. కిస్త్వార్ ప్రాంతంలో ఆదివారం వందలాదిమంది ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి సైనిక కుటుంబాలకు సానుభూతి, సంపూర్ణ మద్దతును తెలిపారు.

# సూడాన్ నుంచి ఆపరేషన్ కావేరి పేరిట నౌకల్లో భారతీయుల తరలింపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** సూడాన్ కల్లోలంలో చిక్కుకున్న భారతీయులను రప్పించేందుకు భారత్ విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ కావేరి షురూ అయింది. సుమారు 500 మంది భారతీయులు సూడాన్ ఓడరేవుకు చేరుకున్నారు. ఈ కార్యాచరణకు ఆపరేషన్‌కావేరి అని పేరుపెట్టారు. మరికొందరు ఓడరేవుకు చేరుకోగానే భారతీయ నౌకలు విమానాలు కూడా వారిని భారత్‌కు తరలించేందుకు సిద్ధం అవుతాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడించారు. అంతకుముందు ఫ్రాన్స్ సుమారు 388 మందిని ఖాళీచేయించింది. వీరంతా 28 దేశాలకు చెందినవారు వీరిలో కొందరు భారతీయులు కూడా ఉన్నారు. శనివారంకూడ ఆసౌదీ అరేబియా సుమారు 157 మందిని అక్కడినుంచి తరలించామని, వీరిలో 91 మంది సౌదీ జాతీయులు ఇతర దేశాలకు చెందిన పౌరులు కూడా ఉన్నట్లు వెల్లడించింది. సూడాన్ రాజధాని ఖర్టూమ్‌లో హింసాకాండ ప్రజ్వరిల్లడంతో భారతీయులభద్రతకు ముప్పు వాటిల్లుతోంది. ఆర్మీచీఫ్ అబ్దేల్ ఫత్తా అల్‌బుర్హాన్, ఆయన డిప్యూటీ రెబెల్ మహ్మద్ హందాన్ డాగ్లో లమధ్య ఆధిపత్యపోరులో పౌరులు నలిగిపోతున్నారు. 2021లో వీరిద్దరూ కలిసి తిరుగుబాటుతో అధికారి కైవసంచేసుకున్నారు. ఆ తర్వాత అధికారం కోసం ఆధిపత్యపోరులో హింసాకాండను రెచ్చగొట్టారు.

# మధ్యప్రదేశ్‌లో వివిధ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ వర్చువల్ ప్రారంభోత్సవాలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మధ్యప్రదేశ్‌లోని రేవాజిల్లాలో మూడు రైళ్లనుప్రారంభించారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇగ్రామ్‌స్వరాజ్, జిఇఎం పోర్టళ్లనుప్రార:బించారు. ప్రభుత్వపరిదిలో ఈమార్కెట్‌ప్లేస్‌ను ఏర్పాటుచేసేందుకు పంచాయతీలు తమ వస్తుసేవల మార్కెటింగ్‌ను నిర్వహించేందుకు జిఇఎం పోర్టల్‌పనిచేస్తుంది. ఇగ్రామస్వరాజ్‌పోర్టల్‌లో పంచాయతీల మొత్తం అభివృద్ధి, ప్రగతిని వివరిస్తారు. వర్చువల్‌గా ప్రధానిమోడీ ఈ రైళ్లనుప్రారంబించారు. అలాగే 4.11 లక్షలమంది లబ్దిదారులకోసం నిర్మించిన ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద లబ్దిదారుల గృహప్రవేశకార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. జల్‌జీవన్‌మిషన్‌కింద 7853 ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులవల్ల 4036 గ్రామాల్లో 9.48 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని తేలింది. అలాగే 35 లక్షల స్వమిత్వ పత్రాలను కూడా గ్రామీణ ప్రాంత లబ్దిదారులకు అందించారు. ఈ కార్డులను అందించడంద్వారా 1.25 కోట్ల ఆస్తుల కార్డులు స్వమిత్వ యోజన కింద దేశంలో పంపిణీచేసినట్లు తేలింది. ప్రభుత్వ స్కీంల అమలు విధానాన్ని ప్రజల భాగస్వామ్యంతోనే సఫలీకృతం అవుతాయన్న విధానానికి మధ్యప్రదేశ్ నాందిపలికిందని వర్చువల్ ప్రసంగంలో తెలిపారు. అలాగే 2300 కోట్ల విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు కూడా ఆయన శంకుస్థాపనచేసారు. రైల్వేట్రాక్ డబ్లింగ్, గేజ్‌మార్పిడి, విద్యుదీకరణ ప్రాజెక్టులు నూరుశాతం మధ్యప్రదేశ్ రైల్వే నెట్‌వర్క్‌ను ఆదునీకరించే ప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. అలాగే గ్వాలియర్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు కూడా శంకుస్థాపనచేసారు. రేవా ఇట్వారి, చింద్వారా నేయినీపూర్, చింద్వారా రైళ్లకు ఆయన జెండా ఊపిప్రారంభించారు.

# అమృత్‌పాల్‌సింగ్ అరెస్ట్‌లో భింద్రన్‌వాలే మేనల్లుడే మధ్యవర్తి

**చండీగఢ్, ఏప్రిల్ 24:** ఖలిస్థానీ వేర్పాటువాద నేత,'వారిస్ పంజాబ్ దే' చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ అరెస్టులో జర్నైల్‌సింగ్ భింద్రన్‌వాలే మేనల్లుడు జస్బీర్‌సింగ్‌రోడె కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. రోడె గ్రామంలో లొంగిపోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టగానే జస్బీర్‌సింగ్‌కు ఆ విషయాన్ని అమృత్‌పాల్ ముందే చెప్పాడు. దాంతో, శనివారం రాత్రి గురుద్వారాకు చేరుకోవాలని జస్బీర్‌సింగ్ సూచించినట్లు సమాచారం. ఆ తర్వాత అమృత్‌పాల్ లొంగిపోవడానికి నిర్ణయించిన విషయాన్ని జస్బీర్‌సింగ్ పోలీసులకు తెలియజేశారు. అమృత్‌పాల్ తన అనుచరుల సమక్షంలో లొంగిపోవాలని యోచించాడు. అయితే, అలా చేయడం వల్ల మరోసారి అలజడి చెలరేగుతుందని భావించి పోలీసులు అందుకు సమ్మతించలేదని తెలుస్తోంది. దాంతో, అమృత్‌పాల్‌ను సాదాసీదాగానే అరెస్ట్ చేయడానికి ముందే ఒప్పించినట్లు భావిస్తున్నారు. అయితే, అమృత్‌పాల్ అరెస్ట్ వెనుక తన పాత్ర లేదని జస్బీర్‌సింగ్ చెబుతున్నారు. తాను వివాదాస్పదం కాకూడదనే జస్బీర్‌సింగ్ తన పాత్ర గురించి రహస్యంగా ఉంచాలని భావిస్తున్నట్లు అర్థమవుతోంది. పంజాబ్‌లోని మోగా జిల్లా రోడె

**పోలీసులకు సమాచార మిచ్చింది అతడే!!**

గ్రామంలోని గురుద్వారా వద్ద అమృత్‌పాల్‌సింగ్‌ను పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తన అరెస్ట్‌కు ముందు శనివారం రాత్రే అమృత్‌పాల్ గురుద్వారాకు చేరుకొని పోలీసులకు స్వయంగా ఫోన్ చేసి సమాచార మిచ్చినట్లు జస్బీర్‌సింగ్ చెబుతున్నారు. దాంతోపాటు తన వెంట తెచ్చుకున్న కిట్‌లోని దుస్తులు మార్చుకొని ప్రార్థన నిర్వహించాడని తెలిపారు. అనంతరం గురుద్వారా నుంచి బయటకు రాగానే అమృత్‌పాల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని జస్బీర్‌సింగ్ పేర్కొన్నారు. పపల్‌ప్రీత్‌సింగ్ అరెస్ట్ అనంతరం లొంగుబాటు నిర్ణయం తనకు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి పర్యవేక్షించే ముఖ్య అనుచరుడైన పపల్‌ప్రీత్‌సింగ్ పోలీసులకు చిక్కడం తనకు తగిలిన పెద్ద ఎదురుదెబ్బగా అమృత్‌పాల్ భావించినట్లు తెలుస్తోంది. అమృత్‌పాల్ తప్పించుకోవడానికి అవసరమైన షెల్టర్, ఆహారం, నిధులను పపల్‌ప్రీతే సమకూర్చాడు. దాంతోపాటు తనకు ఎదురవుతున్న సమస్యల నుంచి బయటపడేందుకు ఎప్పటి కపుడు తగిన సూచనలు చెబుతూ



జాగ్రత్తలు తీసుకో వడంలో పపల్‌ప్రీతే కీలకంగా వ్యవహరించాడు. మరోవైపు అకాల్‌తక్త్, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ కూడా అమృత్‌పాల్ వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశాయి. దాంతో, అమృత్‌పాల్‌ను అంతగా పట్టించుకోకుండా దూరం పాటించాయి.

అకాల్‌తక్త్ చీఫ్ జ్ఞాని హర్‌ప్రీత్‌సింగ్ కూడా అమృత్‌పాల్ లొంగిపోవాలని సూచించారు. సర్బత్‌ఖల్సా నిర్వహించాలనే డిమాండ్‌ను తిరస్కరించారు. సిక్కులను ఐక్యం చేయడం కోసం ఏదైనా కీలక నిర్ణయం తీసుకునే సందర్భంలో సర్బత్‌ఖల్సా పేరుతో సమావేశమవడం ఆనవాయితీగా వస్తోందన్నది గమనార్హం.

# యుపి ఎన్‌కౌంటర్లపై స్వతంత్ర విచారణజరిపించాలి

## 28వ తేదీ విచారణచేస్తామన్న సుప్రీం బెంచ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** గ్యాంగ్‌స్టర్ రాజకీయ వేత్త ఆతిక్ అహ్మద్, ఆతని సోదరుడు అష్రాఫ్‌ల హత్యపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని సుప్రీంకోర్టులో దాఖలయిన పిటిషన్‌పై ఈనెల 28వ తేదీ విచారణకు వస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఆతిక్ సోదరులను పోలీసు బందోబస్తు మధ్యలోనే హత్యచేసిన సంగతి తెలిసిందే. ముగ్గురు వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో అక్కడకు చేరుకుని పాయింట్ బ్లాంక్‌రేంజిలో కాల్పులు జరిపిన హత్యచేసారు. న్యాయవాది విశాల్ తివారి ఈ హత్యతోపాటు ఉత్తరప్రదేశ్‌లో జరిగిన 183 ఎన్‌కౌంటర్లపైనా స్వతంత్ర విచారణజరిపించాలనికోరుతూ పిటిషన్ దాఖలుచేసారు. సోమవారం ఈపిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలని చీఫ్‌ఘస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ పిఎస్‌నరసింహాలు ఉన్న బెంచ్‌పైకి విచారణకు రావాల్సి ఉండగా కేసు లిస్టింగ్ జరగలేదని తేలింది. ఐదుగురు న్యాయమూర్తులు అందుబాటులో లేరని, కొన్ని కేసులు తేదీలు ఇచ్చినా వాటిని లిస్టింగ్ జరగలేదని, ఈనెల 28వ తేదీకి



జాబితాచేస్తామని చీఫ్‌జస్టిస్ చెప్పారు. కొవిడ్ కారణంగా కొందరు న్యాయమూర్తులు రాలేకపోయారని, మరికొందరు ఇతరత్రా కారణాలతో రాకపోవడంవల్లకేసులు కొన్ని విచారణకు రాలేదన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరేళ్లపాలనలో ఇప్పటివరకూ 183 మంది నేరస్తులు ఎన్‌కౌంటర్లలో చనిపోయారని పోలీసులే స్వయంగా ప్రకటించారు. వారిలో అహ్మద్ కొడుకు అసద్ ఆతని అనుయాయుడు కూడా ఉన్నారు. దీనితో న్యాయవాది తివారి స్వతంత్ర దర్యాప్తునిర్వహించేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలనికోరారు. ఆతిఖ్, అష్రాఫ్‌లతోపాటు 183 ఎన్‌కౌంటర్లపైనా విచారణజరిపించాలని పిటిషన్ దాఖలుచేసారు. ఇలాంటిపోలీసు చర్యలవల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతుందని తివారి వాదించారు. ఈ ఎన్‌కౌంటర్లు చట్టాలను అతిక్రమించి చేయడమేనని వాటిపై స్వతంత్ర దర్యాప్తు కమిటీ విచారణచేయాలనికోరారు.

# లలిత్‌మోడీపై ధిక్కార అభియోగాలు ఉపసంహారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** ఐపిఎల్ మాజీ కమిషనర్ లలిత్‌మోడీపై నమోదయిన కోర్టుధిక్కరణ అభియోగాల విచారణను సుప్రీం కోర్టు ఉపసంహరి ంచుకుంది. లలిత్‌మోడీ బేషరతుగా లిఃత పూర్వకంగా క్షమాపణలు చెప్పడంతో ధిక్కరణ విచారనను విరమించింది. న్యాయవ్యవస్థపై ఆయన సోషల్‌మీడియాలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో సుప్రీం తీవ్రంగా పరిగణిం చింది. బెంచ్‌పై న్యాయమూర్తులు ఎంఆర్‌షా, సిటి రవికుమార్‌లు మోడీ దాఖలుచేసిన అఫిడవిట్‌ను పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి అసందర్భ వ్యాఖ్యలు ఎప్పుడూ చేయనని హామీ ఇస్తూ బేషరతుగా క్షమాపణలు చెప్పడంతో కేసును ఉపసంహారించుకున్నట్లు ప్రకటించారు. ఈ బేషరతుగా చెప్పినక్ష మాపణలను తాము ఆమోదిస్తున్నట్లు తెలిపారు.



# తమిళనాడులో రెండుసంస్థలపై ఇ డి, ఐటి శాఖ దాడులు

## కర్ణాటకలోనూ ఐటి సోదాలు





**చెన్నై, ఏప్రిల్ 24:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న చెరట్టినాడ్‌గ్రూప్ సంస్థలపై దాడులునిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిదిలోనే ఈ దాడులునిర్వహించినట్లు తేలింది. చెన్నై, ట్రిచి మరికొన్ని ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులుచేసింది. వందేళ్ల నుంచి వ్యాపార లావాదేవీలునిర్వహిస్తున్న ఈ గ్రూపులో సిమెంట్; ఉత్పత్తిరంగం, రవాణా, నిర్మాణరంగం వంటి విభాగాలు ఉన్నాయి. ఆదాయపు పన్నుశాఖ అధికారులు 2020 డిసెంబరులోనే తనిఖీలునిర్వహించారు. 700 కోట్ల మేర పన్ను ఎగవేతకు పాల్పడినట్లు నిర్ధారించింది. సిబిడిటి అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఐటి శాఖలో ఇందుకు సంబంధించి లెక్కలు తేలని 23 కోట్ల నగదును తమ సోదాల్లో స్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే సోమవారం కూడా ఆదాయపు పన్ను అధికారులు సుమారు 50 కేంద్రాల్లో సోదాలునిర్వహించారు. జిస్క్వేర్ రియాల్టర్స్ సంస్థకు చెందిన కార్యాలయాలు ఇతర అనుబంధ విభాగాల్లో ఈ సోదాలు జరిగాయి. తమిళనాడు, కర్ణాటక రెండు రాష్ట్రాల్లోకూడా ఈ సోదాలుకొనసాగించారు. అలాగే ఆదాయపు పన్ను అధికారులు కర్ణాటక మాజీ మంత్రి గంగాధర గౌడ, ఆతనికుమారుడు రంజన్ జి గౌడ ఇళ్లు కార్యాలయాలపై దాడులునిర్వహించారు. కాంగ్రెస్ యూనిట్ బెల్తంగాడి యూనిట్‌కు చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో జరుగుతున్న ప్రచార హోరులో ఇపుడు అభ్యర్థులు ఇళ్లు కార్యాలయాలపై ఐటి దాడులు సోదాలుపెరిగాయి. బెలతంగాడి, ఇండబెట్టు గ్రామాల్లో కూడా ఐటి అధికారులు సోదాలునిర్వహించారు. అలాగే ప్రసన్న ఎడ్యుకేషన్‌ట్రస్టులో కూడా ఐటిశాఖ సోదాలు కొనసాగాయి. ఈ ట్రస్టుద్వారానే మంత్రి ఆయన కుమారుడు పలు విద్యాసంస్థలనునిర్వహిస్తున్నారు.

# ప్రపంచదేశాల్లో 68.65 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

**68.60 లక్షలకు చేరుకున్న మరణాలు**

**జెనీవా, ఏప్రిల్ 24:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా వేరియంట్లు ఒమిక్రాన్ ఉపవేరియంట్లు పలురకాలుగా వెల్లువెత్తుతుండటంతో వ్యాక్సిన్ అందని దేశాల్లో మరింత ఆందోళన పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.65 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.60 లక్షలమంది చనిపోయారు. మరో 39,459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.86 కోట్లమందికి కరోనాసోకి 20.49 లక్షలమంది చనిపోయారు. మరో 6431 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.44కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.13 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా సోకి వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6649 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.42 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.63 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 15.43 లక్షలమందిచనిపోయారు. మరో 15,587 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,155 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా రో 7,15,117 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,705 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదయితే వారిలో 4,75,345 మందిపరిస్థితి ఆందోళనగా ఉందని నివేదికలు చెపుతున్నాయి. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం బాధితులు 1.41 కోట్లకుపైగా ఉన్నారు. వారిలో ఇప్పటివరకూ 27,119 మందిచనిపూఒయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,58,015 మందిపరిస్థితి విషమించిందని ఆ దేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# న్యూజిలాండ్‌ను వణికించిన పెను భూకంపం




**అక్లాండ్, ఏప్రిల్ 24:** మరో పెను భూకంపం సంభవించి న్యూజిలాండ్‌ను వణికించింది. రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 7.3గా రికార్డయింది. న్యూజిలాండ్ ఈశాన్య ప్రాంతంలోని కెర్మాడెన్ ఐలండ్‌ను భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే తెలిపింది. కెర్మాడెక్‌కు ఈశాన్య దిశగా 10 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత అటు ఆస్ట్రేలియాలోనూ కనిపించింది. ఆస్ట్రేలియా ఈశాన్యంలో తీర ప్రాంతాల్లో అలలు పోటెత్తాయి. తక్షణమే తీర ప్రాంతాలను ఖాళీ చేయాలంటూ అధికారులు ఆదేశాలు జారీచేశారు. కెర్మాడెన్ ఐలండ్‌లో భూకంపం సంభవించిన వెంటనే న్యూజిలాండ్ నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ రంగంలోకి దిగింది. తీర ప్రాంతాలను ఖాళీ చేయిస్తోంది. న్యూజిలాండ్ తీర ప్రాంత నగరం అక్లాండ్‌కు 500 కిలోమీటర్ల దూరంలో ఉంటుందీ కెర్మాడెక్ ఐలాండ్, భారత కాల మానం ప్రకారం, సోమవారం తెల్లవారు జామున 6.11నిమిషాలకు భూకంపం సంభవించింది. కెర్మాడెక్ ఐలండ్‌ను భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యునైటెడ్ జియాలాజికల్ సర్వే తెలిపింది. భూకంపం సంభవించిన కొద్దిసేపటికే న్యూజిలాండ్ తీరంలో అలలు పోటెత్తాయి. ద్వీపం కావడం వల్ల సునామీ ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. సముద్ర తీరం నుంచి రెండు కిలోమీరట్ల దూరం వరకు ఉండే ప్రాంతాల్లో ఎమర్జెన్సీని విధించింది న్యూజిలాండ్ ప్రభుత్వం. ప్రజలు స్వచ్ఛందంగా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలంటూ నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ సూచించింది. ప్రధాన భూకంపం తర్వాత కూడా దాని తీవ్రత కొనసాగింది.

# గాల్లో విమానానికి మంటలు వెంటనే అత్యవసర ల్యాండింగ్

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** అమెరికాలో ప్రయాణికుల విమానానికి భారీ ప్రమాదం తప్పింది. అప్పుడే గాల్లోకి లేచిన విమానాన్ని పక్షి ఢీకొనడంతో ఇంజిన్‌లో మంటలు వ్యాపించాయి. అమెరికా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం ఈ ప్రమాదానికి గురైంది. ఆదివారం అమెరికాకు చెందిన బోయింగ్ విమానం ఒహాయోలోని విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయింది. కొద్దిసేపటికే పక్షి ఢీకొంది. దాంతో ఇంజిన్ నుంచి మంటలు రావడం ప్రారంభమయ్యాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని వెనక్కి తిప్పారు. ఒహాయోలోనే అత్యవసర ల్యాండింగ్ చేయడంతో భారీ ప్రమాదం తప్పిందని, ఏ ఒక్కరూ గాయలపాలు కాలేదని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుగుతున్నట్లు పేర్కొంది. కాగా దీనికి సంబంధించిన విడియో నెట్టింట్లో షేర్ కాగా, ప్రస్తుతమిది వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా, ఈ ప్రమాదంపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రధాని మోడీకి పాకిస్థాన్‌నేత ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారతప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టిన తొమ్మిదేళ్లకాలంలో నరేంద్రమోడీ చరిష్మా ప్రపంచ వ్యాప్తంగాపెరిగింది. వివిధ దశల్లో భారత్‌ను ఆయన నడిపించిన తీరు అనేక దేశాధినేతలనేకాదు ఆయా దేశాలప్రజలనుకూడా ఆకట్టుకుంది. పొరుగున ఉన్న దేశాలప్రజలుసైతం మోడీకి జైకొడుతుండటం ఇటీవల కాలంగా తరచుగాచూస్తున్నాం. తాజాగా ఆస్ట్రేలియాలోని పాకిస్థానీలు కూడా భారత ప్రధాని నరేంద్రమోడీని కొనియాడారు. ఇండియన్ మైనార్టీస్ ఫౌండేషన్, నామ్ ధారి సిక్ సొసైటీ సహకారంతో ఎన్ఐడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెల్‌బోర్న్‌లోని బంజిల్ ప్యాలెస్‌లో నిన్న విశ్వ సద్భావన కార్యక్రమం నిర్వహించారు. ముస్లింలు, క్రైస్తవులు ఇతర మతస్తులు ఎక్కువ సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమంలో మతనాయకులు,మేధావులు, పండితులు, మతగురువులు, పరిశోధకులు కూడా పాల్గొన్నారు. పాకిస్థాన్ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ప్రతినిధి డక్టార్ తారిఖ్ భట్ మాట్లాడుతూ ప్రధాని మోడీని కొనియాడారు. అన్నివర్గాలను సమానంగా చూసే సత్తా ఉన్న నేత మోడీ అన్నారు. తనకు అనేకమంది భారతీయ స్నేహితులు ఉన్నారని, ఇపుడు వారంతా ఐక్యంగా అనేక కార్యక్రమాలుచేపడుతుండటం చూస్తున్నానని తారిఖ్ భట్ వెల్లడించారు. వారి కార్యక్రమాల్లో తాము కూడా చేయికలిపామని, గతంకంటే ఇపుడు భారత్ పాకిస్థాన్‌ముస్లింలమధ్య సంబంధాలు మరింతపెరిగాయన్నారు. ఇపుడు విభేదాలకంటే సారూప్యతలకు పెద్దపీట వేసేందుకు ఎక్కువప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. సద్భావన కార్యక్రమం ఎంతో గొప్పదని, హిందువులు, ముస్లింలు ఏకతాటిపైకి వచ్చేందుకు ఎంతగానో సహకరిస్తుందని డాక్టర్ తారిఖ్‌భట్ అన్నాడు. అన్ని మతాలవారు ఒకరికొకరం అనుకునేలా పరస్పరం కలుసుకునేలా ప్రోత్సహించడం ప్రధానిమోడీ సరైన విధంగా తన కార్యాచరణ ముందుకు తీసుకెళుతున్నట్లు తారిఖ్ అన్నారు. శాంతి సామరస్యం పెంపొందించేందుకు మోడీ చర్యలు ఎంతగానో దోహదంచేసాయని ప్రధానిమోడీ ఎంతో చరిష్మా ఉన్న నాయకుడని, ఏమంతం వారైనా సరే ఆయన అడుగుజాడల్లో నడిచేందుకుప్రయత్నిస్తుండం నిజంగా మంచి పరిణామంగా తారిఖ్‌భట్ పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6,896, మృతులు 8

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,98,893

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6896 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48, 98,893కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43, 01,865 మంది కోలుకోగా 65,683మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,345 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,61,894కి చేరగా,80,07,335మంది వరకు కోలుకున్నారు.1,48,504మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,84,691కి చేరింది.అందులో 67,95,961మంది కోలుకున్నారు.71,757మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,84,679కి చేరింది.అందులో 40,42,007 మంది కోలుకున్నారు. 40,342 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,05,893కి చేరింది. అందులో 35,64,159మంది కోలుకున్నారు. 38,063 మంది మరణించారు.

# చరిత్ర సృష్టించడం కెసిఆర్‌కు కొత్తేమీ కాదు

- అదానీ ఆదాయాన్ని మోడీ పెంచుతుంటే సిఎం రైతుల ఆదాయాన్ని పెంచుతున్నారు
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి/చిన్నకోడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** అసాధ్యాన్ని.. సుసాధ్యం చేసినప్పుడే చరిత్ర అంటారని.. సిఎం కెసిఆర్ ఎన్నో చరిత్రలు సృష్టించారని.. అయనకు చరిత్రలు సృష్టించడం కొత్తేమి కాదని, బిఆర్ఎస్ ఏర్పాటు చేసి మరో చరిత్ర సృష్టించ బోతున్నారని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని పెద్దకోడూరు శివారులో రంగానాయకసాగర్ సమీపంలో మెట్టుబండల వద్ద మంళవారం ఏర్పాటు చేసిన సిద్దిపేట నియోజకవర్గ ప్లీనరీ, చిన్నకోడూరు మండల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో అయన పాల్గొని మాట్లాడారు. సిఎం కెసిఆర్ రైతు నాగలితో అకు పచ్చని చరిత్ర రాసిందని.. అదే కాళేశ్వరం ప్రాజెక్టుతోనే సాధ్యమైందన్నారు. సిఎం కెసిఆర్ 14 యేండ్లు కష్టపడి ఢిల్లీని కదిలించి తెలంగాణ సాధించారని అయన కృషితో నేడు తెలంగాణలో పచ్చని పొలాలు కనబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి ఎన్ని కుట్రలు చేసిన బిఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయ మన్నారు. సిఎం కెసిఆర్ రానే రాదన్న తెలంగాణ తెచ్చారు..కానే కాదన్న కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి చూపించారని పేర్కొన్నారు. సిఎం కెసిఆర్ చలువతో నాడు ఉద్యమంలో నేడు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామన్నారు. ఒక నాడు మనుషులకే కాదు మూగ జీవాలకు సైతం గ్రాసం లేని పరిస్థితి అని..నేడు మన రాష్ట్రానికే కాదు దేశంలోని 10 రాష్ట్రాలకు అన్నం పెట్టే ధాన్యగారంగా మారిందన్నారు. తెలంగాణ అభివృద్ధి దేశానికే దిక్సూచిలా మారిందన్నారు. బిజెపి నాయకులు ఢిల్లీలో అవార్డులు ఇస్తారు తెలంగాణ పథకాలను నకలు కొడుతారు గల్లీలో మాత్రం తిడుతారని మండిపడ్డారు. ప్రధాని మోడీ మన్ కీ బాత్‌లో తియ్యటి మాటలు చెబుతారు కానీ అందులో ఏమి ఉండదని..మన్ కీ బాత్ కాదు కిసాన్ బాత్ కావాలన్నారు. రైతుల కోసం ఏదైనా మంచి పని చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదానీ ఆదాయాన్ని పెంచుతుంటే సిఎం కెసిఆర్ రైతుల ఆదాయాన్ని పెంచుతున్నారని తెలిపారు. అదానీ ఆదాయాన్ని పెంచే బిజెపి కావాలా..రైతుల ఆదాయాన్ని పెంచే బిఆర్ఎస్ కావాలో చర్చ పెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. కెసిఆర్ ఎవరికి అదరరుడు.. బెదరడని, తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుబట్టే నాయకుడన్నారు. నిజాలను ఎప్పుడు నిజంగానే ప్రచారం చేయాలని లేదంటే అబద్ధాలు రాజ్యం ఎలుతాయని దీంతో తీరని నష్టం జరుగుతుందని అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణపై కెసిఆర్ ప్రేమ ఉంటుంది తప్ప మోడీ, రాహుల్‌కు ఉందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అమలు చేసే పథకం అందని ఇళ్లు లేదన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ తదితరులు మాట్లాడారు. కార్య క్రమంలో సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, చిన్న, సాయిరాం, ఉమేష్‌చంద్ర, మోహన్‌లాల్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


ప్లీనరి, ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు


కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీదేవి, దేవిప్రసాద్, కళా విఎస్.జనార్దనమూర్తి తదితరులు

## భారతీయ జగద్గురువు ఆదిశంకరాచార్య

### అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** భారతీయ సనాతన ధర్మసారధి ఆది శంకరాచార్య అని, ఆయన వేద భాష్యాలు పరమ ప్రామాణీకమని అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శతాబ్ధి పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా తత్వవేత్త జగద్గురువు ఆది శంకరాచార్య జయంతి కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాలినడక పర్యటించి శంకరాష్టకం, కనకధారస్తోత్రం వంటి పలు దేవతల ప్రార్ధనా శ్లోకాలను తన 12 యేళ్ల వయస్సులోనే అందించిన ఆది గురువు అని ఆమె వివరించారు. తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ గుండవరపు దేవీప్రసాద్ మాట్లాడుతూ సర్వజీవులలోనూ ఆత్మ ఒక్కటే అని భేదాలు లేవన్న ఆదిశంకరుని మార్గం అనుసరణీయమని అన్నారు. కళా విఎస్.జనార్దనమూర్తి మాట్లాడుతూ ఆదిశంకరాచార్య దేశంలో నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలు సనాతన ధర్మపరిరక్షణకు స్థాపించారని, ఆ పిఠంలో ఒక్కటైన శృంగేరి పీఠాధిపతి నియంత్రణలో ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయానికి తాను ధర్మాధి కారిగా కావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ, కుప్ప శర్మ తదితరులు పాల్గొన్నారు.


మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

## ఉద్యోగ హక్కు చట్టంచేసి రాజ్యాంగ బద్ధం చేయాలి: ప్రొ. హరగోపాల్

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న తరుణంలో ఉద్యోగ హక్కు చట్టం చేసి దాన్ని రాజ్యాంగ బద్ధం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశం స్థాయికి భారతదేశం అందుకోబోతున్నది ఎంత నిజమో ప్రపంచంలో అత్యధిక నిరుద్యోగులున్న దేశం అనేది కూడా అంతే నిజమని అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఉద్యోగ హక్కు చట్టం చేసి రాజ్యాంగ బద్దం చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం వేదిక ఉమ్మడి రాష్ట్రాల జిల్లా కన్వీనర్ రాఘవాచారి అధ్యక్షతన జరిగింది.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యల నివారణకు ప్రభుత్వాలు, విధానకర్తలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత యుపిఏ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను గాలికి వదిలేసిందని, అయితే మేము అధికారంలోకి వస్తే దేశంలో సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని ప్రకటించిన ఎన్‌డిఏ పాలకులు పట్టించుకోవడం మానివేశారని విమర్శించారు. తనకు తాను ఉద్యమ పార్టీకిగా ప్రకటించుకున్న బిఆర్ఎస్ పార్టీ కూడా ఇంటికో ఉద్యోగం అని ప్రకటించి యువతరానికి ఎన్నో ఆశలు కల్పించిందని,అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిందని అన్నారు. దేశంలో ప్రస్తుతం అమలవుతునన విధానాలు ఉద్యోగ కల్పనకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా సరళీకరణ ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల వల్ల కార్పొరేట్ శక్తులకు బలవుతున్నారనే విషయాన్ని ఆలోచించడం లేదన్నారు. తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ సహజ హక్కును, రాజ్యాంగ గ్యారెంటీ చేసిన హక్కులను సైతం దెబ్బతీస్తు మనుషులకు కేవలం బాధ్యతలే ఉంటాయనే విధంగా పాలకపక్షాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

యువత అంఎ పనిగంటలు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటివి ఆలోచించకుండా ప్రైవేట్ రంగానికి రెక్కలు ముక్కలు చేసుకునే దృష్టికి వచ్చారని అన్నారు. ప్రైవేట్ రంగంవైపు మొగ్గుచూపుతున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌విధానాలనుముందుకు తీసుకువచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో మానవహక్కులవేదిక కోఆర్డినేటర్ ఎస్.జీవన్‌కుమార్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నేత శ్రీనివాస్, ప్రొఫెసర్ పద్మజాషా, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కేఎంపిఎస్ రాష్ట్ర నేత బండారి లక్ష్మయ్య, ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి, ఐఎఫ్‌టియు నేత ఎస్ఎల్.పద్మ, కెఎస్.ప్రదీప్, వేదిక నేతలు టిబి.స్వామి, తిమ్మప్ప, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.


కాంట్రాక్ట్ లెక్చరర్ల నేతలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## అతిథి అధ్యాపకుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి అతిథి అధ్యాపకుల వినతి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆరు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి,వేతనాలు చెల్లించేలా కృషి చేయాలని జిల్లా ప్రభుత్వ కళాశాలల అతిథి అధ్యాపకుల పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కోరారు.ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని అతిథి అధ్యాపకులు కలిసి వినతిపత్రం సమర్పించగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.అతిథి అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి,సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కళాశాల విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్‌తో జీవన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. వేతన బకాయిలు చెల్లింపు జాప్యంతో అతిథి అధ్యాపకులు పడుతున్న కష్టాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా విద్యార్థులకు బోధన సేవలు అందిస్తున్నా, వేతనాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదన్నారు. ఆరునెలల వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో అతిథి అధ్యాపకులు దుర్భర జీవితం గడుపుతున్నా రన్నారు.బోధన వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న అతిథి అధ్యాపకులకు నెలల తరబడి వేతనాలు విడుదల చేయకపోతే బతికేదెలా అని ప్రశ్నించారు.అతిథి అధ్యాపకులకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.వినతిపత్రం సమర్పించిన వారిలో జగిత్యాల జిల్లా అతిథిఅధ్యాపకుల సంఘం నాయకులు ఇ.రమేష్, ఎం.ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### మహిమలు, తాయెత్తులను నమ్ముకున్న

## హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావును బాధ్యతల నుండి తప్పించాలి

### చీఫ్ సెక్రటరీకి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టే వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై నమ్మకం లేక, తాయెత్తులు, మహిమలను నమ్ముకునే గడాల శ్రీనివాసరావు హెల్త్ డైరెక్టర్ పదవికి అనర్హుడని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. డైరెక్టర్ పదవి నుండి శ్రీనివాసరావును తప్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంగళవారం ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి లేఖ రాశారు. శ్రీనివాసరావు పదే పదే తప్పుడు ప్రకటనలతో డైరెక్టర్ హోదాను దిగజారుస్తున్నారన్నారు. గత కొన్ని నెలలుగా హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు విచిత్రమైన ప్రకటనలు, వేషధారణలతో తన పదవిని, అలాగే ప్రభుత్వ కార్యక్రమాలను కించపరిచేలా ప్రకనటలు చేసి రాష్ట్ర సర్కార్‌కు చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. క్రిస్టమస్ రోజున ప్రభుత్వం ఇచ్చే టీకాల వల్ల కాకుండా ప్రభువు దయతో కరోనా తగ్గిందని వ్యాఖ్యానించారని చెప్పారు. ప్రభుత్వాలు పెద్ద ఎత్తున చేపట్టిన టీకా కార్యక్రమంపై ప్రజల్లో చులకన భావం కలిగేటట్లు మాట్లాడారన్నారు. అలాగే ఫిబ్రవరి 12న చిన్నప్పటి నుండి తాన పెరుగుదల అంతా నక్సల్స్ అడుగు జాడల్లో జరిగిందని, తుపాకీ పట్టుకునే వాడినని, దారి తప్పి స్టెతస్కోపు పట్టుకున్నానని చెప్పడం విచిత్రంగా ఉందని తెలిపారు. ఈ నెల 17వ ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ తాయెత్తు కట్టించుకోవడం వల్ల తనకు తగిలిన గాయాలు తగ్గాయని, దాని మహిమతోనే ఈ రోజు ఈ డైరెక్టర్ స్థాయిలో ఉన్నానని చెప్పడం విడ్డూరంగా ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై నమ్మకంలేని, తాయెత్తులను నమ్ముకున్న శ్రీనివాసరావు డైరెక్టర్‌ను పదవి నుండి తొలగించి ఆరోగ్య కార్యక్రమాలపై నమ్మకం ఉన్న వ్యక్తిని నియమించాలని ఆ లేఖలో సీఎస్‌ను కోరారు.

## సంక్షేమ పథకాలతో ప్రజల నమ్మకాన్ని చూరగొన్న సర్కారు

### కుల, మతాలను విడగొట్టడమే బిజెపి పని : మంత్రి తలసాని



బిఆర్ఎస్ ఆవిర్భావ సమేళ్మనంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

**హైదరాబాద్ (గోషామహాల్), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిషోర్‌వ్యాస్ బిలాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆవిర్భావ, సమ్మేళనం ఎగ్జిబిషన్ మైదానంలో అంగరంగ వైభవంగా కొనసాగింది. ముందుగా పార్టీ జెండాను సభా ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగసభను ఉద్దేశించి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గులాబి పార్టీ ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. గోషామహల్‌లో బిజెపి గెలిచిన తరువాత ఎమ్మెల్యే రాజాసింగ్ మాత్రం గోషామహల్‌ను గాలికి వదిలారన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి వచ్చిన గెలిపించాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు.అమిత్‌షాకు కులాలను, మతాలను విడగొట్టడం వారి ఎజెండా అని అన్నారు. గోషామహల్‌లో కాంగ్రెస్ పార్టీ చచ్చిపోయిందన్నారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిషోర్‌వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో బేగంబజార్‌లో ఎంతోమంది సంతోషంగా వ్యాపారాలు చేసుకుంటున్నట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఉత్తరభారతీయులు బిఆర్ఎస్‌కు అండగా ఉంటారన్నారు. మాజీ ఇన్‌చార్జి ప్రేమ్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధిష్టానం మేరకు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యమ నేత, ఆర్వీమహేందర్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జెండాను గోషామహల్ ఎగురవేయాల్సిన అసన్నమైందన్నారు. ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల వద్దకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూమతం పేరిట వచ్చే పార్టీలకు ప్రజలు తగ్గిన రీతిలో గుణపాఠం చెప్పాలన్నారు. ఈసమావేశంలోమాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త, బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్, పూజావ్యాస్, ముత్యాల గోవింద్‌రాజ్, జి.యాదగిరి, క్రాంతి, ఎస్.ధన్‌రాజ్ మాదిగ, జి.నందకుమార్, కె.శ్రీనివాస్‌గౌడ్, మనోహర్‌గైక్వాడ్, పప్పు, ప్రదీప్, శంకర్, ఎ.ఆర్.వినోద్, శీలంసర వ్రసతి వందలాదిమంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై బండరాళ్లతో కొట్టి యువకుడి దారుణహత్య

### యువతికి అసభ్యకర మెసేజ్‌లు చేశాడని కుటుంబసభ్యుల ఆగ్రహం


ముష్క మహేష్ (ఫైల్)

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. ప్రేమ పేరుతో వేధిస్తున్నాడంటూ యువతి కుటుంబ సభ్యులు నడిరోడ్డుపై ముష్క మహేష్(25) అనే యువకుడిని బండరాళ్లతో మోది హతమార్చారు. అందరూ చూస్తుండగానే చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇందారం గ్రామానికి చెందిన ముష్క మహేష్ అదే గ్రామానికి చెందిన మహిళ ఇద్దరూ ప్రేమించుకున్నారు. వీరి ప్రేమ ఇంట్లో అంగీకరించక యువతికి గత సంవత్సరం వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. ఐతే యువతిని మరిచిపోలేని మహేష్ యువతితో ప్రేమలో ఉన్న సమయంలో తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వేశాడు. యువతి భర్తకు సైతం పంపాడు. ఈ చర్యపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మహేష్ జైలుకు సైతం వెళ్లివచ్చాడు. ఇదిలా ఉండగా యువతిని పెళ్లి చేసుకున్న వ్యక్తి అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో యువతి కుటుంబ సభ్యులు మహేష్‌పై కక్ష పెంచుకున్నారు. తమ కూతురు జీవితం బుగ్గిపాలు చేశాడని రగిలిపోతున్న యువతి కుటుంబ సభ్యులు మహేష్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం ఉదయం బైక్‌పై వెళ్తున్న మహేష్‌ను అడ్డుకున్నారు. అదుపుతప్పి కిందపడిపోగానే కాళ్లు చేతులు కట్టేసి అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై బండరాయితో కొట్టి చంపేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో జైపూర్ ఏసిపి నరేందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ త్వరలో ఈ సంఘటన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎంతటి వారైన కఠినంగా శిక్షిస్తామని ఆయన పేర్కొన్నారు.

### గుర్తింపు లేకున్నా అడ్మిషన్లు తీసుకొని పరీక్షలను నిర్వహిస్తున్న

## గురునానక్ యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రైవేటు యూనివర్సిటీ గుర్తింపు రాకున్నప్పటికీ అడ్మిషన్లు తీసుకొని పరీక్షలను నిర్వహిస్తున్న గురునానక్ ప్రైవేటు యూని వర్సిటీపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ప్రైవేటు యూనివరిసటీ అనుమతులు ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాకుండా ప్రైవేటు వర్సిటీల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ.. అడ్మిషన్లు చేస్తున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు ఆమోదం కాకుండా శ్రీనిధి, గురునానక్ ప్రైవేటు యూనివర్సిటీలు పరీక్షల షెడ్యూల్‌ను ఇచ్చాయన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా అందమైన బ్రోచర్లు వేస్తూ ముందస్తుగానే అడ్మిషన్లు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అనుమతి లేకున్నా అడ్మిషన్లు తీసుకుని లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న శ్రీనిధి, గురునానక్ యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆయా యూనివర్సిటీలపై చర్యలు తీసుకోకపోతే.. తమ సంఘం అధ్వర్యంలో భారీ ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

**నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్**

ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్ పరీక్షను నేడు(బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు తెలిపారు. విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య పర్యవేక్షణలో తాము మోడల్ ఎంసెట్‌ను గత 18 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం నిర్వహించే మోడల్ ఎంసెట్ పరీక్షకు సంబంధించిన పేపర్ ఇనాగరేషన్‌ను మధ్యాహ్నం 2.30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి చేస్తారని తెలిపారు.

## అకాల వర్షాలతో 6.25 లక్షల ఎకరాలకు నష్టం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** అకాల వర్షాలు, వడగండ్ల వానలు కారణంగా తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 6.25 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ సీజనులో మూడు పర్యాయాలు ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు కురవడంతో దెబ్బమీద దెబ్బ తగిలి అన్నదాతల పరిస్థితి దయనీయంగా తయరైంది. గత నెల 18, 19 తేదీల్లోను, తదుపరి 16 రోజుల వ్యవధిలో మరోసారి, తాజాగా మూడు రోజులుగా అకాల వర్షాలు, వడగండ్ల వానలు పడ్డాయి. దీంతో నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, మెదక్ తదితర జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. ప్రధానంగా వరి చేలు నేలవాలగా, నూర్చిన ధాన్యం, కల్లాల్లో నీటి పాయింది. అలాగే మిర్చి, మొక్కజొన్న, మామిడి, కూరగాయలు, పత్తి, మినుము పంటలు దెబ్బతిన్నాయి. పంటలు దెబ్బతినడంతో కౌలు రైతుల పరిస్థితి మరింత దిగజారింది.

## పాలీసెట్ దరఖాస్తుకు గడువు పెంపు

### అపరాధ రుసుంతో మే 14 వరకు అవకాశం

### మే 17న పరీక్ష : సాంకేతిక విద్యామండలి కార్యదర్శి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పాలీసెట్-2023కి దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు. అయితే ఈ గడువు అపరాధ రుసుంతో పెంచారు. గతంలో ఈ నెల 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిన సాంకేతిక విద్యా మండలి.. ఇప్పుడు అపరాధ రుసుంతో మే 14 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 100 అపరాధ రుసుంతో మంగళవారం గడువు ముగిసిందని తెలిపారు. అయితే విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు అపరాధ రుసుం రూ. 200తో మే 14 వరకు అవకాశం కల్పించినట్టు ఆయన తెలిపారు. 10వ తరగతి పరీక్షలు రాసిన వారు, ఇప్పటికే ఎస్ఎస్‌సీ పాసైన వారు కూడా అర్హులని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1,06,561 మంది రిజిస్టర్ చేసుకోగా.. వారిలో 98,831 మంది ఫీజు చెల్లించి దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు శ్రీనాథ్ తెలిపారు. మే 17న పాలీసెట్-2023 పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్ష అనంతరం 10 రోజుల్లో ఫలితాలను వెల్లడించనున్నారు.

### కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ లైన్‌మెన్

## పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించాలి

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 30న ఒకేరోజు 4 పరీక్షలను నిర్వహించడం సరైంది కాదని.. పరీక్షల తేదిలను మార్చాలని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ నెల 30న ఒకే రోజు సివిల్ కానిస్టేబుల్, కమ్యూనికేషన్ కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజనీరింగ్(ఏఈ) జూనియర్ లైన్‌మెన్(జేఎల్ఎం) పరీక్షలను ఒకేసారి నిర్వహించడం సరైంది కాదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు. నిరుద్యోగులుగా ఉన్న వారు 4 పరీక్షలు రాయడానికి అర్హత ఉన్న వారు ఒకేరోజు నిర్వహిం చడం వల్ల కేవలం ఒక్క పరీక్షకు మాత్రమే హాజరు కాగలుగుతాడని.. కాబట్టి 4 పరీక్షల తేదిలను మార్చి.. వేర్వేరు తేదిల్లో పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ కోసం పరీక్షలను నిర్వహించే వివిధ బోర్డులు సమన్వయం లేకుండా అధికా రులు తమ ఇష్టానుసారం వ్యవహరిస్తూ పరీక్షలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. వివిధ బోర్డులు సమన్వయ లోపంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని.. వారికి అర్హత ఉండి కూడా ఒకే రోజు మూడు, నాలుగు పరీక్షలు ఉండటంతో ఒక పరీక్షకు హాజరై.. మిగిలిన వాటిని నష్టపోవల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి నిరుద్యోగులకు ఇబ్బంది లేకుండా .. అన్ని పరీక్షలకు నిరుద్యోగులు హాజరయ్యే అవకాశం కల్పిస్తూ పరీక్షల తేదిలను మార్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మే 31 నుంచి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలు

### 2016 ముందు బ్యాచ్‌లకు అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్షలను మే 31 నుంచి నిర్వహించనున్నారు. 2016.. అంతకంటే ముందు బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు డిగ్రీ పరీక్షలను నిర్వహించనున్నట్టు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి(సీవోఈ) డాక్టర్ పి వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి మూడో సంవత్సరం పరీక్షలను మే 31 నుంచి జూన్ 5వరకు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలను జూన్ 7 నుంచి 14 వరకు.. మొదటి సంవత్సరం పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. పరీక్షలను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షలకు హాజరు కావాలనకునే విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫీజులను మే 10లోపు చెల్లించాలని ప్రకటనలో పేర్కొన్నారు. యూనివర్సిటీ పోర్టల్‌లో వర్సిటీ అధికారి వెబ్‌సైట్లలో నమోదు చేసుకోవాలన్నారు. ఫీజును టీఎస్, ఏపీ లైన్‌లైన్ సెంటర్ల ద్వారా లేదా డెబిట్, క్రెడిట్ కార్డులతో మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని సూచించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు వారి సంబంధిత అధ్యయన కేంద్రాల్లో లేదా విశ్వవిద్యాలయ కాల్ సెంటర్ నంబర్ 18005990101 లేదా హెల్ప్ డెస్క్ నంబర్ 7382929570 నంబర్లలో సంప్రదించాలని సీవోఈ వెంకటరమణ ప్రకటనలో స్పష్టం చేశారు.

# చీటింగ్ కేసులో 29యేళ్ల తరువాత పట్టుబడిన నేరగాళ్లు



సిఐడికి పట్టుబడిన నేరగాళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ఉమ్మడి ఎపి హయాంలో కేరళలో ఓ గోల్‌మాల్ కంపెనీని ఏర్పాటు చేసి, దాని బ్రాంచ్ ఆఫీస్ హైదరాబాద్‌లో నెలకొల్పి అమా యకుల నుంచి 12 కోట్ల రూపాయలకు పైగా ఎఫ్‌డిలు తీసుకుని బిచాణా ఎత్తేసిన కేసుకు సంబంధించి 29 ఏళ్లుగా పరారీలో వున్న ఇద్ద రు నేరగాళ్లను సిఐడి అధికారులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. త్రివేండ్రం కేంద్రంగా 1987లో ట్రావెన్ కోర్ ఫైనాన్స్ అండ్ లీజింగ్ కంపెనీ ప్రారంభమై దాని శాఖలు అనేక చోట్ల వెలిశాయి. హైదరాబాద్‌లోనూ ఈ కంపెనీ శాఖ మొదలయ్యింది. ఇక్కడ 12.54 కోట్ల రూపాయల ఎఫ్‌డిలు వసూలు చేసి వేలాది మందిని ఈ కంపెనీ నిండా ముంచింది. ఈ కేసులో ని ందితులు అరెస్టు కాగా వీరిలో ఎంఎం టామీ (70), అతని భార్య షెర్లీ టామీ (67) కూడా వున్నారు. అయితే వీరిద్దరు బెయిలుపై విడుదలై ఆ తరువాత పత్తా లేకుండా పోయారు. దీనిపై ఆరా తీసిన సిఐడి అధికారులు వీరిద్దరిని కేరళలోని ఎర్నాకుళంలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. వీరిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు,

## ఎర్లీబర్డ్ స్కీమ్‌కు మరో ఐదు రోజులే గడువు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: ఆస్తిపన్ను చెల్లింపు కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం రిబేట్ కల్పించిన నేపథ్యంలో మరో ఐదు రోజులే గడువు మిగిలి ఉందన్నారు. ఎర్లీబర్డ్ ఏప్రిల్ 1వ తేది నుంచి 30వ తేది వరకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఈ నేపథ్యంలో జిహెచ్‌ఎంసి పరిధిలో ఎర్లీబర్డ్ ఆస్తిపన్ను ఇంకా ఐదు రోజులే మిగిలి ఉన్నందున సత్వరమే పన్ను చెల్లించి ఐదు శాతం రిబేట్ పొందాలని, జిహెచ్‌ఎంసి అధికారులు తెలిపారు. ఈనెల 30వ తేదిన సైతం సిటిజన్ సర్వీస్‌సెంటర్‌లు తెరిచి ఉంటాయన్నారు.

## హైదరాబాద్‌లో గాలివాన బీభత్సం

### ట్యాంక్‌బండ్‌లో తప్పిన పెనుప్రమాదం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25: నగరంలో ఉరుములు,మెరుపులతో వాన దంచికొట్టింది. రోడ్లపై నీరు నిలవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట,అమీర్‌పేట,ఎస్సార్‌నగర్, ఖైరతాబాద్‌లో వాన భారీ ఎత్తున కురిసింది. బొమ్మలరామారం, తుర్కపల్లిలో ఉరుములు,మెరుపులతో మోస్తరు వర్షం పడింది. ఎల్బీనగర్,హయత్‌నగర్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈదురు గాలుల కారణంగా సిటీలోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వర్షం మరింత కురిసే అవకాశం ఉందని, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచించారు. ట్యాంక్‌బండ్‌లో పెను ప్రమాదం తప్పింది. భారీ వర్షానికి భాగమతి టూరిస్ట్ బోటు ట్యాంక్‌బండ్‌లో కొట్టుకుపోయింది. ఈ సమయంలో బోటులో 40 మంది పర్యాటకులున్నారు. అయితే, అప్రమత్తమైన సిబ్బంది వారిని కాపాడి, సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

## బిజెపి నేతలారా రైతులకు అండగా ఉండండి

### పంట నష్టంపై వివరాలు సేకరించండి

### జిల్లా అధ్యక్షులు, కిసాన్ మోర్చా నేతలకు బండి సంజయ్ ఆదేశం

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: వడగండ్ల వానతో రాష్ట్రంలో రైతులు పంట నష్టపోయి కోలుకోని విధంగా దెబ్బతిన్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బిజెపి నేతలతంతా రైతులకు అండగా నిలవాలని కోరారు. తక్షణమే బిజెపి నేతలంతా రైతులకు అండగా నిలువాలని కోరారు. అందులో భాగంగానే నేతలంతా దెబ్బతిన్న పొలాల వద్దకు వెళ్లి పంట నష్టం వివరాలను సేకరించాలన్నారు. ఆ వివరాలతో నివేదిక రూపొందించి, రైతులను ఆదుకోవాలని గురువారం జిల్లా కలెక్టర్‌లకు వినతి పత్రాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే స్పందనను బట్టి బిజెపి నాయకత్వం పెద్ద ఎత్తున ఆందోళనకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. మంగళవారం కురుస్తున్న వడగండ్ల వానలో రాష్ట్ర రైతాంగంపై కోలుకుని దెబ్బపడిందన్నారు. చేతికొచ్చిన పంట చాలాచోట్ల పూర్తిగా కొట్టుకుపోయాయి. అసలే దోమకాటుతో ఈ యేడాది రైతులు ఎకరానికి రూ.20వేల అదనపు పెట్టుబడి పెట్టి పంటను కాపాడుకుంటే వడగండ్ల వానతో చేతికొచ్చిన పంట నాశనమవ్వడంతో రైతులకు తీవ్ర కష్టాల్లో ఉన్నారన్నారు.

# ప్రీతి మృతిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలి

### హైకోర్టు ఆదేశం, తదుపరి విచారణ జూలై 28కి వాయిదా

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన... పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి మృతి కేసు... హత్యనా లేక ఆత్మహత్యనా అనేది స్పష్టంగా తెలియడం లేదు. వరంగల్ సీపీ రంగనాథ్ ఆమెది ఆత్మహత్యే అని తేల్చి చెప్పినా సరే... దానిని హత్యగానే భావిస్తున్నారు మృతురాలి కుటుంబ సభ్యులు,బంధువులు. ఈ అనుమానాలపైనే తెలంగాణ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.మల్లయ్య హైకోర్టుకు లేఖ రాశారు. ఆ లేఖను హైకోర్టు సుమోటోగా ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా(పిల్)గా స్వీకరించి... విచారణను చేపట్టింది. ఆ విచారణలో వైద్య విద్యార్థి ప్రీతి మృతిపై కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

ఈ వ్యాజ్యంపై స్పందన తెలపాలని సిఎస్,వైద్యారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి,డీఎంఈ, వరంగల్ సీపీ, కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, అనస్థీషియా విభాగం అధిపతికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 28కి వాయిదా వేసింది. వరంగల్ కాకతీయ వైద్య కాలేజీ విద్యార్థిని ప్రీతి మృతిపై హత్య, ఎస్సీ,ఎస్టీ వేధింపుల చట్టం అభియోగాలపై కేసు నమోదు చేసి సిబిఐకి అప్పగించాలని లేఖలో కోరారు. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలన్నారు. కాలేజీ ప్రిన్సిపల్, అనస్థీషియా విభాగం అధిపతిని సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని లేఖలో కోరారు. సకాలంలో చార్జిషీటు వేసి నిందితులకు మరణశిక్ష పడేలా చూడాలన్నారు. ప్రీతి కుటుంబానికి పది కోట్ల రూపాయల పరిహారం ఇప్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

**పాఠశాల రికార్డులు, టీసీల్లో కుల ప్రస్తావనపై హైకోర్టుకు లేఖ**

మరో వ్యవహారంలో పాఠశాల రికార్డులు,టీసీల్లో కుల ప్రస్తావనపై కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిహెచ్‌ఈఎల్ రిటైర్డ్ మేనేజర్ ఎస్.నారాయణ రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా స్వీకరించి విచారణ జరిపింది.

ప్రవేశాల సమయంలోనే విద్యార్థుల కులం అడుగుతున్నారని, కొన్ని చోట్ల కుల ధ్రువీకరణ పత్రం కోసం డిమాండ్ చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. బడుల్లో కుల వివక్షను ప్రోత్సహించేలా ఉందని లేఖలో తెలిపారు. కావున పాఠశాల రికార్డులూ,టీసీల్లో కులం నమోదు చేయవద్దని ఆదేశించాలని కోరారు. దీనిపై స్పందన తెలపాలని సిఎస్,విద్యాశాఖ కార్యదర్శి,పాఠశాల విద్య డైరెక్టర్‌కు నోటీసులు ఇస్తూ... హైకోర్టు విచారణను జులై 21కి వాయిదా వేసింది.

# యువతలో మతోన్మాద విషబీజాలు నాటుతోన్న బిజెపి

> ఉద్యోగాలిస్తామని చెప్పిన కేంద్రం..
> ఇప్పుడు ఊడగొడుతోంది
> మే 26 నుంచి 28 వరకు
> హైదరాబాద్‌లో జాతీయ కార్యవర్గ సమావేశాలు
> డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ(బీజేపీ) యువతలో మతోన్మాద విష బీజాలు నాటుతోందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ మండిపడింది. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని.. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్న ఉద్యోగాలు తొలగిస్తోందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి వెంకటేష్ విమర్శించారు. ఉద్యోగాలను తొలగించడమే కాకుండా ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు యువతను నిర్వీర్యం చేసే విదంగా ఉన్నాయని విమర్శించారు. పాఠ్యాంశాల నుంచి జాతీయ నాయకుల జీవిత చరిత్రలను తొలగించడం, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం వంటి చర్యల ద్వారా విద్యార్థులను శాస్త్రీయ బావాలకు దూరం చేస్తోందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కేంద్రం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ వ్యవహారిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయిలో చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించడానికి మే 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో డివైఎఫ్ఐ జాతీయ కార్యవర్గ సమావేశాలను నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ తెలిపారు.

# మోతేరా స్టేడియంలో రెచ్చిపోయిన గుజరాత్ టైటాన్స్

### 55 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

అహ్మదాబాద్, ఏప్రిల్ 25 : ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు మరోసారి రెచ్చిపోయారు. సొంతగడ్డపై మంగళవారం రాత్రి ముంబయి ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ టీమ్ ఆరువికెట్ల నష్టానికి 207 పరుగులుచేసింది. ముంబయి ఇండియన్స్‌కు 208 పరుగుల లక్ష్యం విధించారు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ముంబయి టీమ్ తమ బ్యాటింగ్‌లో పేలవమైన ప్రదర్శన చూపించింది. భారీ తేడాతో ఓటమి పాలయింది. రోహిత్‌శర్మ టీమ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 152 పరుగులుమాత్రమే చేయగలిగింది. దీనితో గుజరాత్ టైటాన్స్ 55 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటా కూడా ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి ఇండియన్స్ ఘోరమైన వైఫల్యాలు ఎదురొకన్నది. ఇక గుజరాత్ టీమ్‌లో శుభమన్‌గిల్ 56 పరుగులుచేసాడు. 34 బంతుల్లో ఏడుఫోర్లు, ఒకసిక్స్‌తో అర్ధసెంచరీ మార్క్‌చేసాడు. డేవిడ్ మిల్లర్ 22 బంతుల్లో రెండుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 46 పరుగులుచేసాడు. అభినవ్ మనోహర్ 21 బంతుల్లో మూడుఫోర్లు, మూడు సిక్స్‌లతో 42 పరుగులునమోదుచేసాడు. చివరిలో బ్యాటర్లు మొత్తంర్రుఖిపించారు. సిక్సర్లు బాది స్కోరుబోర్డును పరుగులు పెట్టించారు. ముంబయి బౌలర్లలో చావ్లా రెండు వికెట్లు, అర్జున్ టెండూల్కర్, బెరంర్డాఫ్, రిలే మెరాడిత్, కుమార్ కార్తికేయ తలో వికెట్ పడేసారు. మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో ఇన్నింగ్స్‌ని స్టార్ట్‌చేసిన గుజరాత్‌కి ఫస్ట్‌లోనే సాహా నాలుగు పరుగులు చేసి వికెట్‌రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. అలాగే తర్వాత వచ్చిన కెప్టెన్ హార్దిక్ పాండ్య 13, విజయ్‌శంకర్ 19 ఎక్కువస్కోర్లు చేయలేకపోయారు. కానీ గిల్ మాత్రం 12వ ఓవర్‌వరకూ క్రీజులో ఉండి గుజరాత్‌స్కోరుబోర్డును పరుగులుపెట్టించాడు. శుభమన్‌గిల్ ఔట్ అయిన తర్వాత అభినవ్‌మనోహర్, డేవిడ్ మిల్లర్‌జోడి స్లాగ్ ఓవర్లలోముంబయి బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఇద్దరూ పోటీపడి సిక్సర్లు కొట్టడంతో గుజరాత్ టీమ్ స్కోరుబోర్డు పరుగులు



పెట్టింది. చివరిలో రాహుల్ తెవాటియా కూడా ఐదు బంతుల్లో మూడు సిక్సర్లు కొట్టి 20 పరుగులుచేయడంతో గుజరాత్ 207 పరుగులు చేయగలిగింది. ఈసీజన్‌లో ఏడో మ్యాచ్ ఆడిన గుజరాత్‌కు ఇది ఐదో విజయం కాగా ముంబయి ఇండియన్స్‌కు నాలుగో ఓటమి. లక్ష్యఛేదనలో ముంబయి ఇండియన్స్‌కి తొలినుంచే ఎదురుదెబ్బలు తగులుతూ వచ్చాయి. కెప్టెన్ రోహిత్‌శర్మను రెండుపరుగులకే హార్దిక్ పాండ్య సులువుగా ఔట్‌చేయగా ఓపెనర్ ఇషాన్‌కిషన్ 13, తిలక్‌వర్మ రెండు పరుగులకేపరిమితంచేస్తూ రషీద్‌ఖాన్ బోల్తా కొట్టించాడు. ఆతనికి జంటగా బౌలింగ్‌చేసిన నూర్ అహ్మద్‌కూడా వరుస విరామాల్లో కామెరూన్‌గ్రీన్, రెండు టిమ్‌డేవిడ్, సూర్యకుమార్‌యాదవ్‌లను 23 పరుగులవద్ద ఔట్‌చేయడంతో ముంబయి ఇండియన్స్ 13 ఓవర్లు ముగిసేనాటికి ఆరువికెట్ల నష్టానికి 90 పరుగులుచేసింది. దీనితో ఓటమి ఖరారయింది. కానీ ఈదశలోనే నేహాల్ వధీర 21 బంతుల్లో 40 పరుగులుచేస్తే పియూష్‌చావ్లా 18 పరుగులుచేసి ముంబయి ఓటమి అంతరాన్ని తగ్గించేయత్నంచేసారు. అలాగే అర్జున్ టెండూల్కర్ 13పరుగులతో చివరిలో ఒక సిక్స్‌కొట్టి అభిమానులను అలరించాడు. కానీ ముంబయి 152పరుగులే చేయగలిగింది.

# పంజాబ్ మాజీ సిఎం ప్రకాశ్‌సింగ్‌బాదల్ కన్నుమూత

చండీగఢ్,ఏప్రిల్ 25: పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీ దళ్(ఎస్ఎడి) అగ్రనేత ప్రకాశ్‌సింగ్ బాదల్(95) కన్నుమూశారు. కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన వారం రోజుల క్రితమే మొహాలీలోని ఫోర్టిస్ ఆస్పత్రిలో చేరారు. అక్కడే చికిత్స పొందుతూ మంగళ వారం రాత్రి తుదిశ్వాస విడిచారని ఆయన కుమారుడు, ఎస్ఎడి అధ్యక్షుడు సుఖ్‌బీర్‌సింగ్‌బాదల్ వెల్లడించారు. బుధవారం ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తామని సుఖ్‌బీర్‌సింగ్ తెలిపారు. ప్రకాశ్‌సింగ్‌బాదల్ 1927, డిసెంబర్ 8న పంజాబ్‌లోని అబుల్‌ఖురానా అనే గ్రామంలో జన్మించారు. ఐదుసార్లు పంజాబ్ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.

**ప్రధాని మోడీ సంతాపం**

ప్రకాశ్‌సింగ్‌బాదల్ మృతి పట్ల ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో బాదల్ ఓ గొప్ప వ్యక్తి, దేశానికి విశేష సేవలందించిన గొప్ప రాజనీతిజ్ఞుడని ప్రధాని కొనియాడారు. బాదల్ మృతి వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ప్రధాని తన సంతాప సందేశంలో తెలిపారు. బాదల్ కుటుంబసభ్యులకు ప్రధాని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ప్రకాశ్‌సింగ్ బాదల్ మృతికి సిఎం కెసిఆర్ సంతాపం**

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25: ప్రముఖ జాతీయ రాజకీయ వేత్త,పద్మ విభూషణ్,పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్‌సింగ్ బాదల్ మృతి పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాం.. సిసోడియా సహా నలుగురిపై సిబిఐ అనుబంధ ఛార్జిషీట్ దాఖలు

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సిబిఐ అధికారులు మంగళవారం నాడు రౌస్ అవెన్యూ కోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటంట్లు అరుణ్ రామచంద్ర పిళ్లై, గోరంట్ల బుచ్చిబాబుతో పాటు ఢిల్లీకి చెందిన ప్రముఖ వ్యాపారి అమన్‌దీప్ దల్, అర్జున్ పాండేలపై సిబిఐ అధికారులు ఈ అనుబంధ ఛార్జిసీట్ దాఖలు చేశారు. గత ఏడాది నవంబర్ నెలలో ఈ కేసుకు సంబంధించి సిబిఐ మొదటి ఛార్జిషీట్‌ను దాఖలు చేయడం తెలిసిందే. మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసిన తరువాతే సిబిఐ అధికారులు సిసోడియాను అరెస్టు చేయగా బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను విచారించారు. కాగా సిబిఐ అధికారులు దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌లో సిసోడియా సహా నలుగురిపై మరిన్ని అభియోగాలు మోపారు.

**బెయిలు గడువు పొడిగించాలి: శరత్‌చంద్రారెడ్డి పిటిషన్**

ఇదిలావుండగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి మధ్యంతర బెయిలు పొందిన అరబిందో ఫార్మా డైరక్టర్ శరత్‌చంద్రా రెడ్డి తన బెయిల్‌ను మరింత కాలం పొడిగించాలని కోకారు. ఈ మేరకు ఆయన రౌస్‌అవెన్యూ కోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు దీనిపై విచారణను ఈనెల 27కు వాయిదా వేసింది.

## మే, జూన్‌లలో పెళ్లి ముహుర్తాల హోరు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25: మే,జూన్ నెలల్లో పెళ్లిల నిర్వహణకు మంచి ముహుర్తాలు ఉన్నాయి. మే నెలలో ఏకంగా 13 శుభప్రదమైన వివాహ తేదీలను అందజేస్తుంది. మే3, మే 6,మే 8,మే 9, మే 10, మే 11, మే 15,మే 16,మే 20,మే 21, మే22, మే 29, మే 30 తేదీలు పెళ్లిలకు శుభ ముహుర్తాలే. వేసవి(మేలో) వివాహ కార్యక్రమం కుదరకపోతే జూన్‌లో కూడా మంచి ముహుర్తాలు ఉన్నాయి. ఈ నెలలో 8 శుభప్రదమైన తెలుగు వివాహ తేదీలలో వివాహ కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు. జూన్1, జూన్3,జూన్ 5,జూన్ 6,జూన్ 7,జూన్ 11, జూన్ 12, జూన్ 23,జూన్ 26 తేదీలలో పెళ్లిలకు మంచి ముహుర్తాలు ఉన్నాయి. అయితే జూలై, ఆగస్టు,సెప్టెంబర్,అక్టోబర్‌లలో శుభప్రదమైన తెలుగు వివాహ తేదీలు లేవని సిద్ధాంతులు చెబుతున్నారు. నవంబర్‌లో నాలుగు శుభప్రదమైన తెలుగు వివాహ తేదీలు ఉన్నాయి. నవంబర్ 23,నవంబర్ 27,నవంబర్ 28,నవంబర్ 29 తేదీలలో పెళ్లిలకు మంచి ముహుర్తాలు ఉన్నాయి. డిసెంబర్ 6,డిసెంబర్ 7,డిసెంబర్ 9,డిసెంబర్ 15 తేదీలలో పెళ్లిలకు మంచి ముహుర్తాలు ఉన్నాయి.

# విద్యుత్ సంస్థల్లో సమ్మె ప్రారంభం

≫ దిగారు. ఆర్టిజన్లకు ప్రాతినిధ్యం వహించే తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-82), ఇత్తెహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ నేపధ్యంలో ఆయా సంఘాల ప్రతినిధులను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. ఆర్టిజన్ల సమ్మె కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా హైదరాబాద్‌లోని ట్రాన్స్‌కో, జెన్‌కో ప్రధాన కార్యాలయం విద్యుత్ సౌధ, మింట్ కాంపౌండ్ వద్ద గల ఎస్పీడీసీఎల్, వరంగల్‌లోని ఎన్పీడీసీఎల్ కార్యాలయాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సమ్మె దృష్ట్యా సోమవారం అర్థరాత్రి నుండే ఆర్టిజన్ సంఘాల నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయా సంస్థల యాజమాన్యలు ఎస్మా ప్రయోగిస్తామని హెచ్చరించినా వాటిని ఖాతరు చేయకుండా ఆర్టిజన్లు తమ డిమాండ్లను నెరవేర్చేంత వరకూ సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయాలను సమీక్షించే క్షేత్ర స్థాయి ఆర్టిజన్లు సమ్మె చేయడంతో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఏర్పడనుంది. ఇప్పటికే విద్యుత్ సంస్థల్లో సమ్మెను నిషేధిస్తూ ఎస్మా-1971 ప్రకారం తెలంగాణ సర్కార్ నోటిఫికేషన్ కూడా ఇచ్చింది. ఈ నేపథ్యంలో సమ్మెలో పాల్గొనే, సమ్మెకు ప్రేరేపించే వారిని సీఆర్‌పీసీ-1973, సెక్షన్ 107 ప్రకారం బైండోవర్ చేయాలని విద్యుత్ సంస్థల యాజమాన్యాలు తాజాగా ఆదేశాలు జారీ చేశాయి. దీంతో సమ్మె చేసేవారిని గుర్తించి వారిని విధుల్లో నుండి తొలగించి రిపోర్టు చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో దాదాపు 200 మంది ఆర్టిజన్లను తొలగిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. ఇదే సమయంలో సమ్మెకు దూరంగా ఉన్న ఉద్యోగులను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని డీజీపీని విద్యుత్ సంస్థల యాజమాన్యాలు కోరాయి. కాగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల కన్నా ఆర్టిజన్ల సంఖ్యే ఎక్కువగా ఉండటం విశేషం. విద్యుత్ సంస్థల్లో వీరి సంఖ్య దాదాపు 60 శాతానికి పైగా ఉన్నారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్)లో 10,200 మంది వరకూ ఉండగా, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్)లో 4,270 మంది, ట్రాన్స్‌కోలో 4,405 మంది, జెన్‌కోలో 3,650 మంది మొత్తంగా 22,525 మంది ఆర్టిజన్లు పనిచేస్తున్నారు.

**ప్రత్యమ్నాయ ఏర్పట్లలో యాజమాన్యాలు**

ఆర్టిజన్ల సమ్మె నేపధ్యంలో విద్యుత్ శాఖ ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టింది. గ్రేటర్ జోన్‌లో 2 వేలకు పైగా, రంగారెడ్డి, మేడ్చల్ జోన్లలో 3 వేలకు పైగా ఆర్టిజన్లు పనిచేస్తున్నారు. సమ్మె దృష్ట్యా డివిజన్లు, సబ్ డివిజన్ల స్థాయిలో నోడల్ అధికారులను నియమించారు. ఓ అండ్ ఎం సిబ్బందిని 33/11 కెవి సబ్ స్టేషన్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీసుల్లో నియమించడం, అవసరమైనప్పుడు స్కిల్డ్ కార్మికులను నియమించుకునే అధికారాలను నోడల్ అధికారులకు ఇచ్చారు. ప్రతీ విఉద్యత్ సబ్ స్టేషన్ వద్ద పోలీస్, విజిలెన్స్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఎన్డీఏపై వ్యతిరేకత లేదు

≫ దేశ ఆర్థిక వ్యవస్థ విజన్-2047... ప్రభుత్వ పాలసీలు.. జనాభా నిష్పత్తి-యువత పాత్ర,గుడ్ గవర్నెన్స్,ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయం-మద్దతు ధరలు,పేదరిక నిర్మూలన వంటి అంశాలపై చంద్రబాబు సమ్మిట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వ విధానాలపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. ఎన్డీఏ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ అభివృద్ధి విధానాలపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని చంద్రబాబు వెల్లడించారు. గతంలో ప్రత్యేక హోదా సెంటిమెంట్ వల్లే ఎన్డీఏ నుంచి బయటికొచ్చినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఎన్డీయేకు మద్దతు ఇచ్చే అంశంపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయేలో భాగస్వామి అవుతారా అంటూ రిపబ్లిక్ టీవీ అడిగిన ప్రశ్నకు ఇట్స్ ఏ మేటరాఫ్ టైమ్ అంటూ సమాధానం ఇచ్చారు. దేశాభివృద్ధి వేరు... రాజకీయాలు వేరన్న ఆయన,పార్టీలు వేరైనా... విజన్ ఉన్న నేతలుగా ప్రధాని మోదీ,తాను మాట్లాడుకున్నామన్నారు. ప్రతి రాజకీయ పార్టీ దేశాభివృద్ధి కోసం పని చేయాలని స్పష్టం చేశారు. సంపద సృష్టి.. పేదరిక నిర్మూలన రెండూ ముఖ్యమని, సాంకేతికత తోనే ఈ రెండూ సాధ్యమని తేల్చి చెప్పారు. ప్రధాని ఏ ఆలోచనతో ఉన్నారో... తానూ అదే ఆలోచనతో ఉన్నానని, దేశాభివృద్ధి కోసం...తెలుగువాళ్ల కోసం తాను తన పరిధిలో పనిచేస్తున్నట్లు వివరించారు. ప్రధాని విజన్‌తో పూర్తిఈగా ఏకీభవిస్తున్నానన్న చంద్రబాబు, అభివృద్ధి విషయంలో ఆయన ఆలోచనలకు అనుగుణంగా తన పరిధి మేరకు కలిసి పనిచేయడానికి సిద్ధమని తెలిపారు. భారతదేశ బలమేంటో... ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి చాటి చెబుతున్నారని ప్రశంసించారు. గతంలో కూడా తాను మోదీ పాలసీలను వ్యతిరేకించలేదని గుర్తు చేశారు.

**విజన్ 2020 హైదరాబాద్‌లో సాకారమైంది**

ప్రత్యేక హోదా సెంటిమెంటుగా మారిందని, దాని మీద మాత్రమే తాను అప్పట్లో పోరాడానని వెల్లడించారు. పేదరికం లేని సమాజంలో భాగంగా ప్రతి ఒక్కర్నీ ఎగువ మధ్య తరగతి కుటుంబ స్థాయికి చేర్చే ప్రయత్నం చేస్తానని తేల్చి చెప్పారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పాలసీని రూపొందిస్తున్నామన్నారు. పేదరికంలో ఉన్న కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం మెంటర్సను సిద్ధం చేయాలనే ఆలోచనతో ఉన్నామని వివరించారు. తాను విజన్ 2020 అంటే తనను 420 అంటూ విమర్శలు చేశారని,కానీ తన విజన్ 2020 హైదరాబాద్‌లో సాకారమైందన్నారు. సమాజం కోసం పని చేసే ముందు చూపుతో పని చేసే నేతలు ఎప్పుడూ విమర్శలు ఎదుర్కొంటూనే ఉంటారని చెప్పారు.

# కళ్లాల్లో క'న్నీళ్లు'!

≫ వర్షార్పణం అవ్వడంతో పాటు అరటి తోటల్లో గెలలు, మామిడి కాయలు రాలి పడడంతో రైతులు కోలుకునే పరిస్థితి కనపడడం లేదు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వడగళ్ల వాన బీభత్సం**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వడగళ్ల వాన భీభత్సాన్ని సృష్టించింది. ఈ అకాల వర్షంతో వరి, మొక్కజొన్న, పత్తి, నువ్వుపంట, మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిర్మల్ జిల్లాలోని తానూర్, దిలావర్‌పూర్ మండలాల్లో వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండలంలో సుంకిడి, నందిగామ, కొత్తూరు, తలమడుగులతో పాటు బోథ్ నియోజకవర్గంలోని మొక్కజొన్న పత్తి, నువ్వుల పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. పంటనష్టంతో పాటు ప్రాణనష్టం కూడా సంభవించింది. ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామ సమీపంలో మేకల కాపరి పాత కుంట మోహన్ అనే యువకుడు పిడుగుపాటుతో మరణించాడు. కడెం మండలంలో వడగండ్ల వాన వల్ల మామిడి తోటకు నష్టం వాటిల్లింది. నష్టాన్ని భరించే శక్తిలేకపోవడంతో రైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

**కరీంనగర్ జిల్లాలో కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన**

గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు జిల్లా రైతాంగం అతలాకుతలం అయింది. ఆరుగాలం శ్రమించిన రైతుకు వరి పంట చేతికి వచ్చే సమయంలో వరుణ దేవుడు ఆగ్రహించి నీటి పాలు చేశాడని గుండెలు ఆవిసేలా లబో దిబో అంటున్నారు. వరుస అకాల వర్షాలకు పంట కళ్ళ ముందే వర్షార్పణం అవడం చూస్తు కలత చెందుతున్నారు. మొక్కజొన్నతో బాటు కూరగాయ పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇక మామిడి రైతుల బాధ వర్ణణాతీతం. సోమవారం నాటికి పూర్తి స్థాయిలో సింగిల్ విండో, ఐకేపీ, డీసీఎంఎస్ కేంద్రాలు ప్రారంభం అయినప్పటికి కొనుగోలు ప్రక్రియ మాత్రం ఇంకా షురూ కాలేదు.

# బిసి కులాల జనగణన జరపాలి

- కులగణనతోనే రిజర్వేషన్లు పెరిగి న్యాయం జరుగుతుంది
- కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు
- ఇందిరాభవన్‌లో టిపిసిసి బిసి నాయకుల సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:బిసి కులాల జనగణన జరపాలని, బిసి రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచాలని రాహుల్‌గాంధీ మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఇందిరాభవన్‌లో టిపిసిసి బిసి నాయకుల సమావేశం జరిగింది. మాజీ పిసిసి అధ్యక్షులు, సీనియర్ నేత వి.హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ నేతలు పొన్నాల లక్ష్మీయ్య, నిరంజన్, సంగిశెట్టి జగదీష్, లక్ష్మణ్‌యాదవ్, రాజ్‌ఠాకూర్, నగేష్ ముదిరాజ్, నూతిశ్రీకాంత్, సునీతరావు, మెట్టుసాయికుమార్, శంకుల శ్రీకాంత్, కోట్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రధానమంత్రి అయిన తరువాత స్వయంగా తాను ఓబిసి అని ప్రకటించుకున్నారని, బిసిలకు న్యాయం జరుగుతుందని భావించాం కానీ బిసిలకు ఏమీ చేయలేదన్నారు. బిసి కులగణన జరిపితే జనాభ సంఖ్య పరంగా రిజర్వేషన్లు పెరిగి న్యాయం జరుగుతుందన్నారు. ఐఐటి, ఐఐఎంలలో ఓబిసి కోటా కావాలని, తాను ఐబిసి ఎంపిల కన్వీనర్‌గా మోడిని చాలా సార్లు కలిసానని అయినా స్పందించలేదన్నారు. ఐఐటి, ఐఐఎ లాంటి విద్యా సంస్థల్లో కూడా విద్యార్థులకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా దేశంలోని వివిధ ప్రజల సమస్యలను గమనించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే బిసి కులగణనపై ప్రధానికి లేఖ రాశారని, ఈ సందర్భంగా మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ గతంలో రాహుల్‌గాంధీ దేశంలోని కొంతమంది బిసి నాయకులను కలిసి బిసి సమస్యలపై మాట్లాడారని, గతంలో టిపిసిసి అధ్యక్షు డిగా సమయంలో 32 బిసిలకు అవకాశం ఇచ్చినట్లుగా గుర్తుచేశారు. సిఎం కెసిఆర్ హయాంలో బిసి కమిషన్ ఏర్పాటు చేసిన తరువాత వారు ఇచ్చిన రిపోర్టుపై ఎలాంటి చర్యలు తీఉకోలేదన్నారు.

టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ విహెచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశం ద్వారా ఒక ఏకగ్రీవ తీర్మానం చేసి రాహుల్‌గాంధీకి దన్యవాదాలు తెలుపుతూ అవకాశం ఉన్న ప్రతిచోట బిసి నాయకులకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి దన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో రాహుల్‌గాంధీ బిసిలకు ఇచ్చిన హామీలపై బిసిల సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం బిసి గర్జన సభకు ఏర్పాటు చేస్తామని సమావేశంలో తీర్మానం చేశారు.

## వైరల్ అవుతున్న ఉపాసన బేబీషవర్ ఫొటోలు

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్, ఎక్సలెంట్ లేడీ ఉపాసన కామినేని కొణిదెల మొదటి నుంచి అందరి మెప్పుపొందుతున్న ముచ్చటైన జంట.. ఆమె గురించి అతను ఎక్కడ మాట్లాడిన ఆప్యాయత కురిసినట్టు ఉంటుంది. మిస్టర్ సీఅంటూ అతని కోసం ఆమె ఎం చేసినా అద్భుతంగా అన్పిస్తుంది.. ఒకరికొకరు అర్ధంచేసుకుని, కలిసి మెలిసి ఉండాల్సిన దంపతులకు బెస్ట్ ఎంగ్జాంపుల్‌గా





అన్పిస్తుంటారు ఇద్దరూ..వారి మధ్య అన్యోన్యతకు మన దగ్గరివారేకాదు.. అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులు ఆనందించారు. ఆస్కార్‌కు రెడీ అవుతున్న ఈ దంపతుల మీద ఆ మధ్య వేనిటీ పెయిర్ ఓవీడియో రికార్డు చేసిన సంగతి తెలిసిందే.. కాగా ప్రస్తుతం గర్భవతి అయిన తన భార్యను రామ్ చరణ్ అపురూపంగా చూసుకుంటున్న తీరుపై రపశంసలు కురుస్తున్నాయి.. దుబాయ్‌లో జరిగిన సీమంతం ఫొటోలు కూడ వేగంగా వైరల్ అయ్యాయి.. అదొక్కఏకాదు ఆ తర్వాత కూడ అత్యంత సన్నిహితుల మధ్య హైదరాబాద్‌లో మరో రెండు వేడుకలు జరిగాయి.. ఒక వేడుకలో ఉపాసన పింక్ పిమ్మర్ వస్త్రాలంకరణతో మెరిసిపోయారు.. మరో చోట బ్లూ ప్రీ ఫ్లోయింగ్ డ్రెస్‌తో తళుక్కుమన్నారు.. రామ్‌చరణ్ తనకు నచ్చిన నలుగుపు రంగు దుస్తుల్లో ఒకచోట, వైట్ షర్ట్ విత్ స్మార్ట్ చినోస్‌తో మరోచోట స్మార్ట్‌గా కన్పించారు.. ఈ పార్టీలకు అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.. పింకీ రెడ్డి, సానియామిర్జా, కనికా కపూర్, అల్లు అర్జున్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు కూడ ఈ వేడుకలో అలరించారు.. అలాగే కుటుంబసభ్యులు చిరంజీవి కొణిదెల, సురేఖ, చెల్లెళ్లు సుస్మిత, శ్రీజతోపాటు ఉపాసన తల్లి శోభన కామినేని, సంగీతారెడ్డి, సుస్మిత, శ్రీజ కూడ ఈ వేడుకలో పాల్పంచుకోవటంతో ఆనందంలో మునిగిపోయారు.

## 'మన్యం రాజు' టీజర్ లాంచ్

జీవన్ హీరోగా, బేబీ పరిణిక సోమ సుందరం బిఎం దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం మన్యం రాజు.. వాయుపుత్ర ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రం నిర్మాణం పూర్తిచేసుకుంది.. రామానాయుడు ప్రివ్యూథియేటర్‌లో టీజర్‌ను సురేష్‌బాబు చేతులమీదుగా రిలీజ్ చేశారు. సురేష్‌బాబు మాట్లాడుతూ, ఈ టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. సినిమా చూడాలి అనే కుతూహలాన్ని కల్గిస్తోందన్నారు. సినిమా కచ్చితంగా తెలుగులో సక్సెస్ కావాలని కోరుకుటున్నానని అన్నారు. సినిమా టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరో సప్తగిరి మాట్లాడుతూ, టీజర్ చాలా బాగా



వచ్చిందన్నారు. ఈసినిమా మంచి విజయం సాధించాలన ఇకోరుకుంటున్నానని అన్నారు. హీరో జీవన్ మాట్లాడుతూ, సినిమా చాలా బాగా వచ్చిందన్నారు అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన మేకర్స్‌కు కృతజ్ఞతలు అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సోమసుందరం బిఎం, ప్రొడ్యూసర్లు విజయ్‌బాబు, ప్రవీణ్, భీమాన్ అశోక్ తదితరులు మాట్లాడుతూ, మేం అనుకున్నట్టు సినిమా చాలా బాగా వచిచందన్నారు. జీవన్ కెరీర్‌లో మరొక మంచి చిత్రం అవుతుందన్నారు.. ఈ ఏడాది సమ్మర్‌లో రిలీజ్ కానుందని తెలిపారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మేలో రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నామని అననఆనరు. కార్యక్రమంలో పరిపూర్ణానందస్వామి, ఎంవివి సత్యనారాయణ, సప్తగిరి ప్రసాద్, లయన్ వెంకట్, ప్రద్యుమ్న తదితరులు పాల్గొన్నారు.

## రిలీజ్‌కు సిద్ధమైన 'కల్యాణమస్తు'



శేఖర్ అయాన్ వర్మ, వైభవి రావ్ హీరో హీరోయిన్లుగా ఓ సాయి దర్శకత్వంలో చేస్తున్న సినిమా కల్యాణమస్తు.. ఇదివరకే ఈ లవ్ అండ్ యాక్షన్ చిత్రం నుంచి వచ్చిన ప్రతి కంటెంట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది.. ప్రస్తుతం ఈచిత్రం నుంచి వేసవి కాలం అనే పాటను రిలీజ్ చేశారు. అలరాజు లిరిక్స అందించారు. ఈపాటను యాజిన్ నజీర్, ఆదితి బావరాజు ఆలపించారు.. నీ జాతలో నీడల్లే ఉండనా కడదాకా.. కన్నీరు అన్నదే రానీక...వంటి చరణాలు ఆకట్టుకున్నాయి.. ఓ సాయి దర్శకత్వంలో రాబోతున్న ఈచిత్రాన్ని బోయపాటి రఘుబాబు నిర్మించారు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందించారు. ఈ సినిమాకు మల్లికార్జున్ నరగాని సినిమాటోగ్రఫీ అంది స్తున్నా రు. మే 12న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

## పొన్నియిన్ సెల్వన్2ను ఎంజాయ్ చేస్తారు: మణిరత్నం

ఇండియన్ ఏస్ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు లైకా ప్రొడక్షన్స్, మద్రాసు టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం నిర్మించి భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్2.. గత ఏడాది విడుదలై ప్రేక్షకులతో పాటు విమర్శకుల అభినందనలు అందుకున్న పొన్నియిన్ సెల్వన్1కు ఇది కొనసాగింపు. చోళుల గురించి తెలియజేసే సినిమా ఇది. అద్భుతమైన విజువల్స్‌తో దీన్ని మణిరత్నం ఆవిష్కరించారు.. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. దిల్‌రాజు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఇపుడు మా బ్యానర్‌లోనే విడుదల చేస్తున్నామని తెలిపారు. మణిరత్నంగారు, సుభాస్కరన్ వంటి లెజెండ్రీ డైరెక్టర్, ప్రొడ్యూసర్ కలిసి చేసిన సినిమా అన్నారు.




అందరినీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. ఎఆర్ రెహమాన్ సంగీతం అందించిన పిఎస్2 మ్యూజికల్‌గానూ సెన్సేషన్ క్రియేట్ చేస్తుందన్నారు. దర్శకుడు మణిరత్నం మాట్లాడుతూ, పొన్నియిన్ సెల్వన్ గురించి చెప్పాలంటే ముందు నిర్మాత సుభాస్కరన్ గారికి థాంక్స్ చెప్పాలన్నారు. ఆయన వల్లే ఈసినిమా చేయటానికి సాధ్యమైందన్నారు. అయితే దీన్ని రెండు భాగాలుగా చేయటానికి కారణం రాజమౌళి . అందుకు తనకు థాంక్స్ అన్నారు. బాహుబలి చిత్రాన్ని రెండు భాగాల్లో తను తీయకపోయింటే నేను పొన్నియిన్ సెల్వన్‌ను రెండు భాగాల్లో చిత్రీకరించకలేకపోయేవాడిని అన్నారు. ఈ విషయాన్ని రాజమౌళిగారికి కూడ చెప్పానని అన్నారు. తను ఇండస్ట్రీలో పెద్ద హిస్టరీ క్రియేట్ చేశాడని అన్నారు. జయం రవి, కార్తీ, విక్రమ్, ఐశ్వర్య రాయ్, త్రిష, శోభిత , ఐశ్వర్యలక్ష్మి , తోట తరణి శ్రీకర్ ప్రసాద్, రెహమాన్ సమా గొప్ప టీంతోపనిచేశానని అన్నారు. వారందరి సపోర్ట్‌వల్ల ఈసినిమాను గొప్పగా చేయగలిగానని అన్నారు. కచ్చితంగా ఏప్రిల్ 28న థియేటర్లలో పిఎస్2ను ఎంజాయ్ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో హీరో జయం రవి, ఐశ్వరర్యారాయ్, ఐశ్వర్యలక్ష్మి, శోభితా దూళిపాళ్ల, సుహాసిని మణిరత్నం, త్రిష, హీరో కార్తీ, చియాన్ విక్రమ్ ప్రసంగించారు.




## 'రామబాణం' నుంచి థర్డ్ సింగిల్



గోపీచంద్ , డైరెక్టర్ శ్రీనాథ్ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం రామబాణం.. హ్యాట్రిక్‌ని పూర్తిచేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చిది. సినిమాను ప్రమోట్ చేయటానికి మేకర్స్ స్ట్రాటజీలతో ముందుకు వెళ్తున్నారు.. మొదటి రెండు పాటలకు , ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా సోమవారం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ గత బ్లాక్‌బస్టర్ ధమాకా హీరోయిన్ శ్రీలీల రామబాణం థర్డ్‌సింగిల్ లిరికల్ వీడియోను లాంచ్ చేశారు. మిక్కీ జే మేయర్ ఈ పాటను మెస్మరైజింగ్ ట్రాక్‌గా కంపోజ్ చేశారు. ఇటు మెలోడీ అటు బీట్ రెండింటినీ అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తూ.. మళ్లీ మళ్ళీ వినాలన్పించేలా పాటను స్వర పరిచారు.. తను ఇష్టపడే అమ్మాయి అందంపై హీరో ప్రశంసలు కురిపించే పాటకు శ్రీమణి సాహిత్యం అందించారు.. కోల్‌కతా నేపథ్యంలో సాగే ఈ పాలో విజువల్స్ కూడ చాలా ఆహ్లాదకరంగా ఉన్నాయి.. గోపీచంద్, డింపుల్ హయతి అందంగా కన్పించారు.. దినేష్‌కుమార్ పాటకు కొరియోగ్రఫీ అందించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.ఈచిత్రం మే 5న భారీస్థాయిలో విడుదల కానుంది.

## ప్రేక్షకులు కచ్చితంగా బ్లాక్‌బస్టర్ చేస్తారు: అక్కినేని నాగార్జున

యంగ్, డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ స్టైలిష్ స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్‌ఏజెంట్.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈసందర్భంగా వరంగల్‌లో మాసీవ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. అగ్ర హీరో అక్కినేని నాగార్జున ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మేయర్ గుండు సుధారాణి, ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, వరంగల్ పోరాటాలకు అడ్డా అన్నారు. వీరత్వానికి



ఇంటి పేరు అన్నారు. మా అందిరకీ మీరంటే పిచ్చి అన్నారు. తెలుగు సినిమా ప్రేక్షకులు చాలా గొప్పవాళ్లని సినిమాలంటే ప్రేమ చూపిస్తారని అన్నారు. ఒక కొత్త జోనర్‌తో ఒక మంచి సినిమా ఇస్తే దాన్ని బ్లాక్‌బస్టర్ చేసి తీరుతారని అన్నారు. ఇపుడు దర్శకుడు సురేందర్‌రెడ్డిగారు అనే కొత్త జోనర్‌తో ఒక చక్కటి సినిమా, థ్రిల్లింగ్ సినిమాతో మీకు ముందుకు వస్తున్నారని అన్నారు.. తాను ఈసినిమా చూడలేదని, కథ వినలేదని, ఇంట్లో అఖిల్ చెబుతుంటే వినేవాడిని అన్నారు.. బ్లాక్‌బస్టర్ అవ్వటానికి కావాల్సినఅన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయన్నారు. అనిల్ సుంకర ఎక్కడా వెనుకాడకుండా ఎంతో ఖర్చుపెట్టి ఈసినిమా తీశారని అన్నారు. అందరూ ఇందులో స్టన్నింగ్స్ విజువల్స్ చూస్తారని అన్నారు. సాక్షి బ్యూటిఫుల్ హీరోయిన్‌అని అన్నారు. తనకు చాలా మంచి భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. సూపర్‌స్టార్ మమ్ముట్టిగారు కథ ఒప్పుకుంటే అది మామూలుగా ఉండదని అన్నారు. హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, ఏజెంట్ రెండేళ్ల ప్రయాణం అన్నారు. నేను, సురేందర్‌రెడ్డిగారు కలిసినపుడు ఏదో క్రేజీ చేసేద్దామనుకున్నామని క్రేజీగానే చేశామన్నారు. ఏజెంట్ నాకు నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. అనిల్‌సుంకర గారు ఈచిత్రానికి బ్యాక్‌బోన్ అన్నారు. ఎంతగానో సపోర్ట్‌చేశారన్నారు. ఏప్రిల్ 28న థియేటర్లలో కలుద్దాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సురేందర్‌రెడ్డి, సాక్షి వైద్య, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,నిర్మాత అనిల్ సుంకర, డినో మోరియా తదితరులు మాట్లాడారు.

## ఇది ప్రేక్షకుల విజయం: 'విరూపాక్ష' సక్సెస్‌మీట్‌లో సాయిధరమ్‌తేజ్

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక.. సంయుక్తా మీనన్ కథానాయికగా నటించింది.. కార్తీక్ చందు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బాపినీడు బి సమర్పణలో బివిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు. ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ విజయం అందుకుంది.. ఈసందర్భంగా తాజాగా సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు.. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, విరూపాక్ష సినిమా సక్సెస్



నాదో, మా టీమ్‌దో కాదని, మన ఆడియెన్స్‌ది అన్నారు. గత ఏడాది కొన్ని సినిమాలకు జనాలు రాలేదని, ఎందుకంటే వాళ్లు మాకు ఛాలెంజ్ విసిరారని, మేం థియేటర్లకు రావాలంటే అలాంటి సినిమాలు మీరు చేయండని చెప్పారన్నారు. ఆ ఛాలెంజ్‌కు అన్సరే విరూపాక్ష అన్నారు. దయచేసి అందరూ థియేటర్లకు వచ్చి సిఇమాచూడండని రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు.. ఈసినిమా మన ఫిల్మ్ ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ సక్సెస్ అన్నారు. సినిమాలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు థాంక్స్ అన్నారు. పాన్‌ఇండియాస్థాయిలో ఈచిత్రాన్ని తీసుకెళ్లటానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ హీరోని సింగిల్ సిటింగ్‌లో ఓకే చేసిన దర్శకుడు కార్తీక్‌కు అభినందనలు అన్నారు. కార్యక్రమంలో గోపీచంద్ మలినేని,చిత్ర దర్శకుడు కార్తీక్ దండు, హీరోయిన్ సంయుక్తా మీనన్, సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్, సినిమాటోగ్రాఫర్ శ్యామ్ దత్, నటీనటులు సోనియా సింగ్, అజయ్, బ్రహ్మాజీ, రవికృష్ణ, కమల్ కామరాజు, సాయిచంద్, తదితరులు మాట్లాడుతూ, ఈచిత్రం సక్సెస్ పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## 'యూనివర్సిటీ' త్వరలో



టెన్త్ పరీక్ష పేపర్ లీకేజీలు, గ్రూప్–1,2 వంటి ఉద్యోగ పరీక్షల్లోనూ పేపరు లీకేజీలుఇలా అయితే విద్యార్థుల భవిష్యత్ ఏంకావాలి? నిరుద్యోగుల జీవితాలు ఏమైపోవాలి? లంబకోణాలు నేర్పిన వాళ్లేకుంభకోణాలు జేస్తూ ఉంటే రెక్కలు తెగిన జ్ఞానపావురాలు విలవిలకొట్టుకుంటూ ఊపిరాడక గింజ కుంటుంటే ఈ విద్యావ్యవస్థ, ఈ ఉద్యోగవ్యవస్థ నిర్వీర్యం కావాలా? కాకూడదు. మనది నిరుద్యోగభారతం కాదు.. ఉద్యోగభారతం కావాలి.. అనిచాలా చెప్పే చిత్రమే ఈ యూనివర్సిటీ.. ఈచిత్రానికి గద్దర్ పాటలు అందించారు..నిస్సార్, మోటపలుకులు రమేష్, వేల్పుల నారాయణ, గాయకులు గద్దర్, సాయిచరణ్, గోస్కుల రమేష్, పల్లె నరసింహం పాడారు.. ఆర్.నారాయణమూర్తి, నూతనతారాగణం నటించించారు. ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే, మాటలు, సంగీత, దర్శకత్వంతోపాటు నిర్మాతగా ఆర్ నారాయణమూర్తి వ్యవహరిస్తున్నారు.

## దీపావళి కానుకగా 'అయలాన్'



శివకార్తికేయన్, రకుల్‌ప్రీత్‌సింగ్ జంటగా రూపొందుతున్న పాన్‌ఇండియా సినిమా అయలాన్.. ఆర్.రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. కేజెఆర్ స్టూడియోస్, 24ఎఎం స్టూడియోస్ పతాకాలపై కోటపాడి జె.రాజేష్, ఆర్‌డి రాజా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆస్కార్ పురస్కార గ్రహీత లెజెండరీ సంగీత దర్శకుడు ఎఆర్ రెహమాన్ సంగీతంఅందిస్తున్నారు. అయలాన్ అంటే ఏలియన్ అని అర్థం.. తాజాగాఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇంతకు ముందు కొన్ని సైన్స్‌ఫిక్షన్ మూవీస్ వచ్చాయి.. అయితే ఇలాంటి ఎలియన్ ఓప్రధానపాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రాలేదు.. దీపావళి కానుకగా అయలాన్‌ను ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిల, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నట్టు నిర్మాత కోటపాడి జె.రాజేష్ తెలిపారు.. ఈఏడాది నవంబర్‌లో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.. అనంతరం ఆయన మాట్లాడుతూ మేం ఎంతో ప్రేమతో,మనసుపెట్టి చేసిన చిత్రమన్నారు.. ఈజర్నీలోమాకు కష్టాలు ఎదురైనప్పటికీ ధైర్యాన్ని కోల్పోలేదన్నారు. పట్టుదలతోసినిమా చేశామన్నారు. ఇపుడు విడుదల తేదీని అనౌన్స్ చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతో మద్దతు ఇస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. వారి అంచనాలకు మించి ఉంటుందన్నారు.. ఇషా కొప్పికర్, ఈసినిమాలో ప్రధాన పాత్ర పోషించినట్టు తెలిపారు. నీరన్‌షా అయలాన్‌కు వర్క్‌చేశారన్నారు.

# రక్తదానంలో రికార్డులకెక్కింది....



రక్తదానం ఇది ఎంత పవిత్రమైనదో అంత గొప్పది కూడా. మనలో చాలామంది ఎన్నోసార్లు రక్తదానం చేశామని గర్వంగా చెప్పుకొంటారు. కానీ ఓ బామ్మ మాత్రం తన జీవితకాలమంతా రక్తదానం చేస్తూ చేస్తూ ఎంతోమంది ప్రాణాలు నిలిపారు. ఆమే కెనడాకు చెందిన జోసఫిక్ మిచలుక్. తాజాగా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డునూ సాధించిన ఈ బామ్మ విశేషాలేంటో తెలుసుకుందాం..

తనకు 22 ఏళ్ల ఉన్నప్పటి నుంచి రక్తదానం చేయటం మొదలుపెట్టారు జోసఫిన్. ఈమెకు నలుగురు పిల్లలు. అందరూ ఆడపిల్లలే. గర్భంతో ఉన్నప్పుడు, ఆ తరువాత ఏడాది రక్తమివ్వకూడదు. అలా నలుగురు పిల్లలకూ జన్మనిచ్చేక్రమంలో సుమారు ఎనిమిదేళ్ల రక్తదానం చేయలేదు. మధ్యలో ఆమె కొన్ని రకాల సర్జరీలు చేయించుకోవాల్సి వచ్చింది. థైరాయిడ్ సమస్యతో మరో మూడేళ్లపాటు రక్తదానానికి దూరమయ్యారు. ఇప్పుడు ఈమె వయసు 76 ఏళ్లు. ఈ ఆరు దశాబ్దాల్లో ఈమె ఏకంగా 203 యూనిట్లు (96,019 లీటర్ల) రక్తాన్ని దానం చేశారు. గతేడాది సెప్టెంబరు 30న 203వ సారి రక్తదానం ఈ ఘనత సాధించారు.

**అక్క ఇచ్చిన స్ఫూర్తితో..** తొలిసారి నా సోదరి కల్గరీతో కలిసి రక్త దానం చేయటానికి వెళ్లాను. అప్పటి నుంచి క్రమం తప్పకుండా దానం చేస్తూనే ఉన్నాను. ఇతరులకు ప్రాణదానం చేస్తున్నాననే భావన నాకు ఎంతో సంతోషాన్నిచ్చేది. రక్తమున్నది ఇతరులకు ఇవ్వడానికేనని భావిస్తాను. దాన్ని అవసరమైన వాళ్లకు అందిస్తున్నా. రికార్డు వస్తుందని నేనెప్పుడూ ఈ పని చేయలేదు. గుర్తింపు కోసం అంతకన్నా కాదు. నాకు చేతనైన సాయం చేస్తున్నానంతే దీన్ని ఇక ముందూ కొనసాగిస్తా అంటారు జోసఫిన్. తాను ఇవ్వడమే కాదు మరెందరినో రక్తదానం చేయమంటూ ప్రోత్సహిస్తుంటారు కూడా. ఈమె రక్త నమూన 0 పాజిటివ్. ఎక్కువ మందికి అవసరయ్యే రక్త నమూన ఇది. ఎనిమిది పదుల వయసులోనూ రక్తదానాన్ని ఆపలేదు ఈ బామ్మ. ఇప్పటికీ ఏడాదిలో నాలుగు సార్లు రక్తదానం చేస్తున్నారు. మన దేశానికి చెందిన మదుర అశోక్‌కుమార్ తన జీవిత కాలంలో మొత్తం 117 యూనిట్లు రక్తదానం చేసి నెలకొల్పిన రికార్డును జోసఫిన్ అధిగమించారు. ❑

నేడు శ్రీరామానుజుని జయంతి

# లక్ష్మణుడు రామానుజుడై, జగద్గురువై !



తమిళనాడులో దక్షిణ భారతదేశంలోని శ్రీ పెరుంబుదూరు, అనీ భూతపురమనీ అరుణారణ్యము అనీ అంటారు. శంకరుడు దిగంబరుడై నాట్యం చేస్తూ ఉంటే భూతములు పరిహాసాస్పందంగా నవ్వినారట శివుడు కోపించి అధోలోకంలోకి వారిని శాపగ్రస్తుల్ని చేసి తోసేసారట. శాపం నుంచి విముక్తి కోసం ఆ భూతములు ఈ అరుణారణ్య క్షేత్రంలో ఎన్నో సంవత్సరాలు తపస్సు చేస్తే శ్రీమన్నారాయణుడు ప్రత్యేక్షమై మిమ్మల్ని శివుడు అనుగ్రహిస్తాడని వరమిచ్చాడు నేను ఇక్కడ నివసిస్తాను ఈ ప్రాంతాన్ని నివాసయోగ్యమైన పురంగా నిర్మించండి అని ఆ భూతాలను శ్రీహరి ఆదేశిస్తారు. భూతములు నిర్మించిన పురమంటూ దీనికి భూతపురం అనే పేరు వచ్చింది.

శ్రీ పెరుంబూదూరు కంచీపురం జిల్లాలో చెన్నయ్‌కి సమీపంలో ఉన్న పురాతనవమైన ఆలయం రామానుజుని అవతార స్థలం (ఇక్కడ రాజీవ్ గాంధీని టెర్రిస్ట్ చంపిన స్థలంలోనే స్మారక నిర్మించారు. ఆ ప్రాంతంలోనే రామానుజుని దేవస్థానం స్థలాన్ని కూడా కేటాయించారు) రామానుజులు ప్రధాన ఆలయం ఎదుట విశాలంగా ఉన్న మండపంలో 1017లో జన్మించారు. ఆయన జన్మించిన చిత్రా నక్షత్రాన ( ఏప్రిల్ మే నెలల కాలంలో) చిత్తిరై ఉత్సవం చేస్తారు. ఆసూరి కేశవసోమయాజి అనే శ్రీవైష్ణవస్వామి. యామునా చార్యుల శిష్యుడు శ్రీశైలపూర్ణుడు (తిరుమలనంబి) వీరి చెల్లెలు కాంతిమతిని ఆయన వివాహం చేసుకున్నారు. స్థిరమైన బుద్ధి మితభాషణము నిత్యానుసంధాన లక్షణాలతో కూడిన అత్యంత నిష్ఠాగరిష్ఠులు కేశవ సోమయాజి నీతిమంతుడు అసత్య మాడడు ఆయన నిరంతరం వారి నామస్మరణమే సాగిస్తూ ఉంటారు. కాని ఆ జంట సంతానంలేక పరితపిస్తున్నారు. నోములు వ్రతాలు నిర్వహిస్తున్నారు. జపాలు తపాలు చేస్తున్నారు పెద్దలు సూచిస్తేచంద్రగహణసమయంలో సముద్ర స్నానం కూడా చేశారు. ఆ తరువాత అనేక దానధర్మాలు చేశారు.

**పుత్రకామేష్టి.....** చెన్నై నగరంలో దివ్యదేశమైన తిరువళ్లికేన్ ఉంది. అక్కడ కైరవిణి పుష్కరిణిలో స్నానం చేశారు. అక్కడ వెలసిన పార్థ సారధి పెరుమాళ్‌కు పూజలు చేశారు. అక్కడే పుత్రకామేష్టి యాగాన్ని కూడా చేసినారు. పార్థుడికి గీత బోధించి జగద్గురువైన పార్థసారథి కరుణతో కేశవసోమయాజి కాంతిమతీ దంపతుల సంతానరూపంలో మరొక జగద్గురువు రాబోతున్న శుభ ఘడియలు అవి. దశరథుడి తరువాత పుత్రాకమేష్ఠి యాగాన్ని కేశవసోమయాజులే చేసినట్టు కనిపిస్తుంది. పుత్రకామేష్ఠి యాగం తరువాత రాముడు జన్మించినట్టే కాంతిమతీ కేశవులకు రామానుజుడు పింగళి నామ సంవత్సరం వైశాఖ మాసం శుద్ధపంచమి, గురువారం కర్కాటక లగ్నం మధ్యాహ్నం ఆర్ద్రా నక్షత్రంలో జన్మించినాడు. అది నవవసంతం. **శ్లోకం :** మేషార్ద్ర సంభవం విష్ణోర్దర్శన స్థాపనోత్సుకం తుండీరమండలే శేషమూర్తిం రామానుజం భజే..

(**అర్థం:** మేషం ఆర్ద్ర నక్షత్రంలో పుట్టి విష్ణువును చేరే మతాన్ని నిర్ధారించిన వాడైన రామానుజుడినే భజిస్తాను !

శ్రీ కృష్ణుడి అవతారం ముగిసి ద్వాపరయుగం అంతరించింది కలియుగం అరంభమైంది కలియుగంలో ఆధర్మం విజృంభిస్తున్నది పరీక్షిత్తు జనమేజయుల తరువాత ధర్మపాలన కరువైపోయింది. వేదాలను పరిహసించి వ్యతిరేకించి ధర్మం తప్పి చరించే వితండ వాదాలు మతాలు పెరిగిపోయాయి. విచ్చలవిడి జీవనం సామాన్యమైంది. నాస్తికుల ఆగడాలకు అంతులేదు. ఆస్తికులు అవమానాల పాలవుతున్నారు. నైతిక విలువలు సన్నగిల్లి కలికాలపు పోకడలు వీరవిహారం చేస్తున్నాయి. శ్రీమన్నారాయణుడు ఏం చేయడమా అని ఆలోచిస్తున్నాడు.

మనకు కనిపించే దృశ్యమానమైన జగత్తు మాత్రమే సర్వం కాదు ఈ పృథ్వీ ప్రకృతి మండలానికి ఆవల సప్తావరణల మీదట అప్రాకృతమైన విలక్షణమైన పరమపావనమైన ప్రదేశం ఒకటుంది. ఆ దివ్య ప్రదేశాన్ని శ్రీవైకుంఠమని అంటారు అది క్షతిలేని నిత్యవిభూతి అక్కడికి చేరిన జీవులకు మళ్లీ పుట్టుక ఉండదు. వారిని ముక్తులని అంటారు అక్కడ నారాయణుని ప్రేమ వలె విరజానది అనునిత్యం ప్రవహిస్తూనే ఉంటుంది. ముక్తజీవి ఆ నదిలో స్నానం చేస్తే ఆత్మకు అంటియున్న సూక్ష్మశరీరపు వాసనలన్నీ తొలగిపోయి దివ్యశరీరం వస్తుంది. అక్కడ ఇరమ్మదమనేసరస్సు దాని ప్రక్కన అశ్వత్థ (రావి) వృక్షం కూడా ఉన్నాయి. అక్కడ ముక్తులతో పాటు నిత్యసూరులు ఉంటారు. నిత్యులు (నిత్యసూరులు) అంటే నిరంతరం నారాయణుని సేవించే అనంతుడనే మహాసర్పము గరుడడు విష్వక్సేనుడు మొదలైన వారు అక్కడ నివసిస్తుంటారు. నారాయణుడు శయనించినపుడు మెత్తని పరుపుగానూ కూర్చున్నపుడు మంచి ఆసనంగానూ హరి ప్రతికదలీకకు అనుగుణంగా తనను తాను అనుగుణంగా మార్చుకుంటూ ఉండే ఆ అనంతడు అత్యంత ప్రియసేవకుడు అంతులేనంతగా విస్తరించగల శక్తిమంతుడు కనుక ఆ మహాసర్పాన్ని అనంతుడని అంటారు. మొట్ట మొదటి శేషుడు కనుక ఆదిశేషుడనీ అంటారు.

**చింతాక్రాంతుడైన శ్రీహరి....** ఆ వైకుంఠనగరిలో ఏముంటాయో ఏ విధంగా ఉంటాయో చెప్పడం కష్టం అదొక ఆనందవనం.. ఆనంద నిలయం అమృత సరస్సులు, మనోహరమైన ఉద్యానవనాలు కాంతి పుంజాల తోరణాలు నిర్మలమైన సుగంధ వాయువులు అపురూపమైన ఫలవృక్షాలు, బంగారు మేడలు రత్న ఖచిత ప్రాకారాలు ఆలయాలు మంటపాలు గోపురాలతో అలరాలే సువిశాల ప్రదేశం ఆ వైకుంఠంలో మణిమయమైన వేయి స్తంబాల మంటపంలో దివ్య చందన సుగంధాల మధ్య తనకు పరుపుగా అమరిన అనతునిపై హరి శయనించి ఉన్నాడు. ఆ హరి పసుపుపచ్చని పట్టు వస్త్రాలు ధరించి ఉన్నాడు. (పీతాంబరుడు) ఓ పక్కన భూదేవి మరో పక్క శ్రీదేవీ ఉన్నారు. అతను నాలుగు చేతులలో శంఖు చక్ర గదాయుధాలు ధరించి మరో చేత పద్మం పట్టుకుని ఉంటాడని పురాణాలు వర్ణిస్తూ ఉంటాయి. ఆనందం తప్ప మరేదీ ఉండని ఆ మహాలోకంలో నారాయణుడు ఉన్నా మనసులో విచారం వారి వదనంలో ప్రతిఫలిస్తున్నది విచారవదనాన్ని గమనించి అనంతుడు ఏమిటి స్వామీ చింతాక్రాంతులైనారు? అనడిగారు. ఈ మానవులకు మంచి కోసం ఇచ్చిన శరీరాన్ని బుద్ధిని మంచికి ఉపయోగించడం లేదే ఇతరుల స్త్రీలను సంపదలను హరించడానికి వినియోగిస్తున్నారే పరమ స్వార్థపరులై పరమపదాన్నే మరిచారే అని హరి ఆలోచిస్తున్నాడు ఆ విషయమే అనతుడికి వివరిచారు.

**హరి :** దేహమే ఆత్మఅనుకునే అజ్ఞానులకు బుద్ధి వక్రీకరించి దుర్మార్గంలో జీవించే మూఢులకు జ్ఞానోదయం కలిగించడం ఎలా అని మధనపడుతున్నాను.





**అనంత :** సంభవామియుగేయుగే అంటూ ధర్మ సంస్థాపనకు సంభవిస్తారు కదా స్వామీ మళ్లీ అవతరించే సమయం ఆసన్నమయినట్టున్నది కదా !

**హరి :** ఈసారి నేను కాదు నీవు పుడమిలో అవతరించాలి. ఓ రెండొందల సంవత్సరాలు జీవులను ఉద్ధరించి మరలి రావాలి!

**అనంత:** స్వామీ మిమ్మల్ని విడిచి రెండు శతాబ్దాలా? అయిన నేనేం చేయగలను రామావతారంలో లక్ష్మణుడిగా మీ వెంటే ఉన్నాను. మీరు శ్రీకృష్ణుడైనపుడు బలరాముడిగా కాపాడుకున్నాను. మీరు లేకుండా నేను భూమిపై నిలువలేను. మీరు లేకుండా మీవలె మహాయుద్ధాలు చేయగలనా మీరు శంఖ చక్రగదాశార్ఙ్గధరులు నాకా ఏ ఆయుధాలూ లేవు.

**హరి:** అనంతా, ఇప్పుడు యుద్ధాలతో పనిలేదు. ఆయుధాల అవసరమే లేదు. నీవు వేనోళ్లతో విజ్ఞానం పంచాలి. నీ వేయిపడగలతో ఆధ్యాత్మిక జ్ఞాన కాంతులు విరజిమ్మాలి. వైకుంఠానికి నిచ్చెనలు వేయాలి. పాపాత్ములను కడిగి పరాత్మునివైపు నడిపించాలి. నీవే ఆచార్యుడివై వెళ్లాలి. బోధకుడవై సాధించాలి. నీకు జ్ఞానమే ఆయుధం జీవులను పంచ సంస్కారములతో సంస్కరించు నాయనా నారాయణుడికన్న గురువే గొప్పయని నీవు జీవించి చూపాలి. యాగాలు చేయాలని, కఠినమైన తపస్సులు చేయాలని కష్టాలు పెట్టకూడదు. భూరి దానాలు చేయాలనే సంక్లిష్టమైన నిర్బంధాలు బాధలు ఏమీ లేకుండా శరణుతో సులభమైన తరుణోపాయములు నీవు చెప్పవలసి ఉంటుంది ఆచార్యుని సేవతోనే జ్ఞాన సముపార్జనతోనే హరి లభిస్తాడని నీవు వివరించాల్సి ఉంటుంది. నా నిత్యవిభూతికి నీవెవరిని పంపినా కాదనను. నన్ను కాదని నిన్నాశ్రయించినా నాకు ఆనందమే. బద్ధుడైన జీవిని బాగుచేయడానికి నీ మాట ఏదయినా నామాటే. నిన్ను కాదని నేనెవరకీ మోక్షమీయను, నీకిష్టుడే నాకిష్టుడు నీ మాటే నామాట నీమతమే నా మతము నీ మంత్రమే నా మంత్రము, నీ ధ్యానమే నా ధ్యానము నీకు నాకు మధ్య బేధమే లేదు. నిన్ను ఆశ్రయించిన వారి పక్షాన నీవు శరణాగతి చేసినా నాకు సమ్మతమే. నీవారు నావారనే బేధము చూపను. భవబంధాలతో చిక్కుకున్న ఈ బద్ధుడు ఏ విధంగానైనా బాగుపడితే ఇక నాకు కావలసిందేముంది? అని నారాయణుడు వివరించాడు. ఇది చాలా విశేషం మోక్షాధికార ముద్రను హరి అనంతుడికి ఇచ్చారన్నమాట. అంటే అనంతుడి ఆజ్ఞ లేకుండా మోక్షం ఎవరికీ దొరకదు. దీన్ని ఉభయ విభూతి నిర్వహణాధికారం అంటారు. విభూతి ద్వయాధిపత్యం రామానుజుడై ఆదిశేషుడు అవతరాండానికి హరి ఆదేశించాడు. కుమారుడు ఉదయించాడని కేశవ సోమయాజి ఆనందించి భూతపురములో ఇంటింటికీ చెరుకు మొక్కలు పంపించినాడు. తిరుమలలో నున్న తన బావమరిది శ్రీ శైలపూర్ణులకు (పెరియ తిరుమలై నంబి) పుత్రోదయ శుభవార్త పంపినాడు మేనల్లుడిని పరికించాడు. అతని అమితమైన తేజస్సులో మేనమామకు అద్భుతమైన భవిష్యత్తు దర్శనమైంది. గ్రహచార లక్షణాలను పరిశీలించాడు. ఇతను సామాన్యుడు కాదని శ్రీశైలపూర్ణుడు ఊహించాడు. చెవిదాకా విస్తరించిన కన్నులు ఈతను కంటితోనే వింటాడా ఏమి? తల మీద విష్ణుపాదముల గుర్తుల వలె ఉన్నాయి ఇది మహాసర్పలక్షణం. ఈతనెవరు? నమ్మాళ్వార్ చెప్పిన భవిష్య దాచార్యుడు ఇతడేనా? కన్నులు అశ్రుపూరితములైనాయి. లక్ష్మణుడి జన్మించిన లగ్నంలో పుట్టినవాడు కనుక లక్ష్మపుడనీ రామానుజుడనీ (రాముని తమ్ముడు) నామకరణం చేశారు. అదే సమయంలో మధురమంగళంలోని కాంతిమతి చెల్లెలు దీప్తిమతి, కమలనయనభట్టులకు పుత్రుడు జన్మించాడు. అతనికి మేనమామ గోవిందుడని నామకరణం చేశారు. ఆ తరువాత లక్ష్మ ణుడు రామానుజుడై జగద్గురుపై ఈ ప్రపంచానికి ఆచార్యుడైనారు. హరి ఆజ్ఞను అనంతుడు వేయిపడగలు వంచి శిరసావహించాడు !

**- మాడభూషి శ్రీధర్**



# జుట్టుకి అరటిపూత

జుట్టుకి తగిన పోషణ, సంరక్షణ ఉన్నప్పుడే .. ఆరోగ్యంగా అందంగా ఎదుగుతుంది. ఇందుకోసం ఖరీదయిన సౌందర్య ఉత్పత్తులే వాడక్కర్లేదు. రోజూ మనం తినే అరటిపండే చాలు. ఇది ఎలా ఉపయోగపడుతుంది అంటారా?

- ఒక అరటిపండుని గుజ్జుగా చేసుకుని అందులో గుడ్డులోని తెల్లసొన, చెంచా నిమ్మరసం కలిపి బాగా మెత్తగా చేయాలి. దీనికి అరకప్పు పెరుగు కలిపి కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించాలి. ఆరాక తలస్నానం చేస్తే సరి. పొడిబారిన జుట్టు పట్టుకుచ్చులా మారుతుంది.
- బాగా మగ్గిన అరటిపండు ఒకటి తీసుకుని గుజ్జులా చేసుకోవాలి. అందులో చెంచా చొప్పున కొబ్బరి, అలివ్‌నూనె కలిపి తలకు పూతలా వేసుకోవాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు చేయాలి.
- జుట్టు ఎక్కువగా రాలుతోందా.. కప్పు అరటిపండు గుజ్జులో రెండు పెద్ద చెంచాల కలబంద గుజ్జు కలిపి తలకు పట్టించండి. ఆరాక తలస్నానం చేస్తే సరి. ఇందులోని పోషకాలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి,. ❑

# పిల్లలు సెలవుల్లో ఉల్లాసంగా..



**సెలవులొస్తున్నాయంటే అమ్మలు ముందే భయపడిపోతుంటారు. పిల్లల అల్లరి అలా ఉంటుంది మరి. ఇలాంటప్పుడు వేసవి మొత్తానికి ఒక వ్యాపకం లాంటిది ఇచ్చి వారిని బిజీగా ఉంచండి. అప్పుడు అమ్మలు కూడా ప్రశాంతంగా ఉండొచ్చు.**

- పరీక్షలు ముగింయడంలోనే డ్యాన్స్ స్కూళ్లు తెరుచుకుంటాయి. నృత్యాన్ని పిల్లలు కూడా ఇష్టపడతారు. వీలైంతే వారిని అందులో చేర్పించండి. ఇది చిన్నారులకి తగిన వ్యాయావం అందించడమే కాదు వారి రోజునీ ఉల్లాసంగా గడిచిపోయేలా చేస్తుంది.
- పిల్లలకు మట్టిలో ఆడుకోవడం చాలా ఇష్టం. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో మట్టిలో ఆడుకుంటే అనారోగ్యానికి గురవుతారనే భయంతో మట్టిలో చేతులు పెట్టనివ్వం. అలాంటప్పుడు మార్కెట్‌లో రంగు రంగుల క్లే కిట్‌లు దొరుకుతున్నాయి. వాటిని కొనిచ్చేయండి. బుద్ధిగా కూర్చొని వాటితో నచ్చిన బొమ్మలు చేసుకుంటుంటారు.
- గ్యాడ్జెట్స్‌తో ఆడుకోవటం, కంప్యూటర్‌పై పని చేయటాన్ని కొందరు పిల్లలు ఇష్టపడతారు. ఇలాంటి వారికి కంపోజింగ్, స్టిటమ్‌పై అవగాహన వచ్చేందుకు క్లాసులు చెప్పించండి. వారి సమయమూ సద్వినియోగమవుతుంది. ఇలా నేర్చుకుంటారు. ❑

# వేసవిలో ఈ పండు తప్పక తినాలి..



సీజన్‌ను బట్టి మన జీవన శైలిలోనూ కొన్ని మార్పులు చేసుకోవాలి. ప్రత్యేకించి వేసవిలో శరీరానికి చలువనిచ్చే పండ్లను, కూరగాయలను ఆహారంలో తప్పకుండా భాగం చేసుకోవాల్సిందే. కాలానుగుణంగా లభించే పండ్లను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయులు పెరగడమే కాకుండా కాలక్రమేణా రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇక ఎండ వేడిమి నుంచి శరీరానికి తక్షణ శక్తినందించే పండ్లు ఎన్నో ఉన్నప్పటికీ తర్బూజా ప్రత్యేకత వేరు.

**పోషకాలు పుష్కలం..**

ఈ పండులోని వివిధ పోషకాలు శరీరంలో నీటి స్థాయులను పెంచి డీహైడ్రేట్ కాకుండా కాపాడతాయి.

- ఫైబర్ మలబద్ధకం, మూత్ర సంబంధ సమస్యలు, అలసట, రక్తపోటు సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
- ఫోలిక్ యాసిడ్ యాంటీ కోయాగ్యులెంట్ ఫ్యాక్టర్‌గా పనిచేసి రక్తనాళాల్లో గడ్డకట్టిన రక్తాన్ని కరిగించడంలో సహాయపడుతుంది. కండరాల నొప్పులు కూడా తగ్గిస్తాయి.
- తర్బూజాలో విటమిన్-ఎ కూడా అధికంగా ఉంటుంది. ఇది కంటి సమస్యలను దూరం చేయడమే కాకుండా కంటి చూపు సామర్థ్యాన్ని పెంచుతుంది.
- క్యాలరీలు తక్కువగా ఉన్న ఈ పండును ఆహారంలో భాగం చేసుకుంటే చర్మ సంబంధ సమస్యలు దూరమవడం తోపాటు అధిక బరువు కూడా నియంత్రణలోకి వస్తుంది.

ఇన్ని ప్రయోజనాలున్నందుకే సమ్మర్‌లో ఈ పండు కచ్చితంగా డైట్‌లో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు. ❑

# చెమటకాయలకు చెక్..

**చెమటకాయలు రాకుండా ఉండాలంటే...**

వేడి ఎక్కువగా ఉండే సమయాల్లో నీళ్లు బాగా తాగాలి. శరీరానికి పట్టినట్లుగా ఉండే దుస్తులు కాకుండా వదులుగా ఉండే దుస్తుల్ని ధరించాలి. చర్మాన్ని ఎప్పుడూ తాజాగా ఉంచుకోవాలి. అలాగే స్నానానికి రసాయనాలు ఎక్కువగా ఉండే సబ్బులు ఉపయోగించకూడదు. కొంతమంది చర్మం పొడిబారిపోతోంది కదా అని రకరకాలు క్రీమ్స్, ఆయిల్స్ ఉపయెగిస్తారు. కానీ అవి చెమటకాయల్ని అరికట్టవు. పైగా చర్మంపై ఉండే స్వేద గ్రంథుల్ని మూసేసి చెమట బయటికి రాకుండా చేస్తాయి. ఇది చర్మానికి అంత మంచిది కాదు. పడుకునే గదిలో చల్లగా, బాగా గాలి ఆడేలా వెంటిలేషన్ ఉంచుకోవాలి. . వాతావరణంలో వేడి ఎక్కువగా, ఉన్నప్పుడు చల్లగా ఉండే లేదా గాలి ఎక్కువగా ప్రసరించే ప్రదేశంలో ఉండటం మంచిది.

**ఐస్‌క్యూబ్స్‌తో ఉపశమనం...**

సాధారణంగా శరీరం నుంచి స్వేద గ్రంథుల ద్వారా చెమట బయటికి వస్తుంది. కానీ ఎక్కడైనా ఈ గ్రంథులు మూసుకుపోతే చెమట బయటికి రాలేక శరీరంపై ఎర్రగా ఉండే చిన్న చిన్న దద్దుర్లు ఏర్పడతాయి. ఇంట్లో ఉండే పదార్థాలతో చెమటకాయల్ని వదిలించుకోవచ్చు. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు దాహం

తీర్చుకోవడానికి ఎలాగైతే చల్లటి పానీయాలు తాగుతామో.. అలాగే చెమటకాయలు ఏర్పడినప్పుడు కూడా చల్లటి ఐస్‌ముక్కలు శరీరానికి ఉపశమనాన్నిస్తాయి. చిన్న చిన్న దద్దుర్లు ఏర్పడతాయి. ఇంట్లో ఉండే పదార్థాలతో చెమటకాయల్ని వదిలించుకోవచ్చు. వేడి ఎక్కువగా ఉన్నప్పుడు దాహం



తీర్చుకోవడానికి ఎలాగైతే చల్లటి పానీయాలు తాగుతామో. అలాగే చెమటకాయలు ఏర్పడినప్పుడు కూడా చల్లటి ఐస్‌ముక్కలు శరీరానికి ఉపశమనాన్నిస్తాయి. చిన్నచిన్న ఐస్‌ముక్కల్ని ఎర్రగా ఉన్న చెమటకాయలపై రుద్దాలి. ఇలా చేయడం వల్ల మంట తగ్గిపోయి తద్వారా చెమకాయలూ తగ్గుతాయి.

**వేపాకుతో.....** కొన్ని వేపాకుల్ని తీసుకుని నీళ్లు పోస్తూ మెత్తటి పేస్ట్‌లా నూరుకోవాలి. ఈ పేస్ట్‌ని చెమట కాయలున్న చోట పూసి.. పూర్తిగా ఆరనివ్వాలి. వేపలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాల వల్ల శరీరంపై ఉండే క్రిములు నాశనమై తక్షణ ఉపశమనం లభించడంతో పాటు ఏవైనా ఇతర చర్మవ్యాధులుంటే కూడా తొలగిపోతాయి.

**చందనంతో చల్లదనం....** చందనం పొడి, కొత్తిమీర పొడి.. ఈ రెండింటినీ ఒక్కోటి రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున తీసుకుని.. ఇందులో రెండు నుంచి మూడు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ వేసి మృదువైన పేస్ట్ వచ్చే వరకు బాగా కలపాలి. ఈ పేస్ట్‌ని చెమట కాయలున్న చోట పూయాలి. ఆరిపోయిన తర్వాత చల్లటి నీటితో శుభ్రంగా కడిగేయాలి.

**నిమ్మరసంతో....** నిమ్మరసం ఎక్కువగా తాగడం వల్ల చెమటకాయలు తగ్గిపోవడమే కాదు.. శరీరానికి కూడా చలువ చేస్తుంది. రోజుకు నాలుగు గ్లాసుల నిమ్మరసం తాగితే ఈ సమస్య నుంచి త్వరగా ఉపశమనం పొందవచ్చు.

**కలబంద గుజ్జుతో...** కలబంద గుజ్జును చెమటకాయలుండే చోట పెట్టి కాసేపు అలా ఉంచాలి. తర్వాత చల్లటి నీటితో స్నానం చేస్తే చక్కటి ఫలితం ఉంటుంది. ❑

# టిఫిన్‌కి సమయం లేదా..

**మనలో చాలా మంది పనుల్లో పడి టిఫిన్ తినకుండా ఒకేసారి భోజనం చేయొచ్చులే అనుకుంటారు. ఇలా చేస్తే ఎసిడిటీ, అల్సర్లు లాంటి అనారోగ్యాలు దాడి చేస్తాయట. టిఫిన్ చేసుకొనే సమయం లేని వాళ్లు ఇవి ప్రయత్నించండి..**

- పెసలు, సెనగలు, పల్లీలు లాంటివి పొద్దున్నే నానబెట్టి రాత్రిపూట నీళ్లు పారబోసి అలా ఉంచేస్తే సరి. ఈ మొలకెత్తిన గింజల మీద కాస్త మిరియాల పొడి చల్లుకుని తినొచ్చు. ఇలా నచ్చలేదంటే తాలింపులో కొద్ది వేయించి ఉప్పుకారం వేసుకుని తినొచ్చు. ఎక్కువ వేయిస్తే పోషకాలు తరిగిపోతాయండోయ్.
- రవ్వ ఉప్మా సమయం పట్టదు. కనుక అటుకుల ఉప్మా చేసుకోవచ్చు. అంత సమయం కూడా లేదంటే వేడి పాలల్లో అటుకులు, బెల్లం వేసి తినొచ్చు.



- బ్రౌన్ బ్రెడ్ ఆరోగ్యానికి మంచిది. తీపి ఇష్టపడే వాళ్లు జామ్‌తో కారం ఇష్ట పడేవాల్లు సాస్‌తో తినొచ్చు. లేదా ఉల్లి, క్యాప్సికం, కొత్తిమీర తరిగి స్లైసుల మధ్యలో పెట్టుకుని తినొచ్చు. కాస్త నెయ్యి రాసి టోస్టర్‌లో అర నిమిషంలో వేయించి తొనొచ్చు.
- ఓట్స్‌ను నీళ్లతో ఉడికించి కొన్ని పాలు, కొద్దిగా బెల్లం వేసి తింటే పాయసాన్ని తలపిస్తుంది. తీపి ఇష్టం లేనివాళ్లు ఉడికించిన ఓట్స్ చల్లారాక మజ్జిగ కలిపి తాగొచ్చు. దీనికి రెండు నిమిషాల కంటే ఎక్కువ సమయం పట్టదు. బాదం, అంజీర్, ఖర్జూరం, జీడిపప్పు-వీటిల్లో ఏదైనా రాత్రిపూట నాలుగు నానబెట్టి పొద్దున్నే తినేస్తే శక్తి ఉంటుంది. లేదనుకుంటే అరటిపండు, యాపిల్, పండు ఖర్జూరాలు లాంటివైనా తినొచ్చు. భోజనం చేసేవరకూ ఖాళీ కడుపుతో ఉంటే మాత్రం ఆనక మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ❑

**చెలి చిట్కా**

తీపి వంటకాల్లో ఉపయోగించడానికి ఎండు ద్రాక్షలను తరగాలంటే వాటిపై కొద్దిగా బియ్యపు పిండిచల్లండి. కత్తిరించడం సులభమవుతుంది. ❑

# శ్రీలంకకు చుక్కలు చూపించిన ఐర్లాండ్





**కొలంబో:** శ్రీలంక క్రికెట్ టీమ్‌కు సొంతగడ్డపైనే పసికూన ఐర్లాండ్ చుక్కలుచూపించింది. గాలే వేదికగా సోమవారం ప్రారంభం అయిన రెండో టెస్టులో టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఐర్లాండ్ టీమ్ ఆటముగిసేసమయానికి నాలుగు వికెట్ల నష్టానికి 319 పరుగులతో నిలిచింది. ప్రస్తుతంక్రీజులో లోర్కన్ టక్కర్ 78 పరుగులుచేసి బ్యాటింగ్‌చేస్తున్నాడు. 102 బంతుల్లో పదిఫోర్లుకూడా సాధించాడు. కర్టిస్ క్యాంపర్ 64 బంతుల్లో 27 పరుగులుచేసాడు. ముగిసిన తొలిటెస్టులో మొదట బ్యాటింగ్‌చేసిన శ్రీలంక 591 పరుగులుచేయగా ఐర్లాండ్ టీమ్ రెండు ఇన్నింగ్స్‌లో 143,తోపాటు 168 పరుగులేచేసింది. వాస్తవానికి ఐర్లాండ్ ఓపెనర్లు జేమ్స్ మెక్‌కలమ్ పది, పీటర్‌మూర్ ఐదు పరుగులతో నిలిచారు. తక్కువ స్కోరుకే ఔట్ అయ్యారు. హారీ టెక్టార్ 18 కూడా నిరాశపరిచాడు. నెంబర్‌త్రీలో బ్యాటింగ్‌కు వచ్చిన కెప్టెన్ ఆండ్రూ బాల్‌బిరైన్ 163 బంతుల్లో 95 పరుగులుచేసి 14 ఫోర్లుకూడా బాదాడు. ఆతనికి పాల్ స్టిఇర్లింగ్ 74 పరుగులుచేసాడు. 133 బంతుల్లో ఆరు ఫోర్లు, మూడు సిక్స్‌లతో సపోర్టు అందించాడు. దాంతో ఈ జోడి నాలుగో వికెట్‌కి 143 పరుగుల భాగస్వామ్యం తెచ్చింది. కానీ టీమ్‌స్కోరు 232 వద్ద కెప్టెన్‌ఆండ్రూ ఔట్ అయిపోగా గాయం కారణంగా పాల్ స్టిర్లింగ్ రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. క్రీజులో సెటిల్ అయిన బ్యాటర్లు మైదానం వీడినా శ్రీలంక బౌలర్లు పుంజుకోలేదు. టక్కర్, క్యాంపర్‌ని మాత్రం ఇబ్బందిపెట్టలేకపోయారు. ఈ ఇద్దరూ ఐదో వికెట్‌కి అజేయంగా 136 బంతుల్లో 87 పరుగులు రాబట్టారు. లాస్ట్ సెషన్ చివరి 60 బంతుల్లో ఈ జంట 55 పరుగులు రాబట్టింది. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య రెండు,రమేష్ మెండిస్, అసిత ఫెర్నాండో చెరోవికెట్ తీసారు.



# ధోనీ మద్దతుతోనే చెలరేగిన రహానె

**కోల్‌కత్తా:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అజింక్యరహానె మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌కి ఆడుతున్న అజింక్యరహానె కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌పై కేవలం 29 బంతుల్లోనే ఆరుఫోర్లు, ఐదు సిక్స్‌ల సాయంతో అజేయంగా 71 పరుగులుచేసాడు. దాంతో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన సిఎస్కే నాలుగు వికెట్ల నష్టానికి 235 పరుగులుచేసింది. ఛేదనలో కోల్‌కత్తా ఎనిమిది వికెట్ల నష్టానికి 186 పరుగులేచేసింది. రహానెకి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఐపిఎల్ 2023సీజన్‌లో ఇప్పటికే ఐదు మ్యాచ్‌లు ఆడిన రహానె 199.04 స్ట్రైక్‌రేట్‌తో 209 పరుగులుచేసాడు. తాజా సీజన్‌లో ఆతని సగటు 52.25కాగా రెండు అర్ధసెంచరీలుకూడా నమోదుచేసాడు. వాస్తవానికి అజింక్య రహానెని కొన్నేళ్లుగా టెస్టుప్లేయర్‌గానే చూస్తున్నారు. ఆతనికి వన్డే టి20ల్లో కూడా ఛాన్స్ ఇవ్వడంలేదు. టెస్టుల్లోకూడా గత ఏడాది ఆతడిని దూరంపెట్టారు. కానీ ఐపిఎల్ 2023సీజన్‌లో తనలోని హిట్టర్‌ను రహానె రుజువుచేసాడు. ధోనీ ఇచ్చిన స్వేచ్ఛ, సపోర్టుతోనే రహానె రెచ్చిపోయాడని ఫ్యాన్స్ చెపుతున్నారు. ఇష్టమైన పొజిషన్‌లో బ్యాటింగ్‌కి పంపిస్తున్నాడు. వాస్తవానికి శివమ్‌దూబె నెంబర్‌త్రీలో బ్యాటింగ్ చేస్తాడు. కానీ రహానెకోసం ఆతడు తన స్థానం త్యాగంచేసాడు. ఇదే అంశం మ్యాచ్ తర్వాత ధోనీకూడా చెప్పాడు. రహానె సౌకర్యంగా ఆడే పొజిషన్‌లో బ్యాటింగ్‌కి పంపించడమే కాదు పూర్తి స్వేచ్ఛనిచ్చనట్లు తెలిపాడు. ఈ ఏడాది ఐపిఎల్ సీజన్‌లో ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. దాంతో పాయింట్ల పట్టికలోనూ ఆ జట్టు పది పాయింట్లతోటాప్‌లో కొనసాగుతోంది.

# వరల్డ్ టెస్ట్ కోసం ఐపిఎల్ వీడనున్న ఆసీస్ క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు క్రికెట్ ఆస్ట్రేలియ మాస్టర్ ప్లాన్ అమలుచేస్తోంది. ఐసిసి టైటిల్ గెలవడమే లక్ష్యంగా ఉన్న ఆసీస్ బోర్డు తమ ఆటగాళ్లనుముందుగానే ఇంగ్లండ్ పంపించే ఏర్పాట్లుచేస్తోంది. లండన్‌లోని ఓవల్ వేదికగా జూన్ ఏడు నుంచి పదకొడు తేదీలమధ్య జరిగే డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ ఆసీస్‌జట్లు తలపడుతున్నాయి. ఇంగ్లండ్ పరిస్థితులు అలవాటయ్యేందుకు రెండువారాల ముందే ఆటగాళ్లను ఇంగ్లండ్ పంపించాలని ఆసీస్‌బోర్డు నిర్ణయించింది. ఫైనల్‌జట్టుకు ఎంపికైన ఆటగాళ్లందరూ మే 20 తర్వాత ఇంగ్లండ్ చేరుకోవాలని ఆదేశించింది. ఐపిఎల్ 2023 సీజన్ కాంట్రాక్టులున్నా వదిలేసి రావాలని స్పష్టంచేసింది. ఇప్పటికే మార్నస్ లబుషేన్‌తోపాటు మరికొందరు ఆసీస్‌ప్లేయర్లు ఇంగ్లండ్‌చేరుకుని కౌంటీక్రికెట్ ఆడుతున్నారు. తద్వారా అక్కడిపరిస్థితులను అలవాటుచేసుకునే ప్రయత్నంచేస్తున్నారు. ఆసీస్ క్రికెటర్లలో ఐపిఎల్‌లో ఉన్న డేవిడ్ వార్నర్, మిచెల్ మార్ష్, గ్లెన్ మ్యాక్స్‌వెల్ జోష్ హేజిల్‌వుడ్, కామెరూన గ్రీన్, టిమ్‌డేవిడ్‌లు ఉన్నారు. వీరిలో డబ్ల్యుటిసి ఫైనల్స్ టీమ్‌లో చోటు దక్కించుకున్న ఆటగాళ్లు కామెరూన గ్రీన్, జోష్ హ్యాజిల్‌వుడ్, డేవిడ్ వార్నర్, మిచెల్‌మార్ష్‌లు మాత్రమే. ఐపిఎల్ 2023 సీజన్ ఫస్టాఫ్ ముగిసినా ప్లే ఆఫ్స్‌చేరే జట్లపై క్లారిటీలేదు. ప్రస్తుతానికి టాప్ ఫోర్‌లో సిఎస్కే, రాజస్థాన్ రాయల్స్, లక్నోసూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్‌లున్నాయి. ఈ నాలుగు జట్లలో ఆస్ట్రేలియా ఆటగాళ్లలేరు. ఒకవేళ ముంబయి, ఆర్సీబీ ప్లే ఆఫ్స్‌చేరితే ఆజట్టు కీలక ఆటగాళ్ల సేవలు కోల్పోవడం ఖాయం.

# అక్షర్‌కు షేన్ వాట్సన్ జేజేలు!



**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్ ఆల్‌రౌండర్ అక్సర్‌పటేల్‌పై ఆ జట్టు అసిస్టెంట్ కోచ్ షేన్‌వాట్సన్ ప్రశంసలు కురిపించాడు. కొన్నాళ్లపాటు మనం అక్షర్‌ను మంచిబౌలర్‌గా మాత్రమే చూసామని, తర్వాత ఆతడు బ్యాటింగ్‌లోనూ అదరగొడుతూ మ్యాచ్ విన్నర్‌గా మారాడన్నాడు. ఈ సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఆడిన ఆరు మ్యాచ్‌ల్లో ఐదింటిలో ఓటమి పాలైనప్పటికీ అక్షర్‌పటేల్ 16, 36, 2, 54, 21, 19 స్కోర్లతో తన క్లాస్ ఆటను చూపించాడని వాట్సన్ వివరించాడు. అక్షర్‌పటేల్‌ను మనం కొన్ని సంవత్సరాలుమంచి నైపుణ్యం కలిగిన బౌలర్‌గాచూసామని, దాంతో ఆతడికి ఎక్కువ అవకాశాలివ్వలేదన్నాడు. కానీ ఇపుడు పటేల్ వరల్డ్‌క్లాస్ పవర్ హిట్టర్. ఇటీవల ఆసీస్‌పై గెస్టుసిరీస్‌లో చెలరేగాడని, ఇపుడు ఐపిఎల్‌లోకూడా రాణిస్తున్నట్లు తెలిపారు. ఆతడి నైపుణ్యానికి అంకితభావానికి నిదర్శనమని అక్షర్‌పటేల్ పార్ట్‌టైమ్ బౌలర్లను కాకుండా ప్రపంచంలోని అత్యుత్తమ బౌలర్లను ఛేజ్‌చేస్తున్నట్లు చెప్పాడు. ఇక ఇషాంత్‌శర్మపైమాట్లాడుతూ ఆటగాడిగా ప్రత్యర్థిజట్టులోఉండి ఇషాంత్‌శర్మ బౌలింగ్ ఆస్వాదించానన్నాడు. ఆతనితో కోచింగ్‌స్టాఫ్‌గా పనిచేయడం నమ్మశక్యంగా లేదని ఆతడు కచ్చితంగా మాజట్టులో కీలకపాత్రపోషిస్తాడని, ఇషాంత్‌శర్మలో ఇంకా చాలా టి20 క్రికెట్ మిగిలే ఉందని షేన్ పేర్కొన్నాడు.

# టోర్నీ విజేత ఎవరో తేల్చేసిన మైఖేల్‌వాన్

**ముంబయి:** ఐపిఎల్ 2023సీజన్‌లో ఇప్పటికే లీగ్‌దశ మ్యాచ్‌లు సగం పూర్తయ్యాయి. టోర్నీలో నిలకడగా రాణిస్తున్న జట్టు ఒక్కటీ లేదు. ప్రతి టీమ్ కనీసం ఆరేడు మ్యాచ్‌లు ఆడేయగా అన్ని జట్లు కనీసం రెండు మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయాయి. దాంతో ఇపుడు ప్లే ఆఫ్స్‌కి వెళ్లే నాలుగు జట్లపైనా క్లారిటీ రావడంలేదు. అయితే వచ్చే 28న ఫైనల్‌మ్యాచ్ జరుగుతుండగా అప్పుడే టోర్నీ విజేతపై అంచనాలు పెరిగాయి. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్‌మైకేల్ వాన్ ఈ ఏడాది సిఎస్కే టోర్నీ విజేతగా నిలుస్తుందని చెప్పేసాడు. ఐపిఎల్ 2020లో కనీసం ప్లే ఆఫ్స్‌కి కూడా అర్హత సాధించలేకపోయిన చెన్నై సూపర్‌కింగ్స్‌టీమ్ ఆ తర్వాత అంటే ఐపిఎల్ 2021లో విజేతగా నిలిచింది. కానీ మళ్లీ ఐపిఎల్ 2022లో తడబడి లీగ్‌దశలోనే ఇంటిబాటపట్టింది. అయితే ఐపిఎల్ 2023సీజన్‌లోమాత్రం ఇప్పటికే ఏడు మ్యాచ్‌లు ఆడిన చెన్నై ఐదింట్లో గెలుపొంది పాయింట్ల పట్టికలో నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతోంది. ఆ జట్టు చివరిగా ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ వరుసగా ఆర్సీబీ సన్‌రైజర్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్లను ఓడించింది. కెప్టెన్‌గా సిఎస్కేని ఇప్పటికే నాలుగుసార్లు విజేతగా నిలిపిన ధోనీ ఈ ఏడాది ఐపిఎల్‌కి కూడా గుడ్‌బై చెపుతాడన్న సంకేతాలిచ్చాడు. సుదీర్ఘ కెరీర్‌ని విజేత ట్రోఫీతో ముగించాలనిచూస్తున్నాడు. టీమ్‌కూడా అదేస్థాయిలో శ్రమిస్తోంది. ధోనీ తర్వాత బెన్‌స్టోక్స్ కెప్టెన్ అవుతాడని మైకేల్ వాన్ చెప్పాడు. ఆతని తర్వాత రేసులో రుతురాజ్‌గైక్వాడ్ ఉన్నాడని తెలిపాడు. ఈనెల 27న రాజస్థాన్ రాయల్స్‌తో తదుపరి మ్యాచ్ ఆడుతుంది. 17న రాజస్థాన్‌తోతలపడిన మ్యాచ్‌లో చెన్నై టీమ్ మూడుపరుగులు తేడాతో ఓడింది. దాంతో ప్రతీకారం తీర్చుకోవాలని చెన్నై పట్టుదలతో ఉంది.

# కోహ్లీ, అనుష్క జిమ్ డ్యాన్స్..



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఆర్సీబీ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ ఐపిఎల్ 2023లో బిజీగా గడుపుతున్నాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఆర్సీబీ స్టాండింగ్‌కెప్టెన్‌గా విరాట్ కొనసాగుతున్నాడు. రెగ్యులర్ కెప్టెన్ డుప్లెసిస్ గాయంతో బాధపడుతుండటంతో మరికొన్ని మ్యాచ్‌లకు కోహ్లీయే నాయకత్వం వహించే అవకాశం ఉంది. ఈసీజన్‌లో పంజాబ్, రాజస్థాన్‌తో మ్యాచ్‌ల్లో ఆర్సీబీ సారథిగా వ్యవహరించిన విరాట్ ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ తమ జట్టుకు విజయాలను అందించాడు. వ్యక్తిగతప్రదర్శనలో కూడా విరాట్ దుమ్మురేపుతున్నాడు.కోల్‌కత్తా ఈడెన్ గార్డెన్స్ వేదికగా కెకెఆర్‌తో ఆర్సీబీ తలపడిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌కు ముందు జిమ్‌లో విరాట్ తన సతీమణి అనుష్కశర్మతోకలిసి డ్యాన్స్‌చేసాడు. ఓ పంజాబీ పాటకు వీరిద్దరూ స్టెప్పులు వేసారు. అయితే కొన్ని సెకన్లకే కాలుపట్టేయడంతో కోహ్లీపక్కకుపోయాడు. దీనితో అనుష్క ఒక్కసారిగా గట్టిగా నవ్వింది. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.

# ఎయిర్‌పోర్ట్స్‌లో అదానీకి నో జిఎస్‌టి!



**ముంబై, ఏప్రిల్ 24:** అదానీ టైం చాలా బాగున్నట్లుంది. ఇటీవల అన్ని ఆఫర్లు ఆయననే వరిస్తున్నాయి. ఎయిర్‌పోర్ట్స్ వ్యాపారంలో ఆయన చాలా పెద్ద భాగాన్ని కలిగి ఉన్న సంగతి విదితమే. ఈ క్రమంలో అదానీ సంస్థ జైపూర్ విమానాశ్రయాలన్ని ఆపరేట్ చేసే రైట్స్ పొందింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి కార్యకలాపాల నిర్వహణ అదానీకి బదలీ చేయడం వల్ల వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) నుంచి మినహాయింపు ఉందని అథారిటీ ఫర్ అడ్వాన్స్ రూలింగ్ తెలిపింది. అదానీ జైపూర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్‌కు వ్యాపార బదలీని సరఫరా 'గోయింగ్ కన్సన్'గా పరిగణిస్తున్నారా, ఆస్తుల బదలీపై జిఎస్‌టి విధించబడుతుందా లేదా అనే విషయంపై క్లారిటీ పొందటానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎఎఆర్ రాజస్థాన్ బెంచ్‌ను ఆశ్రయించింది. చట్టప్రకారం వ్యాపారాన్ని మొత్తంగా లేదా దాని స్వతంత్ర భాగంగా బదలీ చేయడం జిఎస్టీ చట్టం కింద ఒక సేవగా పరిగణించబడుతుంది. ఇలాంటి సరఫరాలకు వస్తువులు, సేవల పన్ను నుంచి మినహాయింపు ఉంటుంది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి అక్టోబరు 2021లో అదానీ గ్రూప్ జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయ కార్యకలాపాలు, నిర్వహణ, అభివృద్ధిని చేపట్టింది. ఈ విమానాశ్రయాన్ని ప్రస్తుతం 50యేళ్ల పాటు లీజుకు ఇచ్చింది. అయితే ఈ వివాదంపై 2021లో గుజరాత్ బెంచ్, ఉత్తరప్రదేశ్ బెంచ్ 2022లో ఇచ్చిన తీర్పులను రాజస్థాన్ బెంచ్ ఉటంకించింది.

# రతన్ టాటాకు ఆస్ట్రేలియా అత్యున్నత పురస్కారం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారత ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వారిలో రతన్ టాటా కూడా ఒకరని మనందరికీ తెలుసు. వ్యాపార సామ్రాజ్యంలో ఎంతపోటీ ఉన్నప్పటికీ శత్రువులు లేని ఏకైక నాయకుడు సర్ రతన్ టాటా. దేశాభివృద్ధి పరమావదిగా వ్యాపారాలను నిర్వహిస్తున్న సంస్థ టాటా గ్రూప్. ప్రఖ్యాతపారిశ్రామికవేత్త, టాటాసన్స్ చైర్మన్ ఎమెరిటస్ రతన్‌టాటాకు ఆస్ట్రేలియా అత్యున్నత పౌర పురస్కారం ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా లభించింది. భారత్‌లోని ఆస్ట్రేలియన్ రాయబారి బారీ ఓ ఫారెల్ దీనికి సంబంధించిన వివరాలను ట్వీట్ ద్వారా వెల్లడించారు. వ్యాపార దిగ్గజం, దాతృత్వం ఉన్న నాయకుడని ప్రశంసించారు. టాటా సహకారం ఆస్ట్రేలియాలో గణనీయమైన ప్రభావాన్ని చూపిందని ఆయన తెలిపారు. ఆస్ట్రేలియా-భారత్ బంధంలో రతన్ టాటా సుదీర్ఘకాలంగా చూపుతున్ననిబద్ధతకు గుర్తింపుగా ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా ప్రదానం చేయడం ఆనందంగాఉందని బారీ ఓ 'ఫారెల్ ట్వీట్టర్‌లో వెల్లడించారు. రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు ముఖ్యంగా వాణిజ్యం, పెట్టుబడులు, దాతృత్వానికి అందించిన సేవలకు ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా జనరల్ విభాగంలో గౌరవ అధికారిగా రతన్‌టాటా నియమితులయ్యారు. రతన్‌టాటాకు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగాగొప్ప గుర్తింపు దక్కడంపై టాటా పవర్ సదరన్ ఒడిషా డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్‌ఎగ్జిక్యూటివ్ రాహుల్‌రంజన్ అభిప్రాయపడ్డారు. అనేక విజయవంతమైన వెంచర్ల వెనుక రతన్ టాటా చోదకశక్తిగా నిలిచారని పేర్కొన్నారు. భారత్ టైకూన్ రతన్ టాటా ఇలాంటి అరుదైన గౌరవాన్ని పొందడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఏప్రిల్ 24:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ, రిలయన్స్ ఇండస్ట్రీస్‌తో పాటు పలు సంస్థలు గత వారాంతంలో ప్రకటించిన త్రైమాసిక ఫలితాలు సూచీల సెంటిమెంట్‌ను బలపర్చాయి. చివరికి సెన్సెక్స్ 401.04 పాయింట్లు పెరిగి 60,056.10 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 119.35 పాయింట్లు పెరిగి 17,743.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి రూ.81.91 వద్ద నిలిచింది. రంగాలవారీగా ఐటి, ఆర్థిక రంగ సూచీలు రాణించగా, ఫార్మా షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఎన్ఎస్ఇలో హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, విప్రో, టైటాన్ కంపెనీ, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లోముగిసాయి. సిప్లా, డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, డివిస్ ల్యాబ్స్, మారుతి సుజుకీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# వాణిజ్యం

## కళ తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఏప్రిల్ 24:** దేశంలో అక్షయ తృతీయ తర్వాత బంగారం ధరలతో వెండి పోటీకి సిద్ధమైంది. ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియాలో వెండిని చేర్చుకుంటే మంచి లాభాలను గడించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అక్షయ తృతీయ తర్వాత బంగారం ధరలు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. 10గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర ఆదివారంతో పోలిస్తే సోమవారం రూ.70 తగ్గింది. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.80 మేర తగ్గింది. ఈ క్రమంలో వెండి ధర కిలోకు రూ.500 మేర తగ్గి కిలో వెండి ధర రూ.76,400లుగా మార్కెట్లో విక్రయించబడుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.56,150గా ఉండగా, 24 క్యారెట్లు



రూ.61,250గా ఉంది. ముంబైలో 22 క్యారెట్లు రూ.55,650లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. కేరళలో 22 క్యారెట్లు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. అహ్మదాబాద్‌లో 22 క్యారెట్లు రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,760గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్లు 10 గ్రాములకు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్లు రూ.55,650గా ఉండగా, 24 క్యారెట్లు రూ.60,710గా ఉంది. ఒక పక్క బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. దీనిని ఆసరాగా తీసుకుని స్మగ్లర్లు కూడా చెలరేగిపోతున్నారు. ఈ క్రమంలో 2022-23 మొదటి 11 నెలల్లో దాదాపు 4వేల కిలోల స్మగ్లింగ్ బంగారాన్ని అధికారులు పట్టుకున్నారు. ఇది నాలుగేళ్లలో అత్యధికం. స్మగ్లర్లకు సహకరిస్తున్నందున చెన్నై విమానాశ్రయంలో సిబ్బందిపై భారీగా కేసులు నమోదయ్యాయి.

# గూగుల్‌ని దాటేస్తున్న ఫోన్‌పే!

**ముంబై, ఏప్రిల్ 24:** డిజిటల్ పేమెంట్స్ వ్యాపారంలో దిగ్గజ సంస్థగా దేశంలో ఫోన్ పే ఇప్పటికే గుర్తింపు తెచ్చుకుంది. అయితే త్వరగా లాభదాయకమైన కంపెనీగా మారేందుకు ప్రయత్నిస్తున్న కంపెనీ వేగంగా ఇతర వ్యాపార ఆలోచనలను రంగంలోకి దించుతోంది. ఈ క్రమంలో ఫిన్‌టెక్ దిగ్గజం ఫోన్ పే దేశంలోని ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం ప్రత్యేక అప్లికేషన్ స్టోర్‌ను ప్రారంభించే ప్రక్రియలో ఉంది. ఆసియాలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారతదేశంలో మొబైల్ చెల్లింపుల పరిశ్రమను శాసిస్తున్న వాల్‌మార్ట్ మద్దతు గత సంస్థ ఫోన్‌పే నుంచి వస్తున్న కొత్త ఉత్పత్తి ఇది కావడం విశేషం. ప్రస్తుతం యాప్ స్టోర్ వ్యాపారంలో గూగుల్ కింగ్‌గా కొనసాగుతోంది. అయితే స్థానిక డెవలపర్లకు సహాయం చేస్తూ వినియోగదారులు మెచ్చే అధిక నాణ్యమైన సేవలను అందించడం లక్ష్యంగా అనేక భాషల్లో పరిష్కారాలు అందించే విధంగా దీనిని తీసుకొస్తున్నట్లు తెలిసింది. అయితే దీనిపై కంపెనీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే ఇటీవల కంపెనీ బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ ఇండస్‌ఓఎస్‌ను కొనుగోలు చేసిన తర్వాత యాప్ స్టోర్‌ల మార్కెట్లోకి ఫోన్ పే ప్రవేశించాలని చూస్తున్నట్లు కూడా తెలిసింది. స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలతో భాగస్వామ్యాలను సృష్టించుకుని కస్టమర్లకు చేరువకావాలని చూస్తోంది. ఫోన్ పే కూడా భారతదేశంలో యాప్ స్టోర్‌ను ప్రారంభించే ప్రక్రియలో ఉన్నట్లు ధృవీకరించింది. ప్రస్తుతం యాప్ స్టోర్ మార్కెట్‌లో 97శాతం భారతీయ వినియోగదారులను గూగుల్ ఆదేశిస్తున్నట్లు ఫోన్ పే అధికారిక ప్రతినిధి టెక్ క్రంచ్‌కి తెలిపారు. ప్రస్తుతం తమకు 450 మిలియన్ల యూజర్లు ఉన్నారని తెలిపారు.

# 78% తగ్గిన కొత్త నియామకాలు..

**ముంబై,ఏప్రిల్ 24:** ఒక పక్క అమెరికాలోని టెక్ కంపెనీలు క్రమంగా ఉద్యోగుల కోతలను ప్రకటిస్తుంటే, భారతీయ ఐటికంపెనీల పరిస్థితి కూడా దీనికి భిన్నంగా ఉంది. కొత్తగా ఉద్యోగాలకోసం ప్రయత్నాలు చేస్తున్న యువతకు ఇది చాలా పెద్ద సమస్యగా మారుతోంది. వాస్తవ పరిస్థితులను గమనిస్తే, అంతర్జాతీయ ఆర్థిక మందగమనంతో దేశంలోని ఐటి సేవల కంపెనీలకు ఆర్డర్లు గతంలో కంటే తగ్గుతున్నాయి. ఈ ప్రభావం మార్జిన్లపైన, లాభదాయకతపై కూడా పడుతోంది. దీంతో కంపెనీలు తాత్కాలికంగా కొత్త నియామకాలను నిలిపివేయగా, వేల సంఖ్యలో ఉద్యోగులు బెంచ్‌పై కొనసాగుతున్నారు. టిసిఎస్,ఇన్ఫోసిస్,హెచ్‌సిఎల్ వంటి కంపెనీల ఫలితాలు ఇటీవల మారుతున్న పరిణామాలను ప్రతిబింబిస్తున్నాయి. ఇన్వెస్టర్లు, మార్కెట్లు వీటితో అస్సలు సంతృప్తిగా లేరు. నియామకాలను పరిశీలిస్తే, గత యేడాది టిసిఎస్ కేవలం 22,600 మందిని మాత్రమే కొత్తగా నియమించుకుంది. అయితే 2022 ఆర్థిక సంవత్సరంలో ఇది 1,03,000గా ఉన్నాయి. అంటే ఏకంగా 78శాతం నియామకాలను ఐటి దిగ్గజం తగ్గించింది. ఇలాంటి పరిస్థితులే మనకు ఇన్ఫోసిస్ విషయంలోనూ కనిపిస్తున్నాయి. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ కేవలం 29,219 మందిని రిక్రూట్ చేసుకోగా, అంతకు ముందు యేడాది ఈ సంఖ్య 54,396గా ఉంది. అంటే నియామకాలు 46శాతం తగ్గాయి. ఇక హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ కూడా నియామకాల్లో 57శాతం క్షీణతను నమోదుచేసింది. ఐటి రంగంలోని అంతర్గత వ్యక్తులు చెబుతున్నదాని ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం కూడా నియామకాలు స్తబ్దుగానే కొనసాగనున్నట్లు తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.